* 1021 (6534-C) Q.—Sarvasri G. Satyanarayana Rao, T. C. Rajan and Agarala Easwara Reddy ;—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether a fire accident in Kothagudem Thermal Power Station took place in the month of June, 1968 damaging double bells and causing a loss of nearly 20 lakhs of rupees ;

(b) what was the cause of the fire accident ;

(c) what preventive meaures Government is going to adopt in future for preventing such accidents ·

(d) Is the Government going to construct the belts again; and

(e) how much K. T. S. daily is being spent due to the damage to belts ?

Sri K. Brahmananda Reddy :—(a) Yes, Sir. The entire conveyor belt from Tippler Hopper to crushing and screening Tower has been burnt and damaged. The loss is being assessed.

(b) It was an accident either due to spentaneous combustion or electrical short circuiting or fusing.

(c) Steps have been taken to augment the fire extinguishing equipment and to tighten up the security organisation.

(d) Yes, Sir.

(e) For manual unloading of wagons which was for a short period of 15 days, about Rs. 500 on an average per day was incurred till a temporary conveyor belt was installed.

శ్రీ టి. సి. రాజన్ :— నష్టము మేము 20 లక్షలు అని అన్నాము. ఇంత కంటె ఎక్కువగా ఉన్నదని తరువాత తెలిసినది. నష్టం ఎంత అయిందనేది ముఖ్య మంత్రిగారు చెప్పలేదు. ఆంధ్ర తెలంగాణ ఫీలింగ్ వల్ల అక్కడ ఫైరింగ్ జరిగిందని మా క్వశ్చన్‌లో యిచ్చాము. అది డిలిట్ అయిపోయింది. ఇది యాక్సిడెంటా సెబటేజా విచారణ జరిపి ఎవరిపైన ఎలాంటి చర్య తీసుకొన్నారో తెలవిస్తారా ?

Sri K. Brahmananda Reddy :—According to the C. I. D. Report, there are no grounds to suspect any sabotage. This accident might have taken place either due to spontaneous combustion or electrical short-circuiting or fusing· Several preventive measures have been immediately taken to avoid reccurrence of such things.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి) :—ఈ ఫైర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు ఫైర్ యింజను డ్రైవర్స్ లేరని వారిని మాత్రం శిక్షించినారు; What is the quantum of Indirect loss both to A. P. S. E· D. and other industries ? What action has been taken against the officers who are in charge of operation and maintenance of the station for their slacknesss ?

Sri K. Brahmananda Reddy :—The board decided to carry out rectification work, both mechanical work and electrical work by the department and necessary staff was sanctioned. Work relating to the election of structures was taken up in June 1968 itself and the Strnctares were erected departmeltally. Orders were placed for conveyor belts, etc., and as soon as they are received, permanent conveyor system will be commissioned.

Mr. Speaker :—What action has been taken against the officers?

Sri K. Brhmananda Reddy :—As I said earlier, it might have been due to spontaneous combustion or electrical short circuiting or fusing. The estimated cost of rectification work will be of the order of 9 lakhs· However, the exact amount can be given only after the works are completed·

శ్రీ జి. శివయ్య :— ఇంత పెద్ద ఫైర్ యాక్సిడెంట్ షార్ట్ సర్క్యూట్ వలన జరగడానికి అవకాశం వున్నదీ లేనిదీ ఎక్స్‌పర్ట్సును వేసి కనుక్కుంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఇంకా దానిపై ఖర్చు ఎందుకు ?

శ్రీ: జి. శివయ్య :— సి. ఐ. డి రిపోర్టు ఆ విధంగా వున్నది. సరే. దానిని ఎక్స్‌పర్ట్సుతో ఎగ్జామిన్ చేయించి షార్టుసర్క్యూట్ వలన అంత పెద్ద యాక్సిడెంట్ జరగడానికి వీలు వున్నదీ లేనిదీ తెలుసుకోవడానికి ప్రయత్నించవచ్చునుగదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— దానిని గురించి నేను యింతకుముందు మనవిజేశాను.

డాక్టర్ టి. యస్. చలపతిరావు (విజయవాడ-తూర్పు) :— సి. ఐ. డి రిపోర్టు వచ్చింది అన్నారు. అది కాన్ఫిడెన్షియల్ కాకపోతే అందులోవి మి తేలినదీ చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— కాన్ఫిడెన్షియలే. రిజల్టు చెప్పాము.

శ్రీ జి. లచ్చన్న :— దీని రెక్టిఫికేషన్‌కు తొమ్మిది లక్షలు ఖర్చయింది అన్నారు. ఈ యాక్సిడెంట్ వలన ఆపరేటర్ పోయింది అన్నారు. ఆ నష్టం ఎంత? ఏ ఏ మెషినరీ పోయింది? దాని నష్టం ఎంత?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఆ ఇన్‌ఫర్మేషన్ లేదు. కావాలంటే తెప్పిస్తాను.

CONFERENCE OF SOUTH INDIA APEX WEAVERS SOCIETIES

532—

* 446 (7025) Q.—Sarvasri Vavilala Gopalakrishnayya and N· Raghava Reddy :-Will the hon. Minister for Industries be pleased to state :

(a) what were the suggetcons adopted at the South Indian Apex Weavers, Co-operative Societies Conference held at Hyderabad on 9th August, and what was the action taken to dispose the accumulated 10.2 thousand bales of yarn at Mills in Andhra Pradesh ; and

(b) what was the action taken to reintroduce the rebate system in Andhra Pradesh ?

Sri B.V. Gurumurthy :-(a) and (b) A statement explaining the position is laid on the Table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

*[With Reference to Clauses (a) and (b) of the L. A Q. No. 7025 * 532)]*

The conference of Apex Weavers' Cooperative Societies, producers and Exporters of Southern States held in Hyderabad on the 7th and 8th of August, 1968, was mainly intended to understand the problems facing the Handloom Industry and to asses the extent of redress, it merits. Therefore, no resolutions as such were adopted. The represntatives who attended the conference have listed out some of their problems and the Deputy Minister for Commerce, Government of India, informed them that they would be looked into.

As regards the disposal of accumulated stock of 10·2 thousand lakhs of yarn in the State, it may be stated that the yarn requirements of the decentralised sector, powerlooms and composite mills in the State is estimated at 6 lakhs of bales per annum· But the actual production of yarn in the State is only about 1 4 lakhs. Therefore, the production of yarn in the State is much less than the demand and accumulation of yarn stocks is not a problem. As pointed outby SriVavilala Gopalakrishnaiah himself, the yarn stocks held by the Spinning Mills in the State is only 10,200 bales. In other words, all the Spinning Mills in the State are only holding stocks equivalent to less than one mont's production· It may, therefore, be seen that accumulation of yarn stocks in Spinning Mills in the State is not such a serions problem as in other States. like Madras. Of course, the position with regard to co-operative spinning mills is slightly different. The stock of yarn available with the three Co-operative Spinning Mills is as follows :—

YARN STOCK AS ON 6-12 1968

| Sl. No. | Name of the Mills | Count | No. of bales and bundles | Value of Rs. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1. | Andhra Co-operative Spinning Mills Ltd Guntakal. | 105 | 14 | 1: 320.00 |
| | | 145 | 60 | 67,620.00 |
| | | 205 | 34 | 37,740.00 |
| | | 265 | 18 | 22 212.00 |
| | | 305 | 1 | 1,290 00 |
| | | 405 | 1 | 1,53 .00 |
| | Total: | | 128 | 1,42,712.00 |
| 2. | Netha Co-operative Spinning Mills Hyderabad. | 2 5 | 516 | 5,77,920.00 |
| 3. | Chirala Co-operative Spinning Mills Hyderabad. | 405 | 258.16 | 4,03,10 .00 |
| | | 205 | 3 30 | 2,640 00 |
| | | | 1.24 | 1,280 00 |
| | | | 2.17 | 5,092 00 |
| | | | 266.07 | 4,12,116·00 |

The quantity of stocks held by these mills exceeded two months production, Realising the problems facing the Co-operative Spinning Mills on account of the accumulation of yarn, the State Government have requested the Government of India to make available funds to the extent of Rs· 60.00 lakhs as loan on an adhoc basis for disbursing it to the two Apex Weavers Co-operative Societies. But the Government of India have sanctioned a sum of Rs.15 00 lakhs to the State Government and it would be disbursed in due course to the two Apex Weavers Co-operative Societies for lifting the yarn from the Co-operative Spinning Mills. The results of this measure may not be much benificial as it is felt that this would only help in tran-fering the yarn stock from the mills to the apex societies. It is only when the primaries and other consumers lift the stocks that the situation would really improve.

In addition to this step, arrangements have also been made for the purchase of yarn by Weavers Co-operative Societies. in the state from the Apex Co-operative Societies, or the depots of Co operative spinning mills only. This has to some extent, helped in liquidating the stocks from the co-operative spinning mills.

The situation now obtaining in the State does not call for any more special measures for liquidating the yarn stocks· It is being watched, In case, there is no improvement the possibility of implementing "Yarn retention scheme" with assistance from State Bank of India," as being done in Madras State, would be considered.

The rebate scheme is not withdrawn in the state but it has been kept in abeyance on account of inadequacy of the plan provision for handlooms. As and when the ways and means position of the State improves, the question of permitting societies to implement the rebate scheme would be considered. Even now the State Government have been permitting the Weavers' Co-operative Societies to allow rebate on certain special occasions.

During the current year, Government have so far permitted weavers Co-operative Societies to allow rebate during the following periods :—

(1) From 27-5-1968 to 7-6-1968.

(2) From 21-9-1968 to 1-10-1968 (Excluding 22 9 1968)
From 9 10- 968 to 21 10-1968 (Excluding 13-10-1968)

(3) From 11 days on the occassion of Pongal.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి — ఈ స్టేట్‌మెంట్‌లో యీ స్టాక్ చాలా వున్నట్లుగా చూపించారు. కేంద్రప్రభుత్వం నుంచి 60 లక్షలు అడిగితే వారు 15 లక్షలే యిచ్చారన్నారు. ఆ స్టాక్ ఎంతవరకు ఎత్తివేయబడింది ? మిగతా 40 లక్షలవిషయంలో దానిని స్టేట్ గవర్నమెంట్ యివ్వడానికి ప్రయత్నం చేస్తుందా?

శ్రీ బి వి. గురుమూర్తి — 60 లక్షలు అడిగితే వారు 15 లక్షలే యిచ్చారు. ఆ 15 లక్షలలో 10 లక్షలరూపాయిలు అక్కడి ఎపెక్స్ సొసైటీకి యివ్వడం జరిగింది, అయిదులక్షలు హైలోర్డు యివ్వడం జరిగింది. వారు క్లియర్ చేస్తే పరిస్థితి మెరుగు పడుతుంది. తదనుగుణంగా ఆర్డర్సు కూడా శాంక్షన్ చేయడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు తమ పాలసీని ఎనౌన్స్ చేయడం కూడా జరిగింది.

శ్రీ జి వెంకటరెడ్డి :— సంవత్సరమంతా యీ రిబేట్ సిస్టం వుండాలనే కోరిక వున్నది. గవర్నమెంట్ కొన్ని నంబర్లే . లవ్ చేసినది. దానికి సంబంధించి ఆలోచన జరుగుతున్నదా ?

శ్రీ బి వి. గురుమూర్తి :— రిబేట్ సంవత్సరమంతా యివ్వడం ఎబెయెన్స్‌లో పెట్టడం జరిగింది. సంవత్సరంలో రెండు నెలలు యివ్వడం జరుగుతుంది. అయిదు పైసలకు బదులు స్టేట్ అకౌంట్‌లో పది పైసలు యివ్వడం జరుగుతుంది, అది కూడా యివ్వడం చాలా కష్టంగా వున్నది. ఈ రిబేట్ క్లెయిమ్సును రియింబర్స్ చేయడం, రెండు లక్షల ఏడువేలరూపాయిలు యివ్వడం జరిగింది, నార్మల్‌గా యిచ్చేదానికంటే యిప్పుడు పెంచడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇప్పుడు గ్రామాలలో వున్న సహకార సంఘాలలో యితర వీవర్సు దగ్గర స్టాకు నిలవవుండిపోవడంవలన అన్ఎంప్లాయ్‌మెంట్ వస్తున్నది. నూలు కొనుక్కోడానికి, వాటిని రిలీజ్ చెయ్యడానికి కొంత డబ్బు యిస్తామన్నారు. ఆ విధంగా యివ్వకపోతే వారు అన్‌ఎంప్లాయ్‌మెంటుతో చాలా బాధపడతారు. దానిని గురించి ఆలోచిస్తున్నారా ?

శ్రీ బి. వి గురుమూర్తి :— ప్రైమరీ సొసైటీస్‌కు ప్రభుత్వం డైరెక్టుగా సహాయం చేయడానికి అవకాశం లేదు. అపెక్స్ సొసైటీస్‌కు యిస్తుంది. అపెక్స్

సొసైటీస్ ప్రైమరీ సొసైటీస్‌కు వారి పరిస్థితినిబట్టి చేస్తూవుంటుంది డైరెక్టుగా గవర్నమెంటు ప్రైమరీ సొసైటీస్‌కు చేసే పరిస్థితి ఏమీలేదు.

శ్రీ పి. సుబ్బయ్య :— అక్కడ స్టాక్ చాలా ఎక్కువగావున్నది. తత్ఫలితంగా విపరీతంగా నిరుద్యోగం వున్నది. ఈ సమస్యను ఏ విధంగా పరిష్కారం చేస్తారు? రిబేటు ఇవ్వడం పరిష్కారం కాదు ఆ స్టాకునంతా ఎక్స్‌పోర్టు చేయడానికి పూనుకుంటారా? లేక దానిని క్లియర్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ బి. వి. గురుమూర్తి :— ఎక్స్‌పోర్టు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ద్వారా జరుగుతుంది. ఇక్కడ తయారయే వెరైటీస్‌నన్నింటినీ ఎక్స్‌పోర్టు చేయడం సాధ్యంకాదు. అక్కడి మార్కెట్‌నుబట్టి అవసరమైన వెరైటీస్ యిక్కడ నుండి ఎక్స్‌పోర్టు చేయడం తద్వారా స్టాక్ మూవ్ కావడం జరుగుతున్నది. అందువలన ఇక్కడ తయారయ్యే వెరైటీస్ అంతా ఎక్స్‌పోర్టు చేసేయ్యడానికి వీలున్నదనుకోవడానికి అవకాశంలేదు.

### TENDERS FOR BRASS TUBES

533—

* 3 2 (6282) Q.—Sri R. Mahananda:—Will the hon. Minister for Industries be pleased to state:

(a) whether any tenders are called for, for the purchase of Brass tubes by the Stores Purchase and Industrial Marketing Department in August 1964;

(b) how many tenders are received and the rates quoted,

(c) was the lowest tender accepted, if not why, is there any loss to Department, in between the lowest and highest tenders, if so, how much?

Sri B. V. Gurumurthy:—

(a) Yes Sir;

(b) Four tenders were received. The rates quoted are:

Rate in Unit.

Hyderabad.

| | | |
|---|---|---|
| Ms/ Ajanta Trade Promoters. | 153—80 | each |
| M/s Pravin Chandra & Company | 112—65 | each |
| M/s I. A. E. C. Hyderabad. | 128—20 | each |
| M/s Bombay Wire & Metal Products Bombay | 131—20 | each |

(c) The lowest tender was not accepted for non fulfillment of certain conditions. The difference between the highest and lowest tenders was Rs. 7,680/—.

శ్రీ ఆర్. మహానంద :— కండిషన్స్‌లో డిఫరెన్సు వున్నది అన్నారు, ఆ కండిషన్ ఏమిటో చెబుతారా?

శ్రీ బి. వి. గురుమూర్తి :— నేను యిప్పుడే చదివిన ప్రకారంగా— అందరికంటె లోయెస్ట్ మెసర్స్ ప్రవీణ్‌చంద్ర అండ్ కంపెనీ వారిది. ఇది యీ కారణంచేత రిజెక్ట్ చేయడం జరిగింది ఇది 1964లో జరిగిన విషయం. వారి ఎర్నెస్టు మనీ డిపాజిట్ చేయడానికి అవకాశం యివ్వబడింది, కాని వారు

డిపాజిట్ చేయలేము. అలాగే టెస్టు ప్రెషర్ స్టాండర్డు చేయడం గురించి కూడా ఆ ఒప్పందంలో వున్నవి ఫుల్ ఫిల్ కాలేదు నెక్స్టు లోయెస్టువారు – బి.ఎ ఇ.సి. వారు. వీరి లెటర్ —21-66, వారికి ఆర్డరు యివ్వడం జరిగింది. వీరు కూడా మూడు నెలల టైము కావాలన్నారు ఫైనాన్సియల్ యియర్ లోపల సప్లయ్ చేయడం సాధ్యం కానందంవలన, ఎక్సుజ్ వారు ఎక్స్టెన్షన్ ఆర్డరు యిచ్చే లోపల వారు విత్ డ్రా చేశారు కాబట్టి రెండవ టెండరును కూడా రిజెక్టు చేయడం జరిగింది.

ACCUMULATION OF COAL STOCK AT SINGARENI MINES

534—

* 761 (6092) Q. - Sarvasri S. Vemayya and R. Mahananda (Put by Sri P. Subbaiah) – Will the hon. Minister for Industries be pleased to state:

(a) whethere it is a fact that coal accumulation worth of Rs 3½ crores was held up at Singareni Coal Mines (Kothagudem) now; and

(b) if so, the action taken by the Government for disposal of the accumulated coal?

Sri B. V Gurumurthy :—(a) Coal worth Rs. 3 02 crores was accumulated at all the Collieries of the Singareni Collieries Company Limited.

(b) All out efforts are being made to improve the sale of stocks, to find new out-lets and to obtain full requirements of waggons The Company is also Considering divevsification of its activities for starting Coal based industries like low temperature Carbonisation plant etc for improving its sales.

శ్రీ ఆర్ మహానంద :—మూడు కోట్ల చిల్లరకు సంబంధించి నిలిచి పోయింది అన్నారు. దానిని క్లియరెన్సు చేయడానికి పబ్లిక్ సెక్టారులో వున్న ఇండస్ట్రీస్ యిక్కడ నుండి విధిగా తీసుకోవాలని, అట్లా తీసుకుంటే నేతప్ప యీ ఎక్యూములేటు అయినవంతా రిలీజ్ కాదు కాబట్టి తమద్వారా యీ విషయాన్ని రిప్రజెంటు చేస్తారా? దానిపై స్టేటు గవర్నమెంటు తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ బి. వి గురుమూర్తి :—ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో నేను మనవి చేశాను. లో కార్బనైజేషన్ ప్లాంటు గురించి చెప్పాను. కోల్ బేస్డు ప్లాంట్సు, ఫెర్టిలైజర్ ప్లాంట్సు గూర్చి చెప్పాను. రైల్వే వారితోకూడా సంప్రదించడం జరిగింది.

PUNJAB NEW CAPITAL (PERIPHERY) ACT.

535—

* 751 (6396) Q:—Sri Vavilala Gopala Krishnaiah:—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

whether the Government will consider enacting a similar Legislation to that of the Punjab New Capital (Periphery) Control Act, 1952 in our State Capital also?

Sri N. Chanchurama Naidu:—No, Sir.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—వారేమి చేశారో, మన మేమి చేయదలచుకోలేదో చెబుతారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— టౌన్ ప్లానింగ్ ట్రస్టు తెలంగాణా ఏరియాలో లేదు కాబట్టి, ఆ ఆక్టు యొక్కది కూడా ఎక్స్టెండు చేయాలనే ప్రపోజల్ వున్నది. అది అసెంబ్లీలో పాస్ అయిన తరువాత ఎక్స్టెండ్ అవుతుంది. అందువల్ల ఇప్పుడు వేరే ఆక్టు ఏమి అవసరం లేదని భావించడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కాపిటల్ డెవలప్ కావడం వలన వచ్చే ప్రయోజనం స్టేటు పొందడం న్యాయంగాని, వ్యక్తులు పొందటం న్యాయం కాదని ఆ విధంగా పంజాబు గవర్నమెంటు కూడా చేసినది. అందువలన, ఆ దృష్టితో దీనిని గురించి ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు ఏర్పాటు చేసినప్పుడు ప్రభుత్వానికే లాభదాయకంగా వుంటుంది. సిటీ ఇంప్రూవ్ అవుతుంది.

PROPERTY TAX BY RAVINDRA BHARATHI

536—

* 815 (6997) Q:—Smt. J. Eswari Bai:— will the hon. Minister for Municipal Administration be pleased to state:

whether the Ravindra Bharathi authorities owe any property tax to the Municipal Corporation of Hyderabad and if so the exact demande amount upto date.

Sri N. Chenchurama Naidu :—(a) The Ravindra Bharathi is exempt from payment of General Tax to the Municipal Corporation of Hyderabad as per section 202 (1) (d) of the Hyderabad Municipal Corporation of Hyderabad Act, 1955. Under Section 203, the Government have, however, to pay to the Corporation annually in lieu of the General tax a sum ascertained as per provision of that section. As the position of the building in question was not clear, the amount payable by Government to the Corporation in lieu of General tax on this building has not been paid from 1-4-1964. The Corporation has been instructed to prefer a demand as per section 203 of the Hyderabad Municipal Corporation of Hyderabad Act.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :— ఎగ్జంప్ట్ చేశామన్నారు. రవీంద్ర భారతికి డబ్బు లేదనా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— గవర్నమెంటు ఎగ్జామిన్ చేసి, జనరల్‌గా ప్రాఫిట్ తీసుకోని యిన్‌స్టిట్యూషన్స్ పై మాదిరిగా ఎగ్జంప్ట్ చేయడం జరిగింది.

Sri K. Govinda Rao :—Question No. 514 may be taken up tomorrow, Sir.

Mr. Speaker :—You were not present and nobody put the question. I will have the answer placed on the Table of the House.

## SHORT NOTICE QUESTION AND ANSWER.

53c A:—

S.N.Q.No. 2422-Z.–Sarvasri J Joji, P. Sanyasi Rao, K. Govinda Rao and V. Palavelli — Will the hon. Minister for Industries be pleased to state:

(a) how many candidates from Andhra Pradesh and other States who have been absorbed since the inception of Bharat Heavy Plates and Vessels, Visakhapatnam till today in each category of posts (i e. Class III, IV employees etc.,); and

(b) is it a fact that the Personnel Officer is showing partiality in giving appointments to the candidates of Andhra Pradesh?

Sri B V. Guru Murthy:—(a)

| | Category III | Category IV. |
|---|---|---|
| Andhra Pradesh | 184 | 57 |
| Madras | 5 | 2 |
| Kerala | 15 | 3 |
| Other States | 8 | 25 |

(b) We have no knowledge of it..

శ్రీ కె. గోవిందరావు :—వారు టేబుల్‌పై యీ యిన్ఫర్మేషన్ పెడితే బాగుండేది. అయినప్పటికి, వారు యిచ్చిన టేబుల్స్ వున్నవి. వాటిప్రకారంగా చూస్తే— కేటగిరి-4 అంటే అన్‌స్కిల్డ్—70.5 శాతం ఆంధ్రాస్ వున్నారని అన్నారు. మేము తీరా కనుక్కుంటే తెలిసినదేమంటే— కేరాఫ్ అడ్రెసులు యిచ్చి, ఆంధ్రులమనే పేరుతో వచ్చినవారు చాలామంది అందులో వున్నారు. సరియైన ఎంక్వయిరీ జరిపించడానికి మంత్రిగారు సిద్ధంగా వున్నారా?

శ్రీ బి. వి గురుమూర్తి :— అది మనం చేయలేము. ఇది సెంట్రల్ గవర్నమెంటు అండర్ టేకింగ్. ప్రత్యేకంగా ఆంధ్రులనుతప్ప యితరులను నియమించడానికి వీల్లేదని చెప్పడానికి ఆస్కారంలేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి యితరచోట్లవున్న అండర్ టేకింగ్సులో ఆంధ్రులనుకూడా పెట్టుకుంటారు. అయినప్పటికి, వీలున్నంతవరకు ఎక్కువ పర్సంటేజికి యిక్కడివారినే పెట్టుకోవాలని వారికి పదేపదే వ్రాయడం జరిగింది. మొట్టమొదట దీనిని ఢిల్లీలో ఎస్టాబ్లిష్‌చేసి, మొన్ననే యిక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అందువలన ఫోర్తు కేడర్‌లో కొంత పర్సంటేజి నాన్-ఆంధ్రాస్ వుండడం జరిగినది.

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :—ఈ ఫాక్టరీ నిర్మాణ దశలో యింత పర్సంటేజి ఆంధ్రులకు యివ్వాలని సెంట్రల్ గవర్నమెంటుతో ఒడంబడికగాని జరిగినదా? ఇంత పర్సంటేజి ఆంధ్రులను తీసుకోవాలని—లోకల్ టాలెంటును తీసుకోవాలని అందుకు ప్రయత్నమేమైనా చేయడం జరిగిందా?

శ్రీ బి. వి. గురుమూర్తి :— అది ఆలిండియా పాలసీ. సెంట్రల్ గవర్నమెంట్ అండర్ టేకింగ్సులో స్టేట్ వారు యింతమంది వుండాలని మనం నిర్దేశించడానికి వీల్లేదు.

శ్రీ జి. లచ్చన్న:— బీహారులో, ఒరిస్సాలోకూడా వెనకటి గవర్నమెంట్సు అక్కడ ఏర్పాటుచేసే సెంట్రల్ గవర్నమెంటు ప్రాజెక్టుసులో యింత పర్సంటేజ్

లోకల్ పీపుల్‌ను తీసుకోవాలని వారు చెప్పడం. సెంట్రల్ గవర్నమెంటుకూడ దానిని అంగీకరించడం జరిగిందని పేపర్సులో వచ్చినట్లు నాకు గుర్తు. అటువంటి స్టెప్ తీసుకోవడానికి మన ప్రభుత్వం విచారణ చేస్తుందా?

శ్రీ బి. వి. గురుమూర్తి :- అటువంటిదేదయినా వా నేషనల్ డెవలప్‌మెంట్స కౌన్సిలువారు హయ్యెస్ట్ లెవల్‌లో చేయవలసిందే తప్ప మనం...

Mr. Speaker :—The point is why are the States particular about the Central Projects in their States? The reason is industrialisation. Second thing is with regard to employment. All things being equal, why not preference be shown to the people of this State? You said there is no objection for Andhras being employed in other Central Projects in other States. Can you give an idea to the House as to the number of Andhras who are employed in other States ?

Sri B. V. Gurumurthy :— I have no immediate answer to give about the Andhras being employed in Government of India under takings in other States. I am sure some Andhras would have found employment in other States also.

Mr. Speaker :—It is just possible that a few Andhras might have been employed in other Central Government projects. But the point is about the percentage All things being equal why not local people be employed ?

Sri A. Madhava Rao :—That is not being followed by us, why?

Sri B. V. Gurumurthy :—I have no information about some States insisting on certain percentage being given to the State. I will just look into that matter.

Mr. Speaker :—That is better.

Sri C. V. K. Rao :—What is the point in asking the hon. Minister that Andhras are not being considered by the Central Government? Andhras have no status in their own State. They are called non-citizens. There is no Point in asking the Minister as to how it is that they are not takings interest about the Andhras in Central Government projects.

శ్రీ కి. లచ్చన్న :— మద్రాసు ఒరిస్సా రాష్ట్రాలు ఈ ప్రశ్న లేవదం. దానిని కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు పేపర్లలో చదివినట్లు నాకు గుర్తు. ఆ విషయం ఇలిసిట్ చేయడానికి మంత్రిగారు చూస్తారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :— అది కనుక్కుంటాను.

శ్రీ జోషి :— వారిలో తెలుగు మాట్లాడే వారెంతమంది ఉన్నారు? ఇతర భాషలు మాట్లాడేవారెంతమంది ఉన్నారు? ఈ విషయంచూస్తే అంతా తెలిసిపోతుంది. I mean in top and key posts. That is, first class and second class posts. ఏ రాష్ట్రాలవారున్నారో? ప్లాంటు గురించి లాండ్ ఎక్విజిషన్ చేసేటప్పుడు అక్కడ ఉండే రైతులకు ఉద్యోగాల విషయంలో ప్రయారిటీ ఇస్తామని హామీలు ఇచ్చారు. వారికి అపాయింటుమెంట్సు దొరుకలేదు,

శ్రీ బి. వి. గురుమూర్తి :—నిస్సందేహంగా ఏ రాష్ట్రంలో పెడతారో అక్కడ వారికే ఇవ్వాలి మీరు చెప్పినట్లు. All things being equal, preference should be given to Andhras. అందులో ఏమీ సందేహం లేదు.

Mr. Speaker :—The complaint is that very few Andhras are employed in Central Government projects here. Nearly 80% of them are brought from outside.

Sri B V. Gurumurthy :—That is not the case.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఇప్పుడు వారు చెప్పారు అనుకోండి. అది కరెక్టు కాదు. చాలాసార్లు శాసనసభా వేదికనుంచి ప్రశ్నలు వచ్చాయి. తమకు తెలుసు. అప్పటికప్పుడు మేనేజింగు డైరక్టర్లతో పేచీ పెట్టినప్పుడు ఇన్ఫర్మేషను ఇవ్వవలసిన బాధ్యత లేదని వారి స్టాండ్ ఐనప్పటికీ—ఇన్ఫర్మేషను వస్తోంది. It is not as bad as it is picturised to be. Sir. So far as central sector projects are concerned, for certain categories of posts. the recruitment is all India basis. I think, Sir, because they are central sector projects and every State man is entitled to some portion thereof, it may be all right. But so far as other categories are concerned, we are insisting that atleast 80% of them should come from the local areas. I think you know, Sir, that on several occasions, we have replied that 70 to 75% are being done. In the last reply to the debate also, I have said there is a proposal which is mooted by the Maharashtra that in these projects about 90% should be given to the local persons. We are agreeing with that view, Sir, and sending our view also to the Government of India. In the National integration Council also it was considered As far as possible the local persons should be encouraged, except the top job of a certain category which are open for all-India recruitment.

Sri P. Basi Reddy :— There is a circular of the Government of India that so far as appointments under the Government of India undertakings are concerned, all appointments below Rs. 500 should be made by obtaining panels from the local employment exchanges. Indirectly it means there is a constitutional difficulty. So, the circular directs that all appointments below Rs. 500 must be made from the panels obtained from the local employment exchanges.

శ్రీ పి. సన్యాసిరావు:—ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానం ప్రకారం చూస్తే గ్రేడు 4లో 11 మంది నేపాలీలున్నారు. అక్కడ ఎక్స్ మిలటరీవారు చాలా మంది ఉన్నారు. వారికి పనులు దొరకడం లేదు. నేపాలునుంచి తెచ్చి 10 మందిని వేసారంటే ముఖ్యమంత్రిగారు ఆలోచించవలసి ఉంది. టాప్ మోస్ట్ ఆఫీసరుగా ఒక్కరైనా ఎప్పుడైతే లోకల్ ఆఫీసరు ఉండరో అప్పుడు ఆంధ్రులకు అన్యాయం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంది. దీనిని ముఖ్యమంత్రి గారు గుర్తించవలసి ఉంది.

Sri K. Brahmananda Reddy :—There is a committee in which one representative is from the State Government. The Secretary himself is on that committee.

శ్రీ కె. గోవిందరావు :—పర్సనల్ ఆఫీసరు ఎవరు వస్తే వారికి అనుగుణమైన మనుష్యులు కేరాఫ్ ఎడ్రసుతోనైనా వచ్చి పడుతున్నారు. Can't we have an Andhra as Personnel Officer in the undertakings which we are having in our State ?

Sri K. Brahmananda Reddy :—Certainly, Sir, there is no restriction and we are also insisting or urging on the Government of India that in the central sector projects, as far as possible when competent persons are available the managing directors should come from that areas also.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—1967 నుంచి మేము చెబుతున్నాము. సెంట్రల్ ఇండస్ట్రీలో పంజాబువాడు వస్తే స్కిల్డ్ అన్‌స్కిల్డు అందరిని ఆయనే తెచ్చుకుంటాడు. అక్కడ ఉండే మన రిప్రజెంటేటివ్ ఏమైనా రిపోర్టు ఇచ్చాడా ? పరిశ్రమల మంత్రిగారు తీసుకున్న చర్యలు ఏమిటి ? వారికి లాండ్ ఇస్తున్నాము. నీళ్లు ఇస్తున్నాము. ఈ రాష్ట్రంవారినే ఎందుకు పెట్టడం లేదు ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—ఇప్పుడే ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు మన సెక్రటరీ ఒక డైరక్టరుగా ఉన్నారు. మొన్నటివరకు బి.రెడ్డిగారు చైర్మెనుగా ఉన్నారు. వీరైనంతవరకు మన పాయింట్ అఫ్ వ్యూ రిప్రజెంట్ చేస్తారు. ఎవరిని ఆంధ్రులను తీసుకోటంలేదనడం న్యాయంకాదు. కేటగరీ 1 క్రింద 55 పర్సంటు, కేటగరీ 2 క్రింద 75 పర్సంటు, కేటగరీ 3 లో కూడా 75 పర్సంటు ఈ మాదిరిగా ఉంది. Employees whose maximum scale is below Rs. 131 ఏవరేజ్ 67 పర్సంటు ఉన్నది. ఇది చాలదు, ఇంకా ఎక్కువ చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రపోజల్ పెడితే ముఖ్యమంత్రిగారు బలపరిచారు. ఆ ప్రయత్నాలు సాగుతున్నాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇదివరలో ఒకసారి చెప్పాను. ఒరిస్సా ప్రభుత్వం సెంట్రల్ సెక్టరులో అప్పాయింటుమెంట్సు ఇచ్చేటప్పుడు ప్రకటన చేస్తున్నారు ఒరిస్సా ప్రాంతంలో ఉన్న వారికే ప్రయారటీ ఇవ్వబడుతుందని. ఆ విధంగా ఎందుకు తీసుకోడం లేదు. ఆంధ్ర పేపరు మిల్సులో ఉన్న వారిని తీసివేస్తున్నారు. గవర్నమెంటు ఏమి చేస్తోంది ? ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ఈ మంత్రిగారు కాదు.

శ్రీ బి. వి. గురుమూర్తి :—ఇది ఆంధ్ర పేపరు మిల్సుకు సంబంధించిన ప్రశ్న కాదు. అది ఏదైనా కావాలంటే అడిగితే తెప్పిస్తాను.

Mr. Speaker :—Separate question.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఒరిస్సావారు అట్లా చేయడానికి అవకాశం ఎట్లా వచ్చింది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వెరిఫై చేయాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—శాసన సభలో చూపించాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఒరిస్సాలో సెంట్రల్ సెక్టర్ ప్రాజెక్టులలో ఉద్యోగాలన్ని అక్కడ వారికే ఇస్తామంటే at the moment I am not prepared to believe it. But, all the same, if it is true, I do not see any reason how the Government can avoid other States.

శ్రీ పి. సుబ్బయ్య :—రు. 500 లు లోపల ఉన్న ఉద్యోగాలు లోకల్ ఎక్స్చేంజిద్వారా తీసుకుని ఇస్తున్నామన్నారు. అది ఇంతవరకు ఎట్లా అమలు జరిగింది ? మా ఇన్‌ఫర్మేషను అమలు జరగలేదని. మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు అడిగేది జరుగబోయే దానికి. ఇప్పటి పరిస్థితులలో మన వారు ఏ పర్సంటేజిలో ఉన్నారు ? ఇతర రాష్ట్రాలలో మన వారు ఏ పర్సంటేజిలో ఉన్నారు?

శ్రీ బి. వి. గురుమూర్తి :—4 వ కాటగెరీలో తక్కువ మంది ఉన్నారని చెప్పారు. కొంత పర్సంటేజి బైటవారున్నారు అని చెప్పారు. మొదట ఢిల్లీలో రిజిస్టర్ కావడంవల్ల అట్లా ఉందని చెప్పారు It takes a long time to get the information from other States.

శ్రీ టి. లచ్చన్న :—గౌరవసభ్యులు బసిరెడ్డిగారు ఛైర్మన్‌గాఉన్నప్పుడు తెలిసినదానినిబట్టి వారుచెప్పినదానినిబట్టి 500 రూపాయలకంటె తక్కువ జీతగాళ్ళను స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజెసునుంచి పేనల్ నుంచి సెలెక్టు చేయవలసినదని డైరక్షను ఉందని అన్నారు. దాని ప్రకారంగా ఎట్లో ఫాలో అయినారు. ఎంతమందిని అపిధనుగా సెలెక్టు చేసినారో దయచేసి ఏదయినా రిపోర్టు అందజేస్తారా ?

Mr· Speaker :—If you are not prepared to furnish the information at the movement, please try to collect the information and furnish it.

Sri B. V. Gurumurthy :—I have told about class IV information It is not that satisfactory and the explanation given to us by them was that it was or ginally registered in Delhi

మిస్టర్ స్పీకర్ :—వారుఅడిగింది ఏమిటంటే 500 రూపాయలలోపున ఎంతమందిని అప్పాయింటు చేసినారని అడిగారు.

శ్రీ బి. వి. గురుమూర్తి :—నాదగ్గరలేదు బసి రెడ్డి గారి ని అడిగి తెలుసుకుంటాను.

Mr. Speaker :—Please collect that information and place it before the House.

## WRITTEN ANSWER TO QUESTION

### MACHINERY PURCHASED FROM SOVIET UNION FOR LOWER-SILERU PROJECT

514—

* 486 (7217) Q.—Sri K. Govinda Rao :—Will hon. the Chief Minister be pleased to state :

(a) the value of machinery purchased from Soviet Union for use in the Lower-Sileru Hydro-Electric Project, Visakhapatnam district;

(b) where that machinery is kept ;

(c) whether that machinery had been put into commission; and

(d) if not, the reasons therefor ?

A:—

Sri K. Brahmananda Reddy :—(a) Earth moving equipment of the value of Rs. 42,71,629 has been purchased from U.S.S.R.

(b) The machinery is kept at the project site.

(c) The earth-moving machinery is no being used now.

(d) The machinery has to be put into use when the earthen Dam work is taken up. The budget allotment for Lower Sileru Project during 1968-69 is just enough to continue the works of Head Roga Tunnel and Denkerayi Dam and Roads The earthen Dam work is proposed to be taken up in the next season.

## ANNOUNCEMENT

### *re*.—RESIGNATION OF SRI T. NAGI REDDY, M. L. A.

Mr Speaker :—I very much regret to announce to the House that Sri T.NagiReddy, member of thisHouse, in his letter dated 14-3-69 has tendered his resignation for his seat in the Assembly. I received the letter yesterday evening. Personally I am not concerned with his political views. I do not know whether the move he has taken is a wise one or right one or not. It is only the future which will prove whether his decision is a wise one or not· But personally I feel that he is one of the finest gentlemen I have ever come acoss నాకు తెలిసి నంతవరకు 7 సంవత్సరాల నుండి సభ్యులుగా ఉండి అన్ని విషయాలలో చర్చలలో పాల్గొని చాలా వేల్యూబుల్ సజెషన్స్, కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ యిచ్చినారు. ఆయన గ్రేట్ క్వాలిటీ గొప్పగుణం హౌస్‌లో ఆవేశముగా మాట్లాడినప్పటికి కూడా హౌస్ నుంచి వెలుపలికి పోగానే మరిచిపోయేరు. మామూలుగా వచ్చి కలిసిమెలిసి ఉండేవారు. It is really a great quality which most of us have got to emulate from him. వారు ఈ స్థానం రాజీనామా యిచ్చి పోవడం వలన ఈ హౌసుకు తీరని నష్టం కలుగుతుందని భావిస్తున్నాను. వారికి భగవంతునియందు నమ్మకం లేకపోయినప్పటికి భగవంతుడు వారికి ఆయురారోగ్యములు ప్రసాదించాలని కోరుతున్నాను.

Sri K. Brahmananda Reddy :—Sir, on behalf of us, and also on behalf of all of us, I feel very sorry that Mr. T. Nagi Reddy, a very able member of this House, should have thought it fit to resign from this House. As you have rightly remarked he was making his contribution to the discussions in the House and though many of us may not agree with his plan of action or views on some matters, it is no denying the fact that he feels very strongly about certain matters. However, as a man, he is a perfect gentleman. As a party man, he may be equally dangerous but the point is so far as his contributions to the discussions in this House on several public issues are concerned, whether we agree with him or not, we have listened to him with respect and consideration in this House. It is a matter of concern that Mr. Nagi Reddy or his associates or people who think alike with him to have fielt diffident about the functioning of parliamentary democracy. If Parliamentary democracy functions in the right way in which it is expected to function, I have no doubt Sir, that the members of this House, whatever parties they may belong to, can certainly contribute to the improvement in the conditions of people in this country and in a measure of time, give satisfaction to all concerned. It is my strong and firm conviction that

the human mind is irrepressible. Human mind cannot be confined within the limitations of space. Therefore, greatest freedom should be given to the free exercise of thought and expression and it is only this way that you can build up a strong nation. Any suppression of opinion would lead to very undesirable consequences. Though, Sir, in the functioning of parliamentary democracy, achievement of benefits may be delayed, still we should certainly feel that in the long run, in the long future, that is the only way for guaranteeing contentment and sustained and orderly growth.

On behalf of my party I say that all of us feel sorry for his absence from this House

Mr. Speaker :—Let him consider.

శ్రీ జి. లచ్చన్న : —అధ్యక్షా, తమరు ప్రకటించినటువంటి సెంటిమెంట్సుతోను సభానాయకులు ప్రకటించిన సెంటిమెంట్సుతోనూ నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. వారు ఇది ఒక నెలరోజులనుంచి చెబుతున్నారు. వారితో నేను ఒకరికొస్సుకూడా చేయడం జరిగింది. మీ ఆలోచనలను అనుసరించి ఒక యాక్టివ్ ప్రోగ్రాం సిద్ధముగా ఉందా? లేదంటున్నారు కాబట్టి రాజీనామా యివ్వడం అవసరంలేదు. అని వారిని రాజీనామా యివ్వకుండా చేయడానికి కొంత ప్రయత్నం చేశాను. యాక్టివ్ ప్రోగ్రాంఉంటే మీ నిర్ణయాలు. విశ్వాసాలు, సిద్ధాంతాల ప్రకారం రాజీనామా యిచ్చివేసితే బాగుండేది. ఏమీ యాక్టివ్ ప్రోగ్రాంలేక విసుకెత్తి రాజీనామా యివ్వడం అనేది రాజకీయ రంగంలో అంతమంచిదికాదు అని స్నేహపూర్వకంగా చెప్పాను. నేను ఒక నిర్ణయానికి వచ్చాను అన్నారు. వారుకూడా చర్చలలో వారుచూపుతున్నటువంటి చొరవగాని విషయాలను చక్కగా ప్రెజెంటు చేయడములో గాని చాలా ఎఫెక్టివ్‌గా ఉండేవారు. వారులేనిలోపం తీర్చాలంటే నామనవి సభానాయకులు అంగీకరిస్తారనుకుంటాను. వారిసలహాఅడిగి వారి స్థానంలో అభ్యర్థిని పెడితే వారులేనికొరత తీర్చగలుగుతామని నామనవి.

శ్రీ బి. నరసింహారెడ్డి (తుంగతుర్తి): — అధ్యక్షా, ఒకటి మాత్రం నిర్వివాదాంశము నాగిరెడ్డిగారిపాత్ర, పార్లమెంటరీరంగంలో గట్టిపాత్ర. గట్టిపాత్ర అన్నప్పుడు ముఖ్యంగా నేటిపాలకవర్గం ప్రజాస్వామ్యాన్ని అణచడంలో ప్రజలకు ప్రజాఉద్యమానికి ప్రజాస్వామ్య అభిప్రాయానికి వ్యతిరేకంగా పాలకవర్గం కాంగ్రెసు భూస్వామ్య పెట్టుబడిదారి పాలకవర్గంవారు అనుసరించినటువంటి విధానాన్ని చాలా నిశితంగా బట్టబయలు చేసినపాత్ర నాగిరెడ్డిగారిది. అందువల్ల ఆయన ప్రజలచేత ఆవిషయంలో విశ్వాసపాత్రుడుగా రాణించడం పార్లమెంటరీరంగంలో అనేక సందర్భాలలో ఆయన చాలా ప్రతిభావంతంగా నిర్వహించినపాత్ర అన్నిపక్షాల ప్రశంస అందుకొన్నది. ఆయనలేనిలోటు రాష్ట్రంలో ఒక పెద్దలోటు. దానివల్ల నష్టం ప్రజలకు ప్రజాఉద్యమానికి అని మాపార్టీ అభిప్రాయపడుతున్నది. ఈనాటి బూర్జువా భూస్వామ్య పాలకులు అనుసరించిన విధానానికి నిరసనగాఆయన రాజీనామాను తీసుకొంటున్నాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నాగిరెడ్డిగారి సంగతి చెప్పమనండి. మా సంగతి ఎందుకు.

శ్రీ జి. లచ్చన్న :—బూర్జువా భూస్వాములు అన్నారు కాని వారి సంగతి అనలేదు.

శ్రీ బి. నరసింహారెడ్డి :— బూర్జువా, భూస్వామ్య పాలకులు అన్నప్పుడు కాంగ్రెసువారే పాలకులు. ఆయన సిద్ధాంతాలను అనుసరించి ఆయన నిర్ణయించుకొన్న ఎత్తుగడలను అనుసరించి చేసుకొన్న నిర్ణయము. ఈ నిర్ణయము వారు స్వంతముగా తీసుకొన్న నిర్ణయము. ఇది కొంత బాధను కల్గిస్తున్నది. ఈ లోటును ఎవ్వరూ పూర్తిచేయగల్గినది కాదని భావిస్తున్నాను.

Dr. T.S. Murthy :—His personality is very loveable. వారి views ఎటుఅయినా వుండనివ్వండి. Every man has got his own convictions. ఆ convictions ని ఈ అసెంబ్లీ ద్వారా పూర్తిచేసుకొంటే బాగుండేది అని మన అభిప్రాయము. కాని వీలులేదని తోచి ఆయన రాజీనామా యిచ్చారు. వారి contribution అసెంబ్లీలో మాత్రము చాల weighty అని చెప్పక తప్పదు. Every man has got a right to his own convictions. That is democracy. He has got his convictions. Every one of his speeches has been very analytical, very able, full of facts and figures and to us has always been a lesson—to some of the new comers like myself. వారు ఎప్పుడూ నా ప్రక్కన కూర్చునేవారు. వారివలన నేను చాల benefit అయ్యాను. నేను Public Accounts Committee లో వున్న 2 సంవత్సరాలు cross examination అంతా వారిదే. ఇతరులు వెనుకనుంచి సప్లిమెంటరీలు తప్ప ఏమీలేదు. నేను అసెంబ్లీలో maiden speech ఇచ్చినపుడు మొదట వచ్చి congratulate చేసినవారు వారే. ఇక్కడనుంచి resign చేసి పోవడము చాల విచారకరము.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా! నాగిరెడ్డిగారి రాజీనామా అందరికి విచారాన్ని కల్గించినది. ఆయన 16 సంవత్సరాల పార్లమెంటరీ అనుభవము మనకు లేకుండా పోతున్నది. వారి contribution ని ఎక్కువగా ఇచ్చి ఇక్కడున్న పరిస్థితులను మెరుగుదిద్దే సమయములో వారు రాజీనామా యిచ్చారు. వారి నమ్మకాలు ఏవైతే వున్నవో వాటికోసము వారు రాజీనామా చేశారు. ఏమైనప్పటికి వారు చేసిన రాజీనామా తొందరపాటుగా వుంది. ప్రజాస్వామిక విలువలు ఇంకా ప్రజలను వదలిపెట్టి పోలేదు. వారు ఈ శాసనసభలోనే వుండి భ్రమలను తొలగించినట్లయితే చాల బాగుండేది.

శ్రీ ఎ. మాధవరావు :—శాసనసభలో మేము ఎప్పుడూ వారి ప్రక్కన కూర్చునేవారము. He is a gem of a parliamentarian.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా! మద్రాసులో నా పార్లమెంటరీ లైఫ్, వారి పార్లమెంటరీ లైఫ్ ఒకేసారి ప్రారంభమైనది. మా పార్లమెంటరీ భాగస్థులుగా వున్న మద్రాసు కౌన్సిల్ చైర్మన్ మాణిక్యవేలు

నాయకర్ గారు ఇక్కడ వున్నారు నాగిరెడ్డిగారు leftist thinking లో outstanding intellect అని చెప్పాలి. Analysis మొదలు పెడితే అమోఘము. Foreign business, Indian economy ఈ రెండింటిని సమన్వయము చేసి చెప్పడములో వారి విజ్ఞానము చాల అమోఘముగా వున్నది. అదే ఆయన నిరాశకు కారణమైనది. పార్లమెంటరీ లైఫ్‌యొక్క ప్రయోజనము లేదని వారు అనుకొన్నారు. పార్లమెంటరీ డెమక్రసీ ప్రజల సమస్యలను పరిష్కారము చేయడానికి ఉపయోగపడుతుందనేది కాంగ్రెసు ప్రభుత్వాలు prove చేసినపుడే అది యదార్థము అవుతుంది. ఇది ఒక ఛాలెంజి అని మనవిచేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, నాగిరెడ్డిగారి రాజీనామా ఇక్కడ అందరికి విచారాన్ని కల్గించినది. వారి way of talking, expression వింటూవుంటే ఇంకొకగంట మాట్లాడితే బాగుంటుంది అని అనిపించేది. ఆయన ఒకdiamond అని చెపుతున్నాను. ఆయన పెద్ద లీడరుఅయినా పెద్దవారితో ఏవిధంగా మాట్లాడేవారో చిన్నవారితో కూడా అదేధోరణిలో మాట్లాడే వారు he is a revolutionary minded man దాన్ని గురించే resign చేసి వెళ్లి పోయారనుకొంటాను భగవంతుడు ఆయనను ప్రోత్సాహముగా వుండాలని, ఇక్కడ revolution తొందరగా రావాలని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, నాగిరెడ్డిగారు నాకు చిరకాలమిత్రులు ఆయన, నేను మొదట వెల్లూరు జైలులో కలుసుకొన్నాము. ఆయన విద్యార్థిగా జైలుకువచ్చారు. ఆ జైలుకు కన్నము పెట్టి బయటకు వెళ్ళిపోయారు. తరువాత వారినికలుసుకొన్నా ఇప్పుడు కన్నము లేకుండానే దీని నుంచి బయటకు వెళ్ళిపోయారు. నన్ను తీసుకొనివచ్చి ఈ జైలులో పెట్టారు. ఎప్పుడైనా ఆయని కోరికతే ఆయనను తీసుకవచ్చి ఇక్కడ కూర్చోపెడతాము. ప్రపంచమంతా మారాలిఅని వారిఉద్యేశము. ఉన్నతస్థాయిలోకి పోవాలనే ఆశతోనే అందరము జీవిస్తున్నాము.

శ్రీ కె.సి. శ్రీరంగయ్య చెట్టి :—అధ్యక్షా, నాగిరెడ్డిగారు మాజిల్లావారు వారు ఒంటరిగా బయటకు వెళ్ళిపోయినందులకు విచారమును వెలిబుచ్చుచున్నాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—అధ్యక్షా, నాగిరెడ్డిగారి గుణగణాలను గురించి సభానాయకులు చెప్పారు. Parliamantary Democracy యే remedy అని మరొకటికాదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. చాలా సంతోషము దీనిలో విశ్వాసము లేక armed revolution తీసుకొని వస్తానుఅని declare చేసి నాగిరెడ్డిగారు ఇక్కడనుంచి రాజీనామా చేసి వెళ్ళారు. వారు ఏమీ రహస్యముగా వుంచలేదు. Armed revolution తీసుకొని వస్తాను అని వున్నది వున్నట్లుగా చెప్పి వెళ్ళారు. ఇక్కడవారిని గురించి మాట్లాడిన సభ్యులు దానిని గురించి ఎందుకు వివరించిలేదో నాకు అర్థముకాలేదు అని నాకేకాదు దేశములోని ప్రజలందరికీ ఆందోళన కల్గించే విషయముకనుక దాన్ని గురించి ప్రస్తావించి

వుంటే బాగుండేది. దానిని comment చేయడం నా ఉద్దేశ్యముకాదు. వారి రాజీనామాకు నా విచారాన్ని కూడ వెలిబుచ్చుతూ విరమిస్తున్నాను

(శ్రీ) కె. గోవిందరావు:—వారు యిక్కడ అననటువంటి మాటలను గురించి మీరు యిక్కడ refer చేస్తే అది సరైనది కాదని నేను చెపుతున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) :—مسٹر اسپیکر سر - ناگی ریڈی صاحب نے اسمبلی کی نسبت سے جو استعفی دیا ہے اسکی وجہ سے ہاوز ایک قابل اور اچھی شخصیت سے محروم ہوگیا ہے - انکا استعفی پارلیمانی جمہوریت کیلئے ایک سوالیہ نشان بن گیا ہے - میں انکو بڑے افسوس کے ساتھ جدا کرتا ہوں -

*re*:—NOMINATIONS TO THE PUBLIC ACCOUNS COMMITTEE

Mr. Speaker :— I have to announce to the House that the following candidates have been nominated for election to the Committee on Public Accounts for the financial year 1969-70.

1. Sri D. Venkatesam.
2. ,, R. Satyanarayana Raju.
3. ,, G. Latchanna.
4. ,, D. Panduranga Reddy.
5. ,, D. Narasimham.
6. ,, K. Govinda Rao.
7. ,, T. Papa Rao.
8. ,, N. Ganeswar Rao.
9. ,, Kona Prabhakar Rao.
10. ,, A. Bhaskar Rao.
11. ,, T. N. Anasuyamma.
12. ,, Rambhopal Reddy.
13. ,, D. Kondal Rao.
14. ,, K. Rajamallu.
15. ,, Rami Reddy (Pargi)
16. ,, M. M. Hashim.
17. ,, D. Venkaiah.

As the number of candidates validly nominated is 17 and the number of vacancies to be filled is 18, I hereby declare them to have been duly elected to the Committee on PublicAccounts for the financial year 1969-70. The remaining one vacancy will be filled up later on

Under Rule 166 of the Andhra Pradesh Legislative Assembly Rules, I hereby nominate Sri G. Latchanna to be Chairman of the above Committee.

*re* :—NOMINATIONS TO THE COMMITTEE ON PRIVILEGES

Mr. Speaker :—I have also to annonce to the House that the following candidates have been nominated for election to the Committee of Privileges for the finacial year 1969-70 in addition to the Deputy Speaker who is an ex-officio member.

1. Dr. T. S. Murthy.
2. Sri K. Venkateswar Rao.
3. ,, N. Ramulu.
4. ,, A. Easwar Reddy.

5. „ Ch. Vengaiah.
6. „ G. Narayan Reddy.
7. „ K. Lakshminarasimharao
8. „ Satyanarayan Rao.
9. „ R. Ramasubba Reddy.
10. „ V. Munuswamappa.
11. „ T. C. Nareppa.
12. „ Gaddenna.
13. „ G. Venkat Reddy.
14. „ T. Chitti Naidu.
15. Smt. Kasturi Devi.

As the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled viz., eighteen, I hereby declare them to have been duly elected to the Committee of Privileges for the financial year 1969-70.

Under sub-rule (4) of the Rule 172 of the Andhra Pradesh Legislative Assembly Rules, I hereby nominate Sri Vasudeva Krishnaji Naik to be the Chairman of the above Committee.

*re* :—NOMINATIONS TO THE COMMITTEE ON ESTIMATES.

Mr. Speaker :—I have to announce to the House that the following candidates have been nominated to the Committee on Estimates for the financial year 1969-70.

1. Sri Kudupudi Prabhakar Rao.
2. „ Badrivishal Pitti.
3. „ Sultan Salahuddin Owaisi.
4. „ R. Bhoom Rao.
5. „ D. Satyanarayana.
6. „ Y. Venkata Rao.
7. „ Chowdary Satyanarayana.
8. „ K. Achuta Reddy.
9. „ S. R. A. S. Appala Naidu.
10. „ E. Vadapalli.
11. „ Ch. S. R. V. P. Murty Raju.
12. „ Ch. Venkat Rao.
13. „ Pragada Kotaiah.
14. „ G. C. Venkanna.
15. „ P. O. Satyanarayana Raju.
16. „ A. Vasudeva Rao.
17. „ P. Narsinga Rao.
18. „ T. Ranga Reddy.

A the number of candidates validly nominated is equal to the number of vacancies to be filled viz., eighteen, I hereby declare them to have been duly elected to the Committee on Estimates for the financial year 1969-70.

Under Rule 165 of the Andhra Pradesh Legislative Assembly Rules, I hereby nominate Sri K. Atchuta Reddy to be the Chairman of the above Committee.

## POINT OF INFORMATION

*re* LEVY COLLECTIONS IN VISAKHAPATNAM DISTRICT.,

శ్రీ జి. బి. అప్పారావు :—నా కొక టెలిగ్రాం వచ్చిందండి. విజయనగరం. శృంగవరపుకోట తాలూకాలో levy బాధ చాలా తీవ్రంగా వుందనిన్నీ దానిని తక్షణమే రద్దు పరపించేటట్లు ఏర్పాట్లుచేయవలసిందనిన్నీ, యిప్పటికి 4 సంవత్సరాలుగా కాటకం అక్కడ తాండవం ఆడుతున్నది. కాబట్టి యిప్పుడీ లెవీ పెట్టడమనేది కేవలం అసందర్భం అని అచ్చటి ప్రజలు ఒక టెలిగ్రాం నాకు పంపించారు. తరువాత అక్కడ త్రాగేదానికి నీరుకూడా లేనందువల్ల ప్రజలు చాలా బాధపడుతున్నారు. అందువల్ల తక్షణమే తాటిపూడి రిజర్వాయరు నుంచి నీరును .... .

మిస్టరు స్పీకర్ :— ఆ telegram వారికి పంపించండి.

శ్రీ జి. బి. అప్పారావు :—ఇప్పుడది తక్షణమే చేయవలసినదని నిన్న, మొన్న మన రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. వారు "ఊఁ" అనలేదు. ఆ అనలేదు. దయచేసి దీనిమీద ఇప్పుడైనా సరే ఒక సక్రమైనటు వంటి ప్రకటన చేస్తారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు (రెవిన్యూశాఖా మంత్రి) :—అధ్యక్షా, ఇక్కడ వారు మొన్ననే చెప్పినారు. అక్కడి కలెక్టరుగారితో సంప్రతించి ఆ ప్రాంతంలో levy రద్దు చేయడానికేమైనా అవకాశం వుంటుందేమో తప్పకుండా ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Mr. Speaker :—Most important is drinking water.

శ్రీ వి. బి. రాజు :—మంచి నీళ్ళ కొరకు నేను మొన్ననే మనవిచేసినట్లుగా డబ్బు పంపించడం జరిగింది. అక్కడ కలెక్టరును కనుక్కున్నాము. దీనికి priority యిచ్చి ఏమీ లోపం జరగకుండా చూడమని సక్రమంగా చేయమని కూడా ఆ కలెక్టరుకు చెప్పినాము.

శ్రీ జి బి అప్పారావు :— అధ్యక్షా, రిగ్గు కాదండి. ఇప్పుడు తాటిపూడి రిజర్వాయరులో sufficient నీరుంది. ఇంతవరకు సాంప్రదాయసిద్ధంగా అక్కడి నూతుల నుండి కాదు అక్కడి ప్రజలు నీరు తీసుకునేది. ప్రజలు కొన్ని గ్రామాలలో అక్కడవున్నటువంటి బావులలో యేటి ద్వారా వచ్చినటువంటి channels నుంచి ఆ నీరును వాళ్ళు నింపుకొని దానిని మాత్రమే వాడుకుంటూంటారు. Last Year కూడా మన సిద్ధారెడ్డిగారు కూడా permission యిచ్చి రెండు రోజులో, 3 రోజులో ఆ నీరు పారేటట్లు ఏర్పాటు చేయవలసిందని కోరుతున్నాను.

Mr. Speaker :—Please make a note of this and see what you c n do in the matter.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### re: ENHANCEMENT OF MINIMUM CHARGES ON POWER CONSUMPTION FOR AGRICULTURAL PURPOSES.

శ్రీ యస్. రాఘవరెడ్డి: - అధ్యక్షా, [illegible] వ్యవహారం చాలా అన్యాయంగా చాల ఆధ్వానంగా [illegible] నిరూపిస్తున్నాను. ఇతరరాష్ట్రాలలో పోల్చిచూచినప్పుడు [illegible] ప్రత్యేకంగా ఉందని చెపుతున్నారు. [illegible] తున్నారా అనేది కనిపిస్తోంది. [illegible] గాలుగయిదు సంవత్సరాలుగా రేట్సు పెంచుతోంది. 63 లో 8 [illegible] యూనిటుకుఉంటే వ్యవసాయోత్పత్తికి 25 రూపాయలు [illegible] పి. కి మినిమమ్ [illegible] 65 లో 8 నుండి 11-20 పైసలు చేశారు. [illegible] 25 రూపాయలు అట్లాగే ఉంచారు. 67 లో మళ్ళిపెంచి హెచ్. పి. కి 30 రూపాయలు మినిమమ్ చార్జి అన్నారు. ఇపుడు 68 లో 11-20 ను 12 పైసలు చేసి హెచ్. పి 50 రూపాయలు మినిమమ్ అన్నారు. దానితోటి [illegible] పెట్టుకునేదానికంటె అధ్వాన్నంగా ఉన్నపరిస్థితి వచ్చింది. దానిలో మరొక విషయంఉంది గ్రామాలకు ఎలక్ట్రిసిటి [illegible] వచ్చినపుడు పన్నెండున్నర శాతం రెమ్యునరేషన్‌మీద ఒక ప్రశ్న ఉంది. [illegible] క్రింద ఆగ్రామానికి ఒక లక్షరూపాయలు ఖర్చుపెడితే దాని 230 యూనిట్లు [illegible] జనం తీసుకుంటే 25 రూపాయలకు మినిమమ్‌కు లెక్కవేసి పన్నెండున్నర రావాలని చెబుతారు అదిరాదు. 230 కంటె 460 యూనిట్లు తీసుకోండి-అట్లాగయితేనే మీగ్రామానికి ఎలక్ట్రిసిటి వస్తుంది లేకపోతే లేదు [illegible] బలవంతంగా అదనంగా సహాయం పెంచుతారన్నమాట. ఆ [illegible] ఏక్చువల్‌గా 5 హెచ్. పి. కి కట్టవలసింది మాత్రం 10 హెచ్. పి. కి అవుతుంది. అతను ఏమనుకుంటాడు 25 రూపాయలకు లెక్కవేశారుకదా 10 హెచ్. పి. కి పది ఇరవై అయిదులు 250 రూపాయలు కడతాను సంవత్సరానికని [illegible] 50 రూపాయలు పెంచేసరికి 250 బదులు 500 రూపాయలు కట్టే పరిస్థితివచ్చింది. అతను ఏక్చ్యువల్‌గా వాడుకునేది 5 హెచ్. పి. కట్టవలసిఉంది. 125-దానికి ఒకసారి 500 పెంచేసరికి వానినెత్తిన విపరీతమైన భారం పడుతోంది, ఈవిషయం ప్రభుత్వందృష్టిలోనికి తీసుకొనడంలేదని మనవిచేస్తున్నాను. రెండవవిషయం- మనస్టేటులో హెచ్. పి. కి మినిమమ్ 50 రూపాయలు మద్రాసుస్టేటులో మినిమమ్ 15 రూపాయలు, మైసూరులో 18 రూపాయలు, మద్రాసులో యూనిటుకు 7 పైసలే మనదగ్గర 12 పైసలు, ఇతరరాష్ట్రాలతో పోల్చిచూస్తే మనరాష్ట్రంలో అన్యాయంగా ఉంది. ఇపుడు ఈఎలక్ట్రిసిటి ఒకవైపున కన్‌స్ట్రక్షను 1,000 రూపాయలు తీసుకొనడం, రెండవవైపున [illegible] పన్నెండున్నర శాతం తీసుకొనడం, మూడవవైపున [illegible] దానికంటె డబుల్‌చేయడం-మార్వాడి దోపిడికంటే అన్యాయమైన దోపిడిగా ఉందిఅని అనడానికి వెనుకాడవలసిన పనిలేదు. ఎందుకంటె [illegible] గారితో మాట్లాడాను. వారు మేము ప్యూర్ [illegible] వ్యాపారపద్ధతి-ఏమీలేదు అన్నారు. నాకు ఆశ్చర్యంవేసింది. ప్రభుత్వం ఎందుకు నిర్వహించాలి? వ్యాపార[illegible]

కిచ్చినా వారేచేస్తారు ఈవని ఏ అమెరికా వారికో ఇంగ్లండువారికో తాకట్టు పెడితే సరిపోతుంది. యీపంచాంగం అంతా ఎందుకు? ఈవిషయంచాల సీరియస్‌గా చర్చించాలి. ఎందుకంటె వ్యవసాయం పూర్తిగా పడిపోతుంది. కరువుకు పర్మనెంటు మెజరులు తీసుకోవాలని కబుర్లు చెప్పడం తీరావచ్చేసరికి వడ్డీవ్యాపారులలాగ ఉంటే ఎలాగ? ప్రభుత్వం ఇతరరాష్ట్రాలకు కొన్నదానికి యూనిటుకు 4.6 పైసలు, బోర్డుఉత్పత్తి చేసినదానికి 11 పైసలు పడుతుందట అది ఆశ్చర్యం. రైన్ను సక్రమంగాలేవు. 100 ప్రొడక్షను అయితే 40 తరుగు 60 వాడుకలోకి వస్తుందట, దొంగతనం జరుగుతుందట, అదంతా వారినెత్తిన కొడతారట. నీవు కాపలాకూర్చుని డబ్బు తింటున్నావు దొంగతనం ఎందుకు జరుగుతోందో అర్థంకావడలేదు. రైతాంగానికి సౌకర్యంకలిగించేబదులుగా నీనెత్తిన కొడతానని చెబుతున్నావు. రెండవవైపున వ్యాపారస్థులు దొంగతనం చేయరట, రైతాంగమే చేస్తారట ఇది ఇంకా ఆశ్చర్యం, మూడవది కాస్త ప్రభుత్వం పెద్దవారియడల పక్షపాతంగా ఉన్నట్లు రుజువుచేయడానికి ప్రయత్నిస్తున్నది. అదేమిటి 600 యూనిట్లకంటె ఎక్కువ వాడుకున్నవారికి 8 పైసలు ఉంచుతారట, తక్కువ వాడుకున్నవారికి 12 పైసలు పెడతారట అంటే 2-3 హెచ్. పి. పెట్టుకున్న చిన్నరయితులుంటె వారినుంచి సరిగా వసూలుచేస్తాం పెద్దరయితుకు మాత్రం తగ్గిస్తామనేదిఉంది. ఇది సక్రమంగా లేదు. కాబట్టి వెంటనే యీ 50 రూపాయలనుంచి 25 రూపాయలకు తగ్గించాలని రయితు ఏక్యువల్‌గా ఎన్ని హెచ్. పి. లు వాడుతున్నాడో అన్ని హె. పి. లకే ఇవ్వాలని కోరుతున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఇది మొదటినుంచివచ్చిన సమస్య. రైతాంగం అడిగినప్పుడు మేగ్జిమమ్ తీసుకోమని చెప్పారు. వారు వాడుకున్న దానికంటెకూడ ఎక్కువ చేశారు. అది కాకుండా రోజురోజుకు ఎక్కువ చేశారు. అసలు యీ ఎలక్ట్రిసిటి బోర్డు వారికి బిల్సు ఇవ్వరట, వారు తెలుసుకుని అక్కడకు వచ్చి డబ్బు కట్టాలట, లేకపోతే డిస్కనక్టు చేస్తారట. బిల్సుకు మా దగ్గర స్టాఫ్ లేదు మేము ఇవ్వము కనుక ఎవరు వ్రాసి పోయారో తెలియదు కనుక మీరు కట్టకపోతే కట్ చేసి పారేస్తామంటారు. ఇటు రైతాంగం నుంచి అదనంగా వసూలు చేస్తారు. ఫిల్టరేజ్ ఇంతవరకు పట్టుకోలేదు. మన స్టేటులోవున్న ఫిల్టరేజ్, వేస్టేజ్ మరెక్కడాలేదు. హైయస్టు కాస్ట్ ఎక్సిపెండిచరు. మనదానంత ఎక్కడా లేదు. బోర్డు వచ్చిన తరువాత బాగుపడుతుందేమో అనుకుంటే ఎడ్మినిస్ట్రేషను బాగలేదు. రెడ్‌టాపిజమ్ తగ్గుతుందనుకుంటే అదీ లేదు. యీ ఎలక్ట్రిసిటి ప్రజలకు ఉత్సాహం కలిగించేదిపోయి నిరుత్సాహం కలిగిస్తోంది. పంట సమయంలో ఆలశ్యంచేస్తుంటే అది కాస్తా ఎండిపోతోంది. ఇందాక రాఘవరెడ్డిగారన్నట్లు ఇతర స్టేట్సునుంచి కొంటె 4.6 పైసలా మనం ప్రొడ్యూస్ చేస్తే పది పైసలా? ఇది ఎందుకు జరుగుతూందో ఎలక్ట్రిసిటి బోర్డు విధానం ఏమిటో బోధపడడంలేదు, పంటకు ఎండకుండా నీరు అందించేటట్లు,

రైతాంగానికి సౌకర్యం కలిగేటట్లు, నోటీసు ఇవ్వకుండా డిమాండు చూపించకుండా డిస్కనక్టు చేసే అధ్వాన్నపు పరిస్థితి విరమించేటట్లు డైరెక్షను ఇవ్వాలని కోరుతున్నాను.

شری خواجه نظام الدین (یاقوت پوره) :— مسٹر اسپیکر سر - اگریکلچر کے تعلق سے جو تحریک اسوقت هاوز کے سامنے پیش هے اسبارے میں میں یه عرض کرونگا که بجلی کے چارجس جو بڑھائے گئے هیں اس سے هماری زراعت کو نقصان پہنچیگا اور ملک کی زرعی پیداوار کو کافی سے زیادہ نقصان پہنچیگا - کاشتکاروں کا یه ایک اهم مسئله هے - اسکے لئے منیمم چارجس لگائے جائیں تو زیادہ مناسب هوگا -

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ఈ minimum charges గురించిన సమస్య ముఖ్యమైన సమస్యగా తయారైనది. వర్షాలు లేకపోవడం వల్ల యీ సంవత్సరం దాదాపు అన్ని జిల్లాలో—కొన్ని మినహాయింపులతో బావులలో నీరు లేదు. రైతులు electricity ఉపయోగించజాలక పోతున్నారు. అయినప్పటికీ minimum charges కట్టాలనే నిబంధన ఉన్నది. నీరు లేదని రెవిన్యూ ఆఫీసర్సు certify చేస్తే అది తగ్గిస్తామని వాయిదా వేస్తామని ఇంజనీర్సు అన్నారు. Minimum charges I HP కు యిప్పుడు రు. 50 కి పెంచడంవల్ల చాల నష్టపడతారు. Electricity కావాలనే కుతూహలంతో 3 H.P. ఉన్నవారు 5 H.P., 7 H.P., 10 H.P. పెట్టుకుంటె యింకా ఎక్కువ గిట్టుబాటు అవుతుందని, రెమ్యూనరేటివ్ అవుతుందని ఎలెక్ట్రిసిటీ ఉద్యోగులు చెప్పడంవల్ల రైతులు ఆ విధంగా ఎక్కువగా పెంచి పెట్టుకున్నారు. ఇప్పుడు ఎక్కువ బావులుకూడ వచ్చాయి; గవర్నమెంటుకు సులభంగా remunerative అవుతుంది. ఆ నాడు ఆ విధంగా గ్యారంటీ యిచ్చారు కాబట్టి 10 H.P. కు $10 \times 50 = 500$ తప్పక ఖర్చు పెట్టుకోవాలి, లేకపోతే వసూలు చేస్తారంటున్నారు. వర్షాలు లేవు. నీరు లేక ఉపయోగించుకోనప్పటికీ తప్పనిసరిగా చెల్లించాలంటే oil engines కు దీనికి తేడా లేదని బాధపడుతున్నాను. Electricity ఉపయోగించి వ్యవసాయాభివృద్ధి చేయడానికి, యీ పద్ధతిలో యిష్టంవచ్చినట్లు minimum charges పెంచుట అన్యాయం. వ్యవసాయానికి నష్టమేగాని లాభం ఉండదు. రైతులను నిరుత్సాహ పరచినట్లువుతుంది, ఇది అగ్రిమెంటుకు విరుద్ధం. రైతు రు. 25 లకు అగ్రిమెంటు చేసుకుంటే యీ నాడు రు. 50 లకు పెంచి, బోర్డువారు యితరత్రా electricity, pilferage అవుతుంటే అటువంటివి పట్టుకోకుండ, యీ విధంగా minimum charges పెంచి రైతుపైన భారం వేస్తున్నారు. వ్యవసాయాభివృద్ధి అనేది యీ సంవత్సరంలో మరచిపోతున్నారు. అది దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే యీ minimum charges Rs. 50 నుంచి 25 కో 30 తగ్గిస్తే రైతులకు ఉపయోగంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, ఈ electricity tariff minimum guarantee పెట్టినందువల్ల ప్రజానీకం గోలపెట్టుతున్నారు. నేను representation కూడ వ్రాసి పంపాను ఇక్కడ శాసన సభలో మనం ఎటువంటి పరిస్థితికి వచ్చామంటే ఇక్కడ ఒక బిల్లుగాని చట్టంగాని చేసేటప్పుడు కోర్టులో కొట్టేస్తారు. లేదనే దృష్టితో చేస్తున్నారు. దీనిమీద మున్సబుకోర్టులో వేసి ఇన్‌జక్షన్ పొందారు. నేను చెప్పాను—Advocate General ను consult చేశారా అంటే వారు విముఖత చూపించారు. ఈ minimum guarantee యిట్లాగే ఉంటే residential, non residential, agriculture—అందరూ యిబ్బంది పడుతున్నారు. కనుక యిది ఆలోచించి చేయాలి. ఏవిధంగా పరిష్కారం చేస్తే ప్రజలకు యిబ్బంది లేకుండ ఉంటుందో. లాభం ఉంటుందో. చూచి చేయాలి. డబ్బు మాత్రమే ముఖ్యం కాదని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. వి. కె రావు :—అధ్యక్షా, వ్యవసాయ రంగానికి చేయవలసినటువంటి సౌకర్యాలు ప్రభుత్వం తటపటాయించకుండ చేయడంవల్ల మన రాష్ట్ర అభ్యున్నతిలో చాల ముందుకు పోయినవారం అవుతాము. Electricity విషయంలో యీ minimum charges త్వరగా తగ్గించడం మంచిదని నేను హెచ్చరిస్తున్నాను. ఈ minimum కనీసం రూ. 25 లకైనా తగ్గించడం మంచిదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

శ్రీ కె ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, ఇప్పుడు మనం రైతులకు చూపిస్తున్నది lip sympathy తప్పితే కావలసిన సౌకర్యాలు—విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలిగించుట లేదు. కొత్తగా filter point motor వేసుకోవాలంటే రూ. 1500 compulsory loan యివ్వమంటున్నారు, 125 రూపాయలు outright contribution యివ్వమంటున్నారు. ఇవన్నీ ఉండి 12½ % remuneration ఉంటేనే electricity యిస్తామని అంటున్నారు. ఇది food production అధికం చేయడానికి తోడ్పడుతుందా ? లేదు. కనుక యిది relax చేసి గవర్నమెంటు subsidies చేసి మోటార్లు పెట్టుకొనుటకు సౌకర్యం కల్గించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ వై. వెంకటరావు :—అధ్యక్షా, ఇది అతిప్రధానమైన సమస్య. H. P. annual minimum guarantee రూ. 25 ల నుంచి 50 కు పెంచారు. Frequent failure of current, మధ్యమధ్య Voltage drop అవడం—యివన్నీ ఏవిధంగా రైతుకు సహాయం చేస్తాయి ? Current కు bill చేయుట రెండు మూడు నెలలకొకసారి చేస్తారు. Notice serve చేయకుండానే disconnect చేస్తున్నారు. మళ్లీ reconnection కు charges యివ్వాలి. ఇటువంటి యిబ్బందులన్నీ ఉన్నాయి. తప్పకుండ యీ minimum రూ. 25 లకు తగ్గించాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, మనదేశం వ్యవసాయ దేశం. ఈ ప్రభుత్వమునకు వ్యవసాయం చేసుకునే రైతులమీద ఏమైనా దయాదాక్షిణ్యం ఉన్నదా? రైతులకు ప్రతినెలా వచ్చే జీతాలు లేవు. ఈ electricity charges వారి వద్ద ప్రతి నెలా వసూలు చేయాలంటే ఎక్కడ నుంచి యిస్తారు? ఏ తేదీన కట్టవలెనో డేట్సుకూడ మరచిపోతారు—మద్రాసు స్టేటులో నాలుగు నెలలకొకసారి వసూలు చేస్తున్నారు. మన స్టేటులో కూడ ఆవిధంగా వసూలు చేస్తే బాగుంటుంది. నాలుగు నెలలకొకసారి అయితే పంటలు పండుతాయి; పంట అమ్ముకొని యీ డబ్బు జమ చేయగలుగుతాడు. ఆ విధంగా చేసి యీ minimum చార్జికూడ 15 రూపాయలకు తగ్గించాలని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, ఇది వ్యవసాయదారులకు సంబంధించిన విషయం కాబట్టి గౌ. సభ్యులు అందరూ మాట్లాడారు. నేను కొంత information చెప్పాలి. Agricultural tariff అంటే రెండు భాగాలున్నవి— (1) annual minimum guarantee రూ. 50 లు; 12 పైసలు. (2) Over all investment on account of electric pumpsets is more than on diesel sets. The cost of installing the 5 H. P. electric meter is as follows : (1) Advantage generating capacity at Rs. 2,000 per K. W. is Rs. 1500. (2) Transmission and distribution— Rs. 3 000 and (3) cost of pump set and pump house— Rs. 2,5000. ఈ పై మూడు items లో (1) and (2) Public investment, (3) Farmer investment. అదే హార్స్ పవర్ కలిగిన డీసెల్ సెట్ పెట్టుకోవాలంటే రైతుకు సుమారు 4,500 రు. అవుతుంది. ఎలక్ట్రిక్ మోటార్ ఎవరైతే పెట్టుకొంటాడో దానికి 2,500 రు. అవుతుంది. ఎలక్ట్రిక్ పంప్ సెట్స్‌కు రిపేర్ గాని, ఎటెన్షన్—డీసెల్ కంటె చాలా తక్కువ, At the current rates of fuel and of electric power, the cost of lifting water is cheaper with electric pumpset than with diesel set. The rate of 12 paise per unit is a subsidised rate. Twelve paise is an economic rate. Rural electrification is a losing proposition, every where. వెంకట్రామన్ కమిటీ వారు ఎగ్జామిన్ చేసినారు. మనకు రామగుండం, కొత్తగూడెం దానికి వరల్డ్ బ్యాంకులో గ్యారంటీస్ ఇచ్చేటపుడు కూడ ఏ రేటు ఉండాలనేది కూడ నిర్ణయించుకోవటం జరిగింది. So far as electric pump-sets are concerned, for giving connection to 5 H. P. motor, it is Rs. 4,500. జనరేషన్ కెపాసిటీకి పెంచటంలో ఉన్న ఖర్చు దీనిలోకి రాకుండా తీసివేసికొన్నప్పటికి జనరేషన్ కాస్ట్ 3 వేల రు. లు అవుతుంది. 3 వేల రు. 12½ పర్సెంట్ రిటరన్‌తో 370 రు, పర్ ఏనమ్ అవుతుంది. Generating cost is Rs. 8,000 per annum. Average consumption in 1966-67 was 2,500 units per pump-set per annum, at current rates to a feet of 300 only. The return is Rs. 75 per year. అంటే ఏమన్నమాట? ది రిటరన్ 75 రు. లు సంవత్సరానికి నష్టం జరుగుతున్నది. ఈ పన్నెండున్నర పర్సెంట్‌తో కూడ. రిసోర్సెస్ ఎక్స్‌పెండిచర్ కమిటీవారు విచారణ చేశారు. 12న్నర పర్సెంట్

రిటరన్ 18.9 అది యాక్చువల్‌గా వర్కవుట్ అవుతున్నా — 12 న్నర పర్సెంట్ సబ్సిడైజ్డ్ రేటు అని మనవి చేస్తున్నాను. సబ్సిడైజ్డు రేటులో 12 న్నర పర్సెంట్ ఇచ్చినప్పటికీ, ఒక్కొక్క పంపుసెట్‌కు సంవత్సరానికి 75 రు. లు బోర్డుకు నష్టం వస్తున్నది. కొన్ని రాష్ట్రాలలో మినిమమ్ చార్జెస్ — గౌరవ సభ్యులు చెప్పినట్లు — కొంచెం తక్కువే. కాని కొన్ని రాష్ట్రాలలో చాలా ఎక్కువ ఉంది. యు. పి. లో మినిమమ్ 90 రు లు; ఒరిస్సాలో 60 రు. లు; డిస్ట్రిబ్యూషన్‌లో కూడ కొన్ని రాష్ట్రాలలో ఇంకొక పద్ధతి ఉంది. మన రాష్ట్రంలో అది లేదు. గుజరాత్‌లో మొదట 300 అడుగులు ఫ్రీ. తర్వాత రైతు పెట్టుకోవాల్సిందే. మొదట 300 అడుగులు ఫ్రీగా చేస్తుంది. The rest of the distance is borne by the farmer In Maharashtra 1,000 ft is borne by the Board or whatever the agency may be and the rest is paid for by the farmer. కేరళ 50 అడుగులు మహారాష్ట్రలో 100 అడుగులు. మనకు అదేమీ లేదు. మొత్తం 2000 అడుగులైనా, 3000 అడుగులైనా బోర్డు భరిస్తుంది. మినమమ్ గ్యారంటీ 75 రు. వర్కవుట్ అయినప్పటికీ ఈ మేటర్స్‌ను దృష్టిలో పెట్టుకొని 50 రూ. లకు నిర్ణయించటం జరిగింది. The main reason which impelled the Department to recommend the enhancement is the load electricity which as far as the consumers are concerned, is as low as 9 to 10%. The load electricity is a measure of actual versus potential utilisation and it was assumed that a reasonable minimum would encourage greater use of energy. ఇంకొక ముఖ్యమైనటువంటి కారణం ఉన్నది. ఏదైతే ఫిల్ఫరేజ్ అని మనం అనేక చోట్ల వింటూ వచ్చామో అది తగ్గుతుంది. That would discourage this pilferage. This is one of the very strong reasons. కాబట్టి వీటన్నింటిని మనస్సులో పెట్టుకొని మనం ఆలోచించాలి. బోర్డుకు ప్రతిదానిపై నష్టం వస్తే మన ఎలక్ట్రిసిటీ ఎక్స్‌పేన్షన్ ప్రోగ్రామ్ దెబ్బ తినటానికి అవకాశం ఉంది. మనం ఏదైనా తగ్గించవలసి వస్తే — సబ్సిడీ ఇచ్చి — ఆ లాస్ ప్రభుత్వం భరించవలసి వస్తుంది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ మనస్సులో పెట్టుకొని, మళ్ళీ ఎలక్ట్రిసిటీ బోర్డు వారితో మాట్లాడి ఏదైనా సౌకర్యాలు కలుగజేయటానికి వీలున్నదా లేదా అన్నది ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, రైతులు వాడుతున్నవి 5 హార్స్ పవర్ అయితే 10 హార్స్‌పవర్‌కు రేటు వేస్తున్నారు. అవాళ 12 న్నర పర్సెంట్ రెమ్యూనరేషన్ రాదు అన్న కారణం చేత 25 ఉన్ననాడు లెక్క కట్టారు. ఇపుడు 50 రు. లు అయినాక అది 25 రు. అవుతుంది. కనుక మీరు కనీసం అది తగ్గించటానికి అవకాశం ఉంది రైతులు ఎలక్ట్రిసిటీ బిల్లు మొత్తం 100 రు. పోస్టు ఆఫీసులో కట్టివస్తే, పోస్టు ఆఫీసునుండి వారికి చేరిన తారీఖు లెక్క అట. పోస్టు ఆఫీసులో కట్టిన తేదీ లెక్క లేదని చెప్పి — తమకు ఆలస్యంగా వచ్చింది కనుక, సర్చార్జి వేస్తున్నాను — అంటున్నారు. వారు వచ్చి మీటర్ సీల్ ఊడదీసి పోతే, రైతుల నుండి డబ్బు వసూలు చేయటం జరుగుతున్నది. ఆ మీటర్

కాలిపోతే ఆ మీటర్ పైకం వారినుండి వసూలు చేస్తున్నారు. ఇటువంటివి చాలా ఇరెగ్యులారిటీస్ ఉన్నవి. కాబట్టి ముఖ్యమంత్రిగారు కొంతమంది గౌరవ సభ్యులను మీటింగుకు పిల్చి, వారితో చర్చిస్తే, ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అల్లాగే. మీరుచెప్పిన విషయాలు—ఉన్నవి అన్నారుకదా. ఉన్నా, లేకపోయినా, ముఖ్యమైన సమస్య కాబట్టి తప్పకుండా కొంతమందిని పిల్చి, ఎలక్ట్రిసిటీ బోర్డు వారిని కూడ పిల్చి మాట్లాడుతాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —రిబేట్ ఇస్తేనే 10 పైసలు అవుతుంది అంటున్నారు ఇతరుల దగ్గర కొనుక్కొంటే 5 పైసలే అవుతుంది అన్నారు. అందువల్ల? బయటి స్టేట్ నుండి కొనుక్కొంటే 6 పైసలు అవుతున్నది; మనం రిబేట్ ఇస్తేనే 10 పైసలు అవుతున్నది; అంటున్నారు. బయటి స్టేట్స్ దగ్గర నుండి చౌకగా ఎందుకు వస్తున్నది? మనకు ఇంత పోవర్ అండ్ ఎబౌ ఛార్జెస్ ఎందుకు అవుతున్నవి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—తెలుసుకొందాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది మీకు తెలియదా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అది నాకు తెలియదు.

*re* : SANCTION OF REMISSION IN VISAKHAPATNAM TALUK.

శ్రీ పి. సన్యాసిరావు :—అధ్యక్షా, విశాఖ జిల్లాలో విశాఖపట్నం తాలూకాలో గత మూడు సంవత్సరాల నుండి వర్షాలు లేకపోవటం, క్రిందటి సంవత్సరం యీ సంవత్సరం కూడ మంత్రిగారు వచ్చి మా ప్రాంతం పరిశీలించి, అక్కడ పంటలు పోయినట్లుగా వారుకూడ అంగీకరించటం జరిగింది. అయినా అక్కడి గ్రామాలలో మునసబు కరణాలు శిస్తులు వసూలుచేయటానికి దండోరా కొట్టించటం, జబర్దస్తీగా వసూలుచేయటం జరుగుతున్నది దీనిపైన, తహశీల్ దార్ దగ్గరకు, ఆర్.డి.ఓ. దగ్గరకు వెళ్ళి అడిగితే పైన మీరు మార్పు చేయకుండా ఇక్కడ మమ్మల్ని అడిగితే ఏమి లాభం. మేము గవర్నమెంటు ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం కావలసి ఉంటుంది అని వారు అంటున్నారు. ఏ సర్వే నెంబరు భూమిలో అయితే పంటలు పూర్తిగా పోయాయో, అక్కడ మేము తప్పకుండా రెమిషన్ ఇస్తున్నాము—అని గవర్నమెంటు వారు అంటున్నారు. ఒక సర్వే నెంబరులో ఉండేది ఒకటి రెండుఎకరాలు కాదు. ఒక సర్వే నెంబరులో 15 50 ఎకరాలు వున్న పరిస్థితి కూడ వుంది. ఆ సర్వే నెంబరులో 10 ఎకరాలు పండి 40 ఎకరాలలో పంట పోయినపుడు ఆ సర్వే నెంబరు మొత్తంలో పంట పండినట్లు లెక్క ఎట్లా వేస్తున్నారో అర్థం కావటం లేదు. రెవిన్యూ మంత్రిగారు ఎకార్డింగు టు ది సర్వే నెంబరు—అంటున్నారు. సర్వే నెంబరు అంటే —ఆ సర్వే నెంబరులోని ఎన్ని ఎకరాలలో పంట పండింది; ఎన్ని ఎకరాలలో పంట పోయింది అన్నది వాస్తవంగా చూడకుండా మొత్తం సర్వే నెంబరును బట్టి పంట పండినట్లు లేదా, పంట పోయినట్లు నిర్ణయిస్తే, కొంత అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నదని తెలియచేస్తున్నాను. వరుసగా మూడు సంవత్సరాల

నుండి పంట పోయినపుడు రెవిన్యూ బోర్డు రూల్సు ప్రకారం సెస్సులు కూడ వసూలు చేయుటానికి అవకాశం లేనప్పుడు—ఆ గ్రామాలలో జబర్దస్తీగా ఎందుకు వసూలు చేస్తున్నారో ప్రభుత్వం విచారించవలసి ఉంటుంది. అక్కడ వరుసగా మూడు సంవత్సరాల నుండి పంటలు పోయాయి. అక్కడి ప్రజలకు బ్రతకటమే కష్టంగాఉంది. ప్రభుత్వంవారు యిస్తామన్నా లోన్స్ విషయాలు చూసుకుంటే ఒక్కొక్క గ్రామానికి 50,60 అప్లికేషన్స్ యివ్వగా యింకా మిగిలి ఉన్నాయి ఇదిగో డబ్బు వస్తుంది, అదుగో డబ్బు వస్తుంది అంటున్నారు లెక్కల ప్రకారం రు. 11 కోట్లు ఎంతో యిచ్చాము అన్నారు. రు. 190 లక్షలు అప్పులకు యిచ్చాము అన్నారు అసలు ఆంధ్రదేశంలో ఉన్న రైతాంగం ఎంత? ఈ కరువు కాటకాలలో తమరు యిచ్చే అప్పు ఎంత, ఆ అప్పులో ప్రతి గ్రామానికి ముట్టేది ఎంత? ఈ ముట్టిన దానిలో రైతుకు అందేది ఎంత? ఇవన్నీ దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ప్రభుత్వం యిచ్చిన అప్పులు కొంతమంది రైతాంగానికి ఉపయోగకరమై సాధారణమైన పేద రైతాంగానికి ఏ మాత్రం ఉపయోగకరం కాకుండా ఉండే పరిస్థితిలో రైతుల దగ్గర నుంచి గోళ్లూడగొట్టి వసూలు చేసుకొనే పద్ధతిని విరమింప చేయాలి. ఆర్. డి. ఓ. తాసిల్దారు రెవెన్యూ మినిష్టరుగారు చెప్పిన తరువాత మమ్మల్ని పిలిచి సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో ఈ గ్రామాలు పోయాయని నిర్ణయించిన తరువాత కూడ వసూలు చేయడం చాల దురదృష్టకరమైన విషయం అందుచేత ఈ విషయంలో రెవెన్యూ మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని యిస్తామన్న రెమిషన్ ఖచ్చితంగా అమలు జరిగేటట్లు చూడమని, ఎక్కడైతే రెమిషన్ గ్రాంటు అయినదో ఆ ప్రాంతాలలో ఋణాలుకూడ పెంచ్చు మంజూరు చేసేటట్లు చూడమని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు: — ప్రతి రోజు ఏదో ఒక జిల్లా గురించి చెపుతున్నాను. క్రొత్త విషయం చెప్పేది లేదు. అదే మళ్లీ చెప్పవలసివస్తున్నది. ప్రభుత్వం యివ్వవలసిన ఆదేశాలు యిచ్చేసినది. సభవారికి కూడ ఈ సంగర్భంలో నేను మనవి చేయదలచుకొన్నాను. కొన్ని రిప్రజంటేషన్స్ వచ్చినాయి. వెట్ లాండ్స్ విషయంలో రెమిషన్ యిచ్చేటప్పుడు 10-1-69వ తేదీన యిచ్చిన ఆర్డర్స్ ప్రకారం full remission where the yield per acre is 150 K. gs and below అని ఉన్నది. అవి దానివల్ల రైతుకు చాల యిబ్బంది కలుగుతున్నది; నష్టం కలుగుతున్నది అని చెప్పడంవల్ల నిన్న మళ్లీ ఫ్రెష్ ఆర్డర్స్ యివ్వబడ్డాయి. ఆ విధంగా కె జి. లెక్కల ప్రకారం కాకుండా ఈ విధంగా ఆర్డరు యివ్వబడింది. In modification of the orders issued in G. O. No 27 dated 10-1-1969 the Government direct that in respect of both dry and wet lands full remission will be granted where the yield is four annas and less and half remission where the yield is four annas but not above six annas. ఈ 150 కె జీలు అనేమాట లేకుండా నాలుగవ వంతు పంట పోయినట్లయితే ఫుల్ రెమిషన్ వెట్ లాండ్స్‌కు కూడ యివ్వవలసిందని ఫ్రెష్ ఆర్డర్స్ నిన్న

మళ్లీ యివ్వబడ్డాయి. దీనివల్ల ఈ వెట్ ల్యాండ్స్‌కు సంబంధించినంతవరకు యింకేమి శికాయత్‌గాని, కంప్లయింట్‌గాని ఉండకూడదని నేను భావిస్తున్నాను ఇప్పుడు సన్యాసిరావుగారు తెలవిచ్చినట్లు ప్రభుత్వంయొక్క ఆదేశాలు ఏ ఏ గ్రామాలలో రెమిషన్ యివ్వవలసి ఉంటుందో ఆ గ్రామాల పేర్లుకూడ ప్రకటించమని చెప్పినాను గౌరవసభ్యుల దృష్టిలో, ఫలాని గ్రామాలలో రెమిషన్ యివ్వవలసిన అవసరం ఉండి ప్రభుత్వ అధికారులు యివ్వలేదనేది ఏదైనా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే మేము కలెక్టర్లకు వ్రాయడానికి వీలు ఉంటుందిగాని జనరల్‌గా వేరే ఆర్డర్స్ యిచ్చేందుకు అవకాశంలేదు. నేను యిదివరకు పదేపదే మనవిచేసి ఉన్నాను. ఏ గ్రామంలో రెమిషన్ యివ్వాలనో అక్కడే ఆ లోకల్ ఆఫీసర్స్ రికమెండేషన్ మీద ఆధారపడి ఉంటుందిగాని ప్రభుత్వం యిక్కడనుంచి ఆర్బిట్రరీగా ఫలాని గ్రామంలో యివ్వవలసిందని, ఫలాన గ్రామంలో యివ్వవద్దు అని చెప్పడానికి వీలు ఉండదు. ఇప్పుడుకూడ నేను మనవిచేసేది అదే. గౌరవ సభ్యులు ఎక్కడైతే అన్యాయం జరిగిందో, వారి కాన్‌స్టిట్యుయన్సీలో ఏ గ్రామాలలో యివ్వవలసినచోట యివ్వలేదో ప్రభుత్వానికి తెలియపరిస్తే తప్పకుండా కలెక్టర్లకు వ్రాస్తాను.

శ్రీ పి సన్యాసిరావు:—ఆర్. డి. ఒ గారు మీటింగ్‌లో పూర్తిగా రెమిషన్ యిస్తానని అంగీకరించినచోట వసూలు చేయడానికి పూనుకుంటున్నారు దానికి సమాధానం లేదు.

శ్రీ వి. బి. రాజు:—ఆ ప్రదేశం ఏదో దయచేసి ఆ గ్రామంపేరు, ఎక్కడెక్కడ ఏ యే గ్రామాలలో అంగీకరించి వారు యివ్వలేదో అది వ్రాస్తే తప్పకుండా కలెక్టరుకు వ్రాయడం జరుగుతుంది.

:—Delimitation of Municipal Constituehces in Twin cities.

శ్రీ కె. యస్. నారాయణ:—అధ్యక్షా, ఫిబ్రవరి ఆఖరు వారంలో హైదరాబాదు నగరంలో మునిసిపల్ ఎలక్షన్స్ కోసమని కాన్‌స్టిట్యుయన్సీస్‌ను డిలిమిట్‌చేసి గెజిటులో నోటిఫై చేసినారు. సరైన పద్ధతిని ఆ డిలిమిటేషన్ జరగలేదని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను దగ్గరగా కాంపేక్ట్‌గా ఉండే కాన్‌స్టిట్యుయన్సి నిర్ణయం చేయాలిగాని యిప్పుడు జరిగిన పద్ధతిచూస్తే ఒక ప్లాన్ ముందర పెట్టుకోకుండా ఒక కాన్‌స్టిట్యుయన్సి యింకో ప్రాంతము మధ్యన, యింకో కానిస్టిట్యుయన్సీ జంప్ చేసి యింకో థర్డ్ కానిస్టిట్యుయన్సీ నుంచి ఏరియాను యిక్కడ తీసుకువచ్చి కలపడం జరిగింది. ఒక ఉదహరణ చెపుతున్నాను. చిలకలగూడెం కానిస్టిట్యుయన్సీకి లాలాపేటలో ఉన్న ఏరియాను కలిపారు. షుమారు మూడు మైల్లదూరం ఉంటుంది; ఆ ప్రాంతానికి ఈ ప్రాంతానికి. మునిసిపల్ కానిస్టియన్సీస్ ఆ విధంగాచేస్తే ప్రజలకు కాకడిడేట్స్‌కు యిబ్బంది అవుతుందని మనవిచేస్తున్నాను. వాటిని వీలైనంతవరకు కంటిన్యుయస్‌గా కాంపేక్ట్‌గా ఉండేటట్లు చేయాలని మనవిచేస్తున్నాను బ్లాక్స్‌ను డివైడ్ చేయకుండా ఉంచితే మంచిదనే అభిప్రాయం నేను మనవిచేస్తున్నాను.

జనరల్ ఎలక్షనులో డిలిమిటేషను జరిగినప్పటికి కూడ వీలైనంతమటుకు రెవిన్యూ డివిజన్స్‌ను, ఆ బ్లాక్స్‌ను వారు పెట్టడం జరిగింది; పాప్యులేషన్ కొంచెం హెచ్చు అయినాకూడ. ఇప్పుడు యిక్కడ ఏమి జరిగింది? పాప్యులేషను 11 వేల 300 కావడం హౌసెస్‌నుకూడ డివైడ్ చేశారు. ఒక యింట్లో కొంత మంది వోటర్స్‌కూడ డివైడ్ అయి ఉంటారు. ఈ విధంగా డిలిమిటేషను జరిగింది. సికింద్రాబాద్‌లో చిన్న బ్లాక్స ఉన్నాయి కాబట్టి అక్కడ బ్లాక్స డివైడ్ చేయాల్సిన అవసరం లేదు. హైదరాబాదులోకూడ వీలైనంతమటుకు అదే పద్ధతిలో చేయడం మంచిది. పాప్యులేషను నాలుగైదు వేలు యిటుఅటు అయినా ఫరవాలేదు. ఇక్కడ జరిగింది ఏమిటి? సరిగా 11 వేలు కావడంతో అక్కడికి ఆ బ్లాక్ డివైడ్ చేయడం జరిగింది. దానితో ఈ ఏరియాలు భిన్నాభిన్నం అయిపోయినాయి. ఇంకా ముఖ్యమైనది హైదరాబాదులో 10 లక్షల పాప్యులేషను ఉంటే 6 రిజర్వ్‌డు కానిస్టిట్యుయన్సీస్ చేసినారు. సికింద్రాబాద్‌లో రెండు లక్షల పాప్యులేషను ఉంటే 5 రిజర్వ్‌డు సీట్సు చేసినారు. ఇది ఏ పద్ధతిన వచ్చినది? డిలిమిటేషను చేయడం ఆ విధంగా జరిగిందేమో? ఈ విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది ప్రజలకు సంబంధించిన సమస్య. వారు ఆందోళన పడుతున్నారు. ఈ ప్రపోజల్స సరిగా లేవనే అభిప్రాయం చాలమందికి ఉన్నది. అందుకోసం ప్రభుత్వంవారు తగు శ్రద్ధ తీసుకొని వారికి ఏ యిబ్బంది లేకుండా ఈ కాన్‌స్టిట్యుయన్సీస్‌ను మళ్లీ చేయవలెనని మనవిచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

Sri N. Chenchurama Naidu :—In the previous Session of the Legislature an Act was passed amending certain provisions of the Hyderabad Municipal Corporation Act, 1955 under which the Government have to divide the city into Single Member constituencies based on population as per 1961 census and even the Reserve seats for Scheduled Castas after publication of the proposals in the Andhra Pradesh Gazette and to consider the objections and suggestions received before the specified date. Draft proposals for delimitation of the city into 96 Singlemember constituencies have been published in the Andhra Pradesh Gazette (Extraordinary) dated 14-2-1969 inviting suggestions and objections before 25-2-1969. This date was later extended upto 7-8-1969, A total number of 148 representations in this regard were received upto 7-3-1969. The Government are considering the various suggestions and objections. Final notification delimiting the constituencies will be issued shortly.

*re*: Agro-based Industrial Development in East Godavari Dist.

Sri C. V K. Rao :—Sir, I have given notice of the following Call Attention Motion, It reads as follows :

"That in East Godavari District rich in agricultural, forest and marine products with all weather minor port at Kakinada, there being ast potentialities for industrial development, the Government having nv ested about Rs. 20 lakhs during 1968-69 and the State Bank of a l ia having financed Rs. 2.19 crores, it is urged that the Government

should make a statement about the present state of small industrial enterprises being enlarged in the area as it is an urgent matter of public importance ఈ సందర్భంలో మంత్రిగారిదృష్టికి కొన్ని విషయాలు తీసుకు రావలసి వున్నది అగ్రో బేస్డ పరిశ్రమల అభివృద్ధి విషయంలో ఒకసారి పరిశ్రమల మంత్రిగారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పుడు, స్థానికంగా చాలాసూచనలు చేయబడ్డాయి. ఆ సూచనలను అనుసరించి, పరిశ్రమలస్థాపనకు సంబంధించి నిరుత్సాహాన్ని తగ్గించడానికి తగిన చర్యలు జిల్లా అధికారులు తీసుకుంటారని నేను ఆశించాను. కాని అదేమీ జరగలేదు ఆ విధంగా, స్థానికంగా నలుగురి అభిప్రాయాలు తీసుకుని చేయడంవలన అధికారులకు కొంతవరకు ఇబ్బందులు వస్తాయని, ఆవిధంగా చేయడం మానివేసి యింకేవో లోలోపల వ్యవహారాలు చేస్తూవచ్చారు. దీనితరువాత చాలానష్టాలువచ్చాయి. ప్రభుత్వధనాన్ని ఉపయోగించడంలో ప్రభుత్వవుద్దేశాలను, సక్రమంగా అమలుజరపడంలోనూ చాలా ప్రతిబంధకాలు వచ్చాయి. అందులోనూ ముఖ్యంగా డబ్బును సమృద్ధిగా సంపాదించాలనుకునేవారూ, పరిశ్రమల అభివృద్ధి విషయంలో ఏమాత్రం అభిమానం లేనివారు అనర్థదాయకమైన పరిస్థితులు తీసుకువస్తారు ఈ విషయాన్ని మంత్రిగారు దృష్టిలోకి తీసుకోవాలి. ఆ దృష్టితో నే సహకరిస్తామన్నారు. అక్కడ ఏ ఏ పరిశ్రమలకు ఏ విధంగా ప్రోత్సాహం కల్పిస్తారు? కలెక్టరు, డైరెక్టరు వీరియొక్క అజమాయిషీ దానిపై ఏమైనా వున్నదా? నిజాయితీని చూస్తున్నారా? నిజాయితీ గలిగి పరిశ్రమల స్థాపనకు పూనుకునే వారికి ప్రోత్సాహం యిస్తున్నారా? ఇవన్నీ ఆలోచించవలసిన విషయాలు. వీటిని కొంచం ఆలోచించి, తగిన చర్యలు తీసుకోవాలని చెబుతున్నాను. దీనిపై వివరాలు యివ్వమని వారిని కోరుతున్నాను.

Sri B. V. Gurumurthy:—Considering the scope for industrial growth in East Godavari district the Government of India with the assistance of the Small Industries Service Institute, made a detailed probe into the resource available and launched a special drive in Aprial, 1968 to locate the prospective enterpreneurs. Based on this study, it has been programmed to set up 85 new Industries in the district in the private sector during the year 1968–69.

In promoting new Industries, emphasis has been laid over Agro-processing Agro-chemical and Agro-engineering industries since these industries could catch the imagination of the progressive agriculturists. Demand bases industries and consumer products have also been proposed to percuade other classes of enterpreneuers. Efforts are being made to create an healthy climate among the prostective enterprenuers and also the existing induslries. During the year 1968-69 44 new industries have been started in the district and 31 new units are under different stages of implementation in the private sector.

As on 1-10-1968, there were 761 registered small scale industrial units in the East Godavari covering the field of Foundry, Graphite crucibles, Steel Rolling, Domestic utensils, Steel furniture, Steel Metal industries, Mangalore tiles, General Engineering Starch and Sago, Aerated waters and Soft drinks, Fountain pens, Beam scales,

Palmyrah fibre paints, Washing soaps, Poultry, Ceramics, R. C. C. Pipes. retreading and Saw Mills etc.

A total capital outlay of Rs. 20 lakhs has gone into small Scale industries sector during year 1968-69 so far, and these units have installed capacity worth Rs. 40 to 50 lakhs. The units that have come up and are coming up provide additional employment to 500 people.

Adequate financial assistance has been made available to small scale industries by the State Bank of India. 454 Small Scale Industrial Units have been provided credit facilities to a tune of Rs. 219 lakhs in the district by the State Bank of India with the cooperation of Industries Department. దీనిపై కలెక్టరు అథారిటీగా వుంటాడు. అసిస్టెంటు డైరెక్టరు వుంటారు; వారు చెకప్ చేయాలి. చేసే బాధ్యతవుంది. పైగా, ఋణాలు ఇచ్చే State Bank వారుకూడా స్క్రూటినీ చేస్తారు, ఇట్లాగాక, ఏదయినా జరిగితే తప్పకుండా చర్య తీసుకుంటామనే మాట చెబుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—నేను ఒకటి కోరదలచుకున్నాను-Department నుండి detailed informations ఏ ఏ industries ఎక్కడెక్కడ start చేసినదీ; అవి ఏ స్థితిలో వున్నదీ ఆ వివరాలు పంపించవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి :—మనవిజేశాను. 44 యింతవరకు establish అయినవి. యింకా 37 implementation లో వున్నవి ఆ విషయంకూడా నేను మనవిజేస్తాను.

### re: NON-SUPPLY OF WATER FOR SECOND CROP IN EAST GODAVARY DISTRICT.

శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం) :—అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం తాలూకాలో, ముఖ్యంగా second crop కు సరిగా water supply చేయని కారణంగా వేలాది ఎకరాలలో పంట నష్టం కావడం, తద్వారా ఉత్పత్తి దెబ్బ తినడం విషయమై తమకు ప్రత్యేకంగా మనవిజేస్తున్నాను. Self-sufficient గా వుండి, ఎంతో అధికంగా పంటలు పండించే యీ central delta లో గత సంవత్సరం సమయానికి వర్షాలు లేక పంటలు నష్టమైనవి. Second crop లో ఆ నష్టాన్ని భర్తీ చేసుకుందామనుకుంటే-గోదావరి ఆనకట్టపై 4½ అంగుళాల నీరు ప్రవహిస్తున్నప్పటికీకూడా వారికి సరియైన సమయంలో నీరు supply చేయకపోవడం చాలాదురదృష్టకరమైన విషయం. అమలాపురం, కూనవరం, అన్నవరం, యివి అక్కడ ప్రధానమైన డ్రెయిన్స్ స్వాతంత్ర్యంవచ్చి 23 సంవత్సరాలైనప్పటికిఒక్క సంవత్సరంకూడా అక్కడత్రవ్వి మట్టితీసిన పరిస్థితిలేదు. పంటకాల్వలుకూడా సరిచేసి చక్కగానీళ్ళు పోయే ప్రయత్నం చేయలేదు. కొద్ది మొత్తాన్నిఖర్చుపెట్టినట్లయితే కొన్ని లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండడానికి అవకాశం వున్నది. అక్కడ జరుగుతున్న దేమిటంటే—మొదటి క్రాప్ సమయంలో కావలసిన వర్షం పడితే ఆ పైన యింజిన్స్ పెట్టుకుంటారు. అందువలన సామాన్య

మైన చిన్నరైతులు, దిగువనున్నవారికి water రావడంలేదు. ఇది యీ నాటి సమస్య కాదు. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుమని సెంట్రల్ డెల్టాను ఒక పర్మనెంట్ జోన్‌గా చేసి, గోదావరి నీరు వృథాగా పోకుండా, వారికి సంవత్సరమంతా నీరు supply చేసినట్లయితే, ఆ డ్రెయినేజీ మరమ్మతులు సక్రమంగా చేసినట్లయితే బాగుంటుంది. ఇరిగేషన్ మంత్రిగారిని దీనిపై ఒక ప్రకటన చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:— అధ్యక్షా, ఈ కాల్ ఎటెన్షన్ మోషన్ తీసుకు రావడంలో వుద్దేశమేమంటే—గోదావరిలో సరిగా నీరువున్నప్పటికీ, చేలకుమాత్రం సకాలంలో, సక్రమంగా యివ్వడంమాత్రం జరగడంలేదు. చాలా కాలంవుట్టం దాకా, lowest level దాకా—జోలుదాకా—అక్కడ రైతులు చేనులో ఎరువు వేసుకోవాలంటే నీరు వుండడంలేదు. తద్వారా అధికోత్పత్తికి ఎంతో నష్టం జరుగుతున్నది. ముఖ్యంగా—ఎగ్జిక్యూటివ్ యింజనీరు ధవళేశ్వరంలో వుంటాడు; అమలాపురం, రాజోలు కొత్తపేట— Central delta కు చెందిన Executive Engineer ధవళేశ్వరంలో వుంటాడు. ఎవరైనా రైతులు వెళ్లి ఇమ్మీడియేట్ ఇంపార్టెన్సు యివ్వవలసిన తమ యిబ్బందులనుగురించి చెప్పుకుందామంటే ఆ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు 40-50 మైళ్ల దూరంలో వుంటాడు. సెకండ్ క్రాప్ సీజనులో ఒరోజు-రెండురోజులు నీరు అందపోతే చేలు దెబ్బతినే పరిస్థితులలో ఆ మూడు తాలూకాలలోను ఆయన తిరుగుతూవుండాలి. హి మస్ట్ బి ఆన్ ఫీల్డ్స్ ఎమంగ్ ది త్రి తాలుక్స్ వారంలో రెండు రోజులు తాలూకా హెడ్‌క్వార్టర్సులో కాంప్ వేసి రైతుల గ్రీవెన్సెస్ నోట్ చేసుకొని ఏదైనా చేయడానికి వీలుటుంది. హి షుడ్ బి ఆన్ ఫీల్డ్స్, నాట్ ఎట్ ధవళేశ్వరం. కరప్షను చెక్ చేయాలంటే యీ పంటలు కోసే లోపల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును ఒకసారి తిరిగి యిబ్బందులను రెక్టిఫై చేయాలని చెప్పి ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చిరాయుడు:— అధ్యక్షా, సెకండ్ క్రాప్ విషయంలో ఉభయ గోదావరి జిల్లాలలో యిది ఒక పెద్ద తతంగం. పశ్చిమగోదావరి జిల్లాలలో మొట్టమొదట ఫిక్స్ చేసిన ఏరియా ఒకటి, నీరిచ్చేటప్పుడు వచ్చే ఏరియా ఒకటి —ఒకటికి మూడు రేట్లు పెరుగుతోంది. దానివల్ల ఫస్ట్ క్రాపులో యాక్చువల్‌గా సఫర్ అయినవారికి నీరు రాకుండా పోయి, గోదావరిలో నీరు లేక, పెట్టుబడి పెట్టిన తరువాత పంటలు ఎండిపోవడం జరుగుతోంది. ఈనాడు పశ్చిమగోదావరి జిల్లాలో ప్రతి ఏరియాలోకూడా నీరు చాలడం లేదు అంటున్నారు. నీరిచ్చేటప్పుడు ప్రభుత్వంవారు ఆ కాలువలు బాగు చేయించాలి. పది సంవత్సరాలనుంచి అవి సరిగా పని చేయడం లేదు. కాలవలు సరిగావుండి నీరిచ్చినట్లయితే పంట సరిగా పండుతుంది కాని అడుగుతున్నారు కదా అని వచ్చినవారి అందరికీ యిచ్చి ఏకరేజి పెంచితే ఏకరేజి పెరగడమే తప్ప నీరు అందడం లేదు. పంట పాడవుతోంది. ప్రతి సంవత్సరంకూడా యీ సెకండు క్రాపు విషయం రామ రావణ యుద్ధంవలె తయారవుతోంది. ఆయకట్టు నిర్ణయించేముందే నీటి కెపాసిటీ చూచి ఫస్ట్ క్రాపులో సఫర్ అయినవారికి యిస్తే బాగుంటుంది తప్ప ఇన్ని ఎకరాలకిచ్చామని

లెక్కలు చెప్పుకొంటే ప్రయోజనం లేదు. యాక్చువల్‌గా మొదటి కాపులో సఫర్ అయి, నిజంగా అర్హులైనవారికి పూర్తిగా నీటి సప్లయి యివ్వించాలని కోరుతున్నాను. ఇప్పుడు ప్రతి రైతు ఫిల్టరు పాయింట్సువల్ల పండించుకుంటు న్నారు కాని చాలమంది గోదావరి నీటివల్ల మాత్రం కాదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను వారంతా పన్నులు కట్టడం తప్పడం లేదు అందువల్ల ఫిక్సేషను చేసేటప్పుడే స్ట్రిక్ట్‌గా, రీజనబుల్‌గా చేయాలని కోరుతున్నాను.

Sri S. Sidda Reddy:—Sir, in Amalapuram taluk of East Godavari District, transplantation for second crop was started in December, 1968 and water is being supplied continuously. Lands are situated in Godavary Central Delta. The difficult supply position for the tale-end lands are common feature. With the available water, more supply of water is being rushed to these lands. The difficult situation, if any, in some areas when brought to the notice of local officers is being attended to by observing turn system, etc. There is no difficulty for water this year in Godavary river and the overall position of the second crop in Amlapuram is satisfactory.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి:—అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలమంచి చాలా సూచనలు చేశారు. రమణయ్యగారు చెప్పింది డ్రెయినేజీ కాలవల వ్యవహారం. గోదావరి బారేజి, కెనాల్ సిస్టం అంతా వచ్చేస్తే—అసలు అన్ని సమస్యలకూ పరిష్కారం అది అనుకోండి.

శ్రీ కె బుచ్చిరాయుడు:—అనాథరైజ్డ్ లాండు ఇరిగేట్ అవుతున్నది ప్రభుత్వదృష్టికి వచ్చిందా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి:—గౌరవ సభ్యులు అటువంటిది మా దృష్టికి తెస్తే తప్పకుండా....

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:—వారిదృష్టికి ఇదివరకే తెచ్చాము.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి:—ఈ సంవత్సరం డ్రాట్ సిట్యూయేషను వుందని తెలుసు. వీలయినంతవరకు ఎక్కువ పంట పండించాలని గౌరవ సభ్యులందరితో ధవళేశ్వరం దగ్గర కూర్చొని ఆలోచించాము. రిజర్వాయరు అయితే ఎంత క్వాంటం వుందో లెక్కవేసుకోవచ్చు తప్ప గోదావరిలో మన అదృష్టాన్నిబట్టి అప్పుడప్పుడు వచ్చే వర్షాన్ని బట్టి వుంటుంది. అది అనుభవాన్నిబట్టి గత 20 సం. ల నుంచీ డిసెంబరులో ఎట్లా వుంటే ఫిబ్రవరిలో ఎట్లా వుంటుంది, సెప్టెంబరు, అక్టోబరులలో లెవెలు ఎట్లా వుంటుంది అనే ఉజ్జాయింపులతో నిర్ణయించడం వల్ల గ్యారంటీ వుండదు మొత్తంమీద ఎలిమెంట్ ఆఫ్ రిస్కు వుంది. ఎప్పుడూ టెయిల్ ఎండ్ భూములకు కొంత యిబ్బంది వుంటూనే వుంటుంది. పెద్ద రిజర్వాయరు అయినా, చిన్న రిజర్వాయరు అయినా, కృష్ణా అయినా, గోదావరి అయినా అది తప్పదు. ఈ విషయమై నాలుగు రోజుల క్రితం సూపరింటెండింగు ఇంజనీరును ఇక్కడకు పిలిపించి స్వయంగా ఆయనతో డిస్కస్ చేశాను గోదావరి పొజిషను నిరుటి కంటె, అంతకుముందు సంవత్సరం కంటె చాలా బాగా వున్నది. ఒక ఫ్లడ్ వచ్చింది, ఇప్పుడు బాగా సప్లయి అవుతోంది అని లేటెస్ట్

ఇన్‌ఫరమేషన్. ఏ ప్రదేశానికి వెళ్లమంటే ఆ ప్రదేశానికి వెళ్ళి చూచి తప్పకుండా సప్లయి చేస్తానని ఆయన చెప్పారు. గౌరవ సభ్యులు వెళ్ళినతరువాత ఎస్. ఇ. గారిని కాంటాక్టు చేసి యింకా ఏదైనా యిబ్బంది వుంటే నన్నుకూడా కాంటాక్టు చేస్తే స్వయంగా చర్యలు తీసుకొని సప్లయి చేయిస్తాను.

శ్రీ కె. ప్రభాకరరావు :—ఎక్జిక్యూటివ్ ఇంజనీరు ధవళేశ్వరంలో వుండటం వల్ల రైతుల యిబ్బందులు ఆన్ ది స్పాట్ చెప్పుకోవలంటే కష్టంగా వుంది. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు వారంలో రెండు రోజులు తాలూకా హెడ్ క్వార్టర్సులో అమలాపురంలో రెండు రోజులు, రాజోలులో రెండు రోజులు, కొత్తపేటలో రెండు రోజులు యీ సెకండ్ క్రాప్ అయ్యేవరకు వచ్చేటట్లు చేస్తే బాగుంటుంది. ఇక పంటకాలంకూడా ఎంతో లెదు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—తప్పకుండా చెబుతాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—మంత్రిగారి స్టేటుమెంటు మాత్రం చాలా తీయగా, సంతృప్తికరంగా వుంది యిక్కడ. ఆచరణలో గోదావరి వెస్టరన్ డెల్టాలో చాలా సీరియస్‌గా వుంది పరిస్థితి అని నాకు యీవేళ ఉత్తరాలు వచ్చాయి. నర్సాపురం తాలూకా టెయిలెండు ఏరియాలో సెకండ్ క్రాప్ రొంటేవను లాండ్సుకు నీరు యిబ్బందికరంగా వుంది. మొన్నకూడా నేను వారితో పర్సనల్‌గా చెప్పాను, ఎస్. ఇ. ని కాంటాక్ట్ చేసి నర్సపూర్ తాలూకాలోవున్న టెయిలెండు లాండ్సుకు స్పెషల్‌గా ఎక్జిక్యూటివ్ యింజనీరు గారిచేత విజిట్ చేయించి రిపోర్టు పంపమంటే వాస్తవం వారికే అర్థమవుతుంది. అందుకు వెంటనే ఆదేశాలు పంపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—అర్డర్సు ఎందుకు? నాలుగు రోజులక్రితమే చెప్పాను నేను. ఈ విషయం కావాలంటే మళ్లా చెబుతాను.

Mr. Deputy Speaker in the Chair.

## PAPERS LAID ON TH E TABLE ;

### Appropration Accounts.1967-68

Srl S· Sidda Reddy :—Sir on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy in each of the Appropriation Accounts 1967-68 and the Audit Report of 1969 of the Governme it of Andhra Pradesh under clause (2) of Article 151 of the Constitution of India.

### Notification issued under sec. 9 (.) of the A. P. Motor Vehicles Taxati on Act, 1963

Sri S. Sidda Reddy :—I further beg to lay on the Table under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Andhra Pradesh Act 5 of 1963) copies of the Notification issued in G. O. Ms. No. 1968, Home ( Transport-II ) dated 27-12 1968 andpublished in Part-I Extraordinary of the Andhra Pradesh Gazette dated 30-12-68 as required under sub-section (1) of e ction 9 of the said Act.

Mr. Deputy Speaker :—Papers laid.

Rules relating to Municipal Corporation of Hyderabad (Duties) Rules, 1968.

Sri N. Chenchurama Naidu :—Sir I beg to lay on the Table copies of the Rules relating to Municipal Corporation of Hyderabad (Duties) Rules 1968 framed under sub-section (2) of section 585 of the Hyderabad Municipal Corporation Act, 1955 (Act 2 of 1956) as required under sub-section (3) of section 585 of the said Act.

Amendment to Municipal Corporation of Hyderabad (Lay out) Rules, 1965.

Sri N. Chenchurama Naidu :—Sir, I further beg to lay on the Table a copy of the amendment to Municipal Corporation of Hyderabad (Layout) Rules 1965 framed under sub-section (2) of section 585 of the Hyderabad Municipal Corporation Act, 1955 (Act 2 of 1956) as required under sub-section (3) of Section 585 of the said Act.

Mr. Deputy Speaker :—Paper laid.

GOVERNMENT RESOLUTION.

*re* : Nomination to the Regional Posts and Telegraphs Advisory Committee.

Sri J. V. Narasing Rao :— Sir, I beg to move :

"That as the Post Master General, Andhra Circle, Hyderabad has requested the Government to communicate the name of one representative of the Andhra Pradesh Legislative Assembly for the Regional Posts and Telegraphs Advisory Committee, the Assembly do recommend to the Government to communicate to the Post Master General, Andhra Circle, the name of the Member elected by the Assembly to serve on the above Committee."

Mr. Deputy Speaker :—Resolution moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"That as the Post Master General, Andhra Circle, Hyderabad has requested the Government to communicate the name of one representative of the Andhra Pradesh Legislative Assembly for the Regional Posts and Telegraphs Advisory Committee, the Assembly do recommend to the Government to communicate to the Post Master General, Andhra Circle. the name of the Member elected by the Assembly to serve on the above Committee."

The motion was adopted.

Mr. Deputy Speaker :—With reference to the Resolution moved by the *Minister for Communications* regarding election of one representative to serve on the Regional Posts and Telegraphs Advisory Committee, Hyderabad, (1) I fix 12.00 Noon on Monday, 17th March, 1969 as time within which the nomination papers of the candidate for the said election should reach the Secretary, Legislature Department. If the number of candidates nominated exceed the number of vacancies to be filled, a poll will be taken on the date to be announced in due course. The election will be by ordinary method

and not according to the principle of proportional representation by means of single transferable vote.

## BUSINESS OF THE HOUSE

Sri C. V. K. Rao :—Mr. Deputy Speaker, Sir, one clarification. Whether there is any possibility of this Session being extended beyond 18th ?

Mr. Deputy Speaker :—There is Business Advisory Committee meeting going on now.

Sri C. V. K. Rao :—Kindly announce the programme so that we can adjust our programmes.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అప్రోప్రియేషను అకౌంట్సు 67-68 వి యిచ్చారు ఫినాన్సు అకౌంట్సు 1967-68 అన్నారు. ఆడిట్ 1969 కి యిచ్చాము అని వుందిఏమిటి ? ఆ ఆడిట్ రిపోర్టు 1969 వ సంవత్సరం అకౌంట్సుకా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—టైపులో ఆఫ్ అని వుంది. అది పొరపాటే, 1967-68 అకౌంట్సు ఆడిట్ చేసి 1969 లో యిచ్చివుంటారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—1969 లో వచ్చిందిఅని అర్థం కాని అట్లా పెట్టడం ఇన్‌కరెక్టు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇట్లా చెబితే ఎట్లా ? దీనికి ఎవరూ జవాబు చెప్పేవారు లేకపోతే ఎట్లా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—నేను కనుక్కొని క్లారిఫికేషను చెబుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మోటారు వెహికిల్స్ రేట్సు పెట్టారు ఆ రేట్సు సంవత్సరానికా ? లేక ఆరునెలలకా ? ఆ జి. ఓ. లో ఏమీలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇరిగేషను మంత్రిగారు దానికి కూడా క్లారిఫికేషను యిస్తే బాగుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నిన్న నేను ఒకవిషయం రెయిస్‌చేస్తే ముఖ్యమంత్రిగారు లేరని అన్నారు. సర్వీస్ కమీషను రిగ్యులేషనుకు అమెండు మెంటు ఇచ్చారు జకరయ్యఅనే ఆయనకు ఎక్జంప్షను ఇచ్చానుని. స్పీకరు గారిని అడిగితే రాలేదని అన్నారు ఎవరు మాకు జవాబు చెబుతారు ?

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :—ముఖ్యమంత్రిగారున్నప్పుడు అడగండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ముఖ్యమంత్రిగారు మాకు దొరకడం లేదు. ఆయన తరఫున మరొకరు పెడుతూంటే ఇబ్బందులు వస్తున్నాయి. కాగితాలు చదవకుండా మంత్రులు వస్తుంటే ఇబ్బందులు వస్తున్నాయి.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—అకౌంట్సు 1967-68 వి. ఆడిట్ రిపోర్టుకో 1969 లోవి. 1968-69 కాదు కదా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : —కాదని చెప్పండి. ఏదో చెప్పండి. కథ ఎందుకు చెబుతారు ?

Sri S. Sidda Reddy :—It is for the year 967-68.

Sri Vavilala Gopalakrishnaiah :—When you give a title, why did you give certain year for appropriation accounts and certain year for financial accounts. Is it the audit report for 1969 ?

Sri S. Sidda Reddy :—The audit report is not for the year 1969. It is a report submitted in 1969 for the accounts examined in 1967-68.

Sri K. Govinda Rao :—Atleast, let it be corrected and made clear in future, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నిన్న ఐదు నిముషాలు ఇచ్చారు. మంత్రులెవ్వరూ లేరు. ప్రెస్సువారు లేరు. ఎవరికి మాట్లాడాలి. మంత్రులెవ్వరూ ఉండడం లేదు కనుక యాజ్ ఎ ప్రొటెస్టు నేను మాట్లాడడం లేదు.

శ్రీ జె. వి. నరసింగరావు :—అదేమి అన్యాయం. మేమందరం ఉన్నాముకదా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నేను మాట్లాడినప్పుడు ఒక్క మంత్రిగారుకూడా లేరు. Yesterday no Minister was there, Sir.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—గోపాలకృష్ణయ్యగారు చెప్పినదానికి—ఈ అక్కౌంట్సు 1967-68 కి సంబంధించినవి, ఏ. జి. ఆడిట్ రిపోర్టు 10-2-69 న సబ్‌మిట్ చేసారు. అందువల్ల ఆడిట్ రిపోర్టు 1969 అనడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది ఎట్లా జరిగింది ? Why did you not say that it is an audit report for the accounts of 1967-68 clearly.

Sri K. Govinda Rao :—Let it be corrected, Sir.

Mr. Deputy Speaker :—You please continue, Mr. Gopala Krishnayya.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మంత్రులు ఉండకుండా ఎందుకు మేము ఇక్కడ మాట్లాడాలి ? ప్రయోజనం ఏమిటి ? ఇన్‌ఛార్జిమంత్రి ఉండరు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఇన్‌ఛార్జి. ఆయన లేరు. What is the use of our speaking when the concerned Minister is not here.

[*Mr Speaker in the Chair*]

Mr. Speaker :—What is that you say, Mr. Gopalakrishnayya ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆయన లేరు కనుక నేను మాట్లాడను అని చెప్పాను.

Mr. Speaker :—Now, the Chief Minister has come. You can raise your point later. There in one matter here.

There is one matter with regard to laying the papers on the Table of the House where number of cases are there in which they are taking their own time and the explanations which they are offering are not very satisfactory. One such thing relates to the Municipal Administration Department. Personally, I feel that it is violating the statutory provisions of the Law. The Rule says that such and such thing shall be laid on the Table of the House at the earliest opportunity and some thing like that. If the Government or the Department take their own time and after 6 months or one year lay the papers on the Table of the House, I think that it is

practically sliding the House and violating the statutory provisions of the Act itself, which amounts in my opinion contempt of the House. Now, why not I consider it as contempt of the House when there is delay. I would like to know whether the Government has got to say anything about it.

Sri V.B. Raju :—What is that Sir ?

Mr. Speaker :—There are some statutory provisions for laying the papers on the Table of the House. If you take your own time and according to your will and pleasure you place the papers on the Table of the House after 6 months or one year, what does that amount to ?

Sri V. B. Raju :—We will find out from the Secretariat, Sir.

Mr. Speaker :—I will ask the concerned Minister Mr. N. Chenchurama Naidu. I consider this as contempt of the House and I am thinking to sending all such cases to the Privileges Committee for consideration and report. What have you got to say, Mr. Naidu ?

Sri N. Chenchurama Naidu :—It was sent to Government Press for gazette publication.

Sri B. Ratnasabhapathi :—It amounts to a contempt of the House.

Mr. Speaker :—It is what I feel.

Sri B. Ratnasabhapathi :—It is a very grave charge.

Mr. Speaker :—That is what I am thinking; it may amount to a contempt of the House.

శ్రీ బి. రత్నసభాపతి :—తమరి దగ్గర సబ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్ వుంది. కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్ జరిగిందని తమరు అన్న తరువాత ప్రివిలేజెస్ కమిటీకి పంపించవలసిన అవసరం ఉందా ? Is it necessary for the matter to go to the Privileges Committee ?

Mr. Speaker :— It is not my opinion that counts.

Sri B. Ratnasabhapathi:— Your opinion does carry a lot of weight.

Mr. Speaker :— Ultimately it is the Privileges Committee or the House itself that has to take a decision.

Sri B. Ratnasabhapathi ;— That is a different matter.

Mr. Speaker :— I do not know what the Government has got to say.

శ్రీ సి. వి. కె. రావు :—గత రెండు సంవత్సరాలలో ఏ విధముగా వయొలేటు చేసినారో అవన్నీ ఆఫీసు నుంచి కాల్‌ఫర్ చేసి బాధ్యులైన మినిస్టర్ల యొక్క ఎక్స్‌ప్లనేషన్ అడిగి చర్య తీసుకుంటే బాగా ఉంటుంది.

Mr. Speaker :— In the course of your speech yesterday, you said, 'I want to see the end of the rule of this party.' ఇప్పుడు మీరు చెప్పింది చేస్తే అదే అవుతుంది. అది దృష్టిలో పెట్టుకొని ఈ మాట మాట్లాడి వుంటారు. వెంకటరెడ్డిగారు అబ్జెక్షన్ చేస్తే ఆ మాట చెప్పారు. రెండు సంవత్సరాల క్రితం నుంచి తీసుకుంటే అదే జరుగుతుంది. If all of them are contempts of the House, perhaps none will be in the House. Is it what you mean?

Sri N Chenchurama Naidu :— I admit that there was delay. It was sent to Government Press. They take six months.

Mr. Speaker :— I am not concerned with the Government Press. The delay is there. I want to know who is responsible for that delay. The persons who are held responsible will be taken to task Of course, the Head of Department is one thing. As concerned Minister, it is your responsibility so far as this House is concerned. Anyhow, I will take it up again day-after tomorrow. You please be ready.

Sri C.V.K. Rao :— I think what you said is a warning for future guidance.

Mr. Speaker :— We will take it up day-after tomorrow.

Sri K. Govinda Rao :— Is it not being referred to the Committee of Privileges?

Mr. Speaker :— Not now, let us give an opportunity; not before hearing the other side.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నరసింహారెడ్డిగారిని ప్రిమిసెస్‌లో అరెస్టు చేయడం గురించి ప్రివిలేజి మోషను ఏమయినది ?

Mr. Speaker : – That report was placed on the Table of the House by the Chief Minister. I do not know whether any Member has given any notice of breach of privilege about it. Please get it examined. I will see to it perhaps in the next session. వచ్చే సమావేశంలో చూద్దాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మంత్రులు లేరు కనుక మేము మాట్లాడం అని మేము చెబితే మేము ఊరుకోవడమేనా లేక రక్షణ కల్పిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : – మంత్రులున్నారు. ఇది వరకు మీరు మాట్లాడినారు కదా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : – ఇంకా కొంత టైము మాట్లాడవలసినది మిగిలిపోయింది.

Mr. Speaker :— Whatever protection is possible, I will see. I am sorry I am not able to give opportunity to all of you to speak. You will be given an opportunity during the General Discussion on supplementary estimates of expenditure and Appropriation Bills.

Now I request the Members to move their cut motions.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) (VOTE ON ACCOUNT FOR 1969–70

### DEMANDS FOR GRANTS

Demand No. I Land Revenue for Rs. 1,65,25,000

Sri A. Madhava Rao :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 116

In as much as the Government failed to introduce a Bill, giving preference in future appointments to the heirs of the present

incumbents of Village Officers provided they possessed the necessary qualification, equal to other applicants.

Mr. Speaker :—Cut motion moved.

Sri K. Govinda Rao :—Sir I beg to move :

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue for Rs. 100

For not providing a list of villages where remission is granted this year by the Collectors in each District to the Legislators in pursuance of the instructions said to have been issued by the Government.

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue for Rs. 100

For failure to scrap prohibition in the Andhra area even when resources position is very difficult and when additional financial commitments are to be made for implementing Telangana Safe guards.

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

For not providing adequate staff for a speedy execution of the Splitting of joint pattas work in our State.

To reduce the allotments. of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

For not issuing instructions so far to pay a part of the sub-division fees being collected from pattadars under the Andhra Pradesh Splitting of Joint Pattas Act to the village Officers as assured by the Government.

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

For failure to take effective steps to create drinking water facilities throughout our State by the supply of adequate number of rigs and power-drills to each of the districts.

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

[illegible] కరువు పనుల క్రింద నాగార్జునకుడికాల్వ త్రవ్వకపు పనిని ఆపుదల చేసినందుకుగాను.

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

గవర్నమెంటు రాష్ట్రములోని కరువుతో బాధపడే ప్రాంతాలను ప్రకటించి, శిస్తు రిమిషన్ ప్రకటించక, వసూళ్ళకు పూనుకొన్నందుకుగాను.

To reduce the allotment of Rs. 1,65 25,000 Land Revenue by Rs. 100

రాష్ట్రములో చాల చోట్ల మంచినీటి కరువు ప్రధానముగా ప్రజలనుబట్టి వేధించుతూ వున్నది. రాష్ట్రములో సిద్దిపేట, కర్నూలులోని మార్కాపురం, గిద్దలూరు తాలూకాలు నెల్లూరు జిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాలు, అనంతపురంజిల్లాలోని మడకసిరి, రాయదుర్గము, గుంటూరు జిల్లాలోని

వినుకొండ వగైరాలు ఈ సమస్యపై సరిగా పరిష్కరించనందుకుగాను రిగ్గులను సప్లయి చేయనందుకు.

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs, 100

రాష్ట్రములో కిరసనాయిలు ధర సిగరెట్లు ధరలు, తిండిగింజల ధరలు రోజు రోజుకు విపరీతముగా పెరిగి పోతున్నందుకుగాను నిరసనగా

Mr. Speaker :—Cut motions moved.

Sri R. Mahananda :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

Government failed to assign Waste lands to the landless poor and also allowed the big people to earn hundreds of areas with the help of settlement staff.

To reduce the allotment of Rs, 1,65,25,000 Land Revenue by Rs. 100

Government failed to increas the salaries of the Village establishment of Village Officers, Talaries and other village servants.

Government also failed to sanction land revenue remission even in drought affected areas

Mr. Speaker :—Cut motions moved.

Sri K. Butchaiah :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

గుంటూరుజిల్లా చిలకలూరిపేట సబ్ ట్రెజరీ స్థాపించమని ఎన్ని పర్యాయములు కోరినా యింతవరకు స్థాపించనందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

గుంటూరుజిల్లా నర్సరావుపేట తాలూకా పూనూరు-పసుమర్రులాండు ఎక్విజిషన్ ప్రపోజల్సు యింతవరకు పూర్తిచేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను

Mr. Speaker :—Cut motions moved.

Sri M. Ch. Nagaiah :—Sir. I beg to move :

To reduce the allotment of Rs. 1,65,25 000 Land Revenue by Rs. 100

to criticise the Government for not assigning house sites and Banzar lands to Harijans and Girijans in Tenali Revenue Division.

To reduce the allotment of Rs. 1,65 25,000 for Land Revenue by Rs. 100

for criticising the Government for forcibly collecting land revenue without following the procedure laid down in the Land Revenue Enhancement Act and rules framed thereunder.

To reduce the allotment of Rs. 1,05,25,000 for Land Revenue by Rs. 100

to criticise the Government for illegally affecting the books etc., in the collection of Land Revenue in Pedevadapudi Village, Guntur District.

Mr. Speaker :—Cut Motions moved.

DEMAND No. II-EXCISE DEPARTMENT Rs. 83,92,000

Sri G. Sivaiah :— Sir, I beg to move

రాష్ట్ర నిధుల కొరతల దృష్ట్యా, మద్యపాన నిషేధము రద్దుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,92,000 for Excise by Rs. 100

Sri M. Ch. Nagaiah —Sir, I beg to move :

To reduce the allotment of Rs. 83,92,000 for Excise by Rs. 100

To criticise the Government for non-scrapping prohibition.

Sri R. Mahananda :—Sir, I beg to move :

Sri B. Ratnasabhapathi :—I am making a submission. I have got confidence in the Chief Minister. I am expressing here my confidence in the Chief Minister In the past I raised certain issues, and I have now understood that certain decisions have been taken. I am going to say that I am going to place all these records before the Chief Minister, if he deems it fit to enquire into all these things; and let him draw his own inference.

Mr. Speaker :— Please avoid personal observation Mr. Ratnasabhapathi, take it in good spirit.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—వారు చాలా అనుభవం గలిగిన సభ్యులు—వారు నాకు చాలా దగ్గర స్నేహితులు కూడ. మొన్న ఎలక్షన్స్‌లో కొంత చిక్కుపడి పోయింది. అనుభవం కలిగిన సభ్యులు మాట్లాడేటప్పుడు కొంచెం ఆలోచనతో కూడి సభయొక్క మర్యాదను పాటించి మాట్లాడితే ఏదైనా ఉంటే—నేను జవాబు చెప్పటానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ జి. లచ్చన్న :—సభా మర్యాద పాటించలేదని అంటున్నారు. ఏ భాషలో ఏ సందర్భంలో సభా మర్యాద తప్పిందో సెలవిస్తే బాగుంటుంది కదా.

Sri B. Ratnasabhapathi :—I have got all the documents.

Mr. Speaker :—Please send them on to the Chief Minister.

శ్రీ బి. రత్నసభాపతి :—అధ్యక్షా, మీరు ఎస్ అంటే నేను రెడీగా ఉన్నాను. చీఫ్ మినిస్టరు గారు రమ్మంటే నేను వారి ఇంటికి పోయి చెప్పుకోటానికి సిద్ధంగా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్ :—రత్నసభాపతి నాకు కావలసినటువంటివారు; ముఖ్య స్నేహితులు—అని మంత్రిగారు చెపుతున్నారు కదా. ఎలాంటి క్లాష్ లేకుండా మీరు ఇద్దరు కలిసి మాట్లాడుకొంటే సంతోషమే.

శ్రీ బి. రత్నసభాపతి :—చీఫ్ మినిస్టరు గారు టైమ్ ఇస్తే—వారితో చెప్పుకోటానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, గత ఐదు రోజులుగా ఈ బడ్జెట్ ఎస్టిమేట్స్ పైన చర్చ జరిగింది. గౌరవసభ్యులు మామూలుగా బడ్జెట్ సమావేశంలో చేసేటటువంటి చర్చలే గాక, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితిని గురించి—ఇదివరకు చర్చలు జరిగినప్పటికీ—మళ్ళీ ఈ అవకాశాన్ని తీసుకొని అనేక విషయాలు చెప్పటం జరిగింది.

బడ్జెట్‌లో ఇచ్చిన ఫిగర్స్ సెంట్రల్ బడ్జెట్‌లో వారు సూచించినటువంటి ఫిగర్స్‌కు కొద్ది డిఫరెన్స్ ఉన్నదని వావిలాల గోపాలకృష్ణయ్య గారు చెప్పారు. డిఫరెన్స్ ఉన్నమాట వాస్తవమే. ఫైనాన్స్ కమిషన్ చెప్పినదానినిబట్టి మేము ఈ బడ్జెట్ ఎస్టిమేట్స్ తయారుచేశాము. అది మార్జినల్ డిఫరెన్సుయేగాని—కొన్ని ఫిగర్స్ కొద్దిగా తగ్గటం, కొన్ని ఫిగర్స్ కొంచెం హెచ్చటం తప్ప .......

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మార్జినల్ డిఫరెన్స్ అయితే బాధ లేదు. కాని, దాదాపు 19 కోట్ల రూపాయలు ఒక ఎక్కౌంట్ 3 కోట్ల రూపాయలు ఒక ఎక్కౌంట్ మెన్షన్ చేయలేదు. సెంట్రల్ ఎక్సైజ్ మనకు రావలసిన కోటా—విధిగా—మీరు ఏది ఇచ్చినా, ఇవ్వకపోయినా—వచ్చేది అది. వారు సెంట్రల్ బడ్జెట్‌లో 19 కోట్లు అని, 3 కోట్లు అని వేసుకొన్నారు. అది ఎందుకు మెన్షన్ చేయలేదు? ఇన్‌కమ్‌టాక్స్ మెన్షన్ చేశారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను తర్వాత మనవిచేస్తాను. రామనాథం గారు ఇపుడు మాట్లాడుతూ నేను ఎగ్రికల్చర్ వెల్తు టాక్సుకు ఫర్—అని చెప్పినానని చెప్పారు. టైమ్స్ ఆఫ్ ఇండియా రిప్రజెంటెటివ్ ఒక అభిప్రాయంనన్ను అడిగారు. ఏదైనా సరే, ఇపుడు వెల్తుటాక్సు కడుతున్నటువంటి వారు ఎగ్రికల్చరిస్టుగా ఉండి. వారిపైన వేయదలచుకొంటే వేయమన్నాను.

శ్రీ కె. రామనాథం :—మన అధికారం వారికి అప్పగించినట్లు అవుతుంది కదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధికారం గురించి తర్వాత చెబుతాను. ఇపుడే వెల్తుటాక్సు కడుతున్నటువంటి వారు ఎగ్రికల్చర్ పైన కూడ పెట్టి ఏదో ఇన్‌కమ్‌టాక్సు ఎవేడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు అనేటటువంటి వాదానికి వ్యతిరేకంగా వారు చేస్తే నాకు ఆక్షేపణ లేదు. ఒకవేళ వెల్తుటాక్సు

వేయాలంటే అది ఏ పరిమితిపైన వేస్తారు? దాని డిటెయిల్స్ ఏమిటి? అది 2 లక్షల ప్రాపర్టీ ఉంటేనా, 3, 4 లక్షల ప్రాపర్టీ ఉంటేనా? ఎంత ప్రాపర్టీ ఉంటే వేస్తారు? అదివేస్తే ఎట్లావేస్తారు? దానికి డిటెయిల్స్ ఏమిటి?........

శ్రీ జి. లచ్చన్న :—మనకు సీలింగు యాక్టు వచ్చిన తర్వాత, అన్ని వేల ఎకరాలు ఉన్న ఆసామి ఉన్నారని చెప్పడానికి అవకాశం ఉన్నదా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అవి అంతా ఎందుకండి?

శ్రీ జి. లచ్చన్న :—సీలింగు యాక్టు అన్నది మనకు అమలులో వుంది. ఆ సీలింగు యాక్టును బట్టి మనకు ఇన్ని వేల ఎకరాలు కలిగిన భూస్వామి ఉన్నాడు అని చెప్పే స్కోప్ మన రాష్ట్రంలో ఉంటుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది హైపాథిటికల్ క్వశ్చన్ కాబట్టి నేను ఆన్సర్ చేయను. ఒకవేళ వేయదలచుకొంటే, ఆ వెల్తు అన్నది ఎంత పరిమితి? అది ఎట్లా నిర్ణయిస్తారు? ఎవరికైనా ఉన్నఆస్థికి వాల్యుయేషన్ ఎట్లా తయారు చేస్తారు? ఎంత పరిమితి? ఎంత పైన అయితే ఎంత వేయాలని ఉన్నది? యీ డిటెయిల్స్ అన్నీ వస్తే గాని చెప్పటానికి వీలులేదు—అన్నాము.

శ్రీ కె. రామనాథం :—అది పూర్తిగా మన స్టేటుకు సంబంధించిన విషయము. సెంటర్ చేయటానికి వీలులేదు అనే—తమరు తీసుకోవలసిన అబ్జక్షన్. మీరు వేయండి. అది వేరే విషయం. ఇది అసలు స్టేటుకు సంబంధించిన సబ్జక్టు. ఈ స్టేటుకు సంబంధించిన ఈ సబ్జక్టు పైన సెంట్రల్ గవర్నమెంట్ ఎంక్రోచ్ చేస్తున్నదనే అభిప్రాయానికి తావు లేకుండా చేస్తే మంచిది. ఇది చర్చనీయాంశము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను అనుకొంటున్నాను—ఆంధ్రప్రదేశ్ కావచ్చును; ఏ రాష్ట్రమైనా కావచ్చును. రాష్ట్ర శాసన సభలు ఫార్మింగ్ కమ్యూనిటీని టచ్ చేస్తే. వారికి బాధలు ఇబ్బందులు ఉన్నవి అనేటటువంటి అభిప్రాయం ఉన్నదేమోనని చెప్పి. ఏదైనా కొంత ప్రోగ్రెసివ్‌గా రిచ్ లాండు లార్డ్సు పైన ఏదైనా కొంత వసూలు చేస్తే మంచిదేమోనని అభిప్రాయం వారికి కలిగి, రాష్ట్ర బాధ్యతను వారు స్వీకరించి రాష్ట్రాలకు ఉపయోగం చేద్దామనే ఉద్దేశ్యంతో వారు ఉంటే ఉండవచ్చును. అది ఏమైనా—ముందు రోజుల్లో చర్చ చేసుకోవలసి ఉంటుంది. ఇవాళ నేను పత్రికలో చూశాను. మొరార్జీ భాయ్ కొన్ని విషయాలు చెప్పారు. So let us not jump to conclusions. అది రాష్ట్రాలే చేయకూడదా? చేయవచ్చునా? ఎట్లా చేయాలి? అసలు ప్రిన్సిపుల్‌లో—అది మంచిదే కదా, మంచిది అయితే ఎట్లా నిర్వహణ చేయాలి అన్న విషయాలు తర్వాత చర్చనీయాంశాలు కాని—మనం ముందే ఒక కన్‌క్లూజన్‌కు జంప్ చేయకూడదు; అని నేను అనుకొంటున్నాను, నేను ఇపుడు అభిప్రాయం అయితే చెప్పానో, యీ అభిప్రాయంతో గౌరవ సభ్యులందరూ ఏకీభవిస్తున్నట్లుగా నాకు తోస్తున్నది.

శ్రీ జి. లచ్చన్న :—మేము ఏకీభవించటం లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— శాసనసభలో అప్పుడప్పుడు ఏకీభవించము అంటూ —ముఖావకంగా ఏకీభవించేటటువంటి పద్ధతులు కూడ ఉన్నవి. అధ్యక్షా, అపోజిషన్ పార్టీ వారు తీసుకువచ్చిన తీర్మానంపై చర్చ వచ్చినపుడు "మీరు వేరే విషయాలు చాలా చెప్పారు ; కాని లా అండు ఆర్డరు విషయం మీరు చెప్ప లేదు" అనే మాటను మీరు చెప్పారు. At all costs, the law and order must be maintained and the Government fully agree with the view and will do their best to maintain law and order in the State, whatever may be the consequences.

Now, Sir, I am also glad that all sections of the House have unequivocally said that so far as Andhra Pradesh is concerned it must remain as an integrated whole and that nothing untoward should happen to the integration of this State. గవర్నమెంటు కూడా ఆలోచిస్తున్నది. అఖిల పక్షాలతో కూడా ఆలోచించుకొని, ఇంటిగ్రేషన్‌కు ఏమేమి చర్యలు తీసుకోవలసి వుంటుంది. రాష్ట్ర స్థాయిలోగాని, జిల్లా స్థాయిలోగాని, —అవన్నీ కూడ, అన్ని పక్షాలతో కూడా ఆలోచించుకొని, అటువంటి వాతావరణాన్ని తిరిగి మనం సృష్టించుకుని, దానికి తోడ్పడవలసిన అవసరం ఉన్నది. ఈ విషయంలో గౌరవ సభ్యు లనేకమంది చేసిన సూచనలతో ప్రభుత్వం ఏకీభవిస్తున్నది. అది ఏమాదిరిగా, ఎట్లా చేసుకుంటే బాగుంటుందనే డిటెయిల్స్ గురించి కూడా మనం మాట్లాడుకోవలసిన అవసరం వున్నది. దానిని గమనంలో పెట్టుకొని గత రెండు మూడు మాసాలలో జరిగినటువంటి విషయాలను గురించి శాసన సభకు నివేదించాలని నేను అనుకుంటున్నాను మీరు దీనిని గమనించాలని కోరుతున్నాను.

Sir, the incidents can be broadly classified as follows:

| | |
|---|---|
| Number of incidents in which R. Γ. C. buses wera damaged | 47 |
| Number of incidents in which Railway property was damaged | 30 |
| Number of incidents in which movem.nt of vehicles was obstructed | 43 |
| Number of incidents in which loot and arson took place | 131 |
| Other cases | 52 |
| Total | 303 |

Out of these 303 incidents, special mention may be made of the following major incidents:

On 9th January night, an R. T. C. bus was set on fire at Khammam by an unruly mob and damage to the extent of Rs. 2,000 was caused. In this connection, a case has been registered under Sec. 435 I.P.C. involving about 20 persons and is under investigation by Khammam town police station.

On the 11th January night, an unruly mob set fire to a van of the Agriculture Department stationed in the compound of the District Agriculture Office, Khammam, and caused damage of Rs. 1,500 In this connection, a case was registered under Sec. 435 I.P.C. in Khammam Police Station and is under investagation

On 13th January, near Jagannathapuram village, Khammam District, about 30 persons stopped the buss going from Eluru to Bhadrachalam and set it on fire which completely destroyed the vehicle The damage has been assessed at Rs. 70 000. In this connection, a case has been registered under Sec. 435 I· P. C. and is under investigation by the Palvancha police station.

The same night (13th January) a mob damaged the water pump at Palvancha causing a damage of Rs. 7,500. A case has been registered under Sec. 427 I P. C and 430 I. P. C. and is under investigation by the Palvancha Police station.

On 18th January, two groups of students clashed at Abids in Hyderabad city. The police intervened and made a lathicharge. 5 students were injured. Two cases have been registered under Sec. 147 148, 149, 332 I. P. C. and are under investigation.

After the all Party agreement, Sir, from 20th January onwards till 11th February, 23 major incidents took place, 13 in Telengana area and 10 in Andhra area. Special mention may be made of the following.

On 20th January, at Shamshabad, Hyderabad District, a mob of students obstructed traffic, pelted stones and attempted to set on fire the police van. To control the situation, the Police were forced to open fire in which 5 persons were injured and I think one died. In this connection, a case has been registered under Sec. 147 324, 332 I. P. C. and is under investigation by Shamshabad Police.

On 27th January night at Nalgonda, some miscreants poured petrol over one Sai Rangacharyulu, Deputy Surveyor. and set him on fire. He succumbed to the injuries the next day. The Collector Nalgonda, has awarded an ex gratia grant of Rs. 1,000 to the family of the deceased. The crime has been investigated by the Nalgonda Police. 5 persons have been arrested and a case has been registered under Sec. 147 and and 302 read with 120 B P. I. C. and is under investigation by the Nalgonda Police station under the supervision of the Crime Branch.

On 21st January in Hyderabad city, students from the Nizam. college defying ban order pelted stone on police personnel. The police made a lathi-charge to disperse the group. 13 students and one other person were injured. One case has been registered under several sections 147, 149. 307, 323, 324, 332, 426 etc· and is under investigation. 35 accused have been arrested.

On 24th January, a big mob approximately 3,000 persons attempted to set fire to the house of SI of police of Sadasivapet Medak District. The police were constrained to open fire to disperse the mob. 12 persons suffered injuries in the firing and 2 of them succumbed to the injuries, Subsequently. In this connection, 5 cases were registered under Secs. 147, 149, 427, 430 etc, and ar

under investigation by the Sadasivapet Police. 101 persons were involved of whom 48 were arrested. Chargesheets have been filed in all the cases on 27-2-69. Cases are pending trial.

On 24th January a student mob set fire to a RTC bus at Kagaznagar, Adilabad District, and damage to the extent of Rs. 45,000 was caused. A case has been reg stered under Sec. 435 IPC involving 16 persons all of whom have been arrested. Charge-sheet is being filed.

Between 20th and 30th January, private properties of the persons coming from the coastal areas were looted and set on fire in Warangal town. Important incidents are noted below:

Udipi Hotel.

Seetha Rama Anjaniah Grain Stores.

Vijaya Electrical Stores.

Rao's Auto Stores and Garage, were set on fire at Warangal.

Mob looted the properties of Sri Satyanarayana of Vijayalakshim Rice Mill at Warangal. Properties worth about Rs. 4,35,485 was lost due to arson and properties worth Rs. 6,09,750 was lost due to looting in Warangal District. 66 cases have been registered in Warangal Twon for arson and looting and in 19 cases charge sheets have been filed. 26 cases have been filed regarding the other incidents in the District. In all, 92 cases have been registered out of which 83 cases have been charge-sheeted. Total number of accused persons are 405 of whom 865 persons have been arrested. Property worth Rs. 2,00,410 have been recovered.

On 30th and 31st January, an unruly mob attacked and looted the house of the Andhra personnel and caused damage to property at Karimnagar and other places in the District as noted below:

A mob set fire to 6 tobacco barns at Muranabad damaging property worth Rs. 86,000 30th January. About 300 persons raided the house of one Koteswara Rao and looted his properties worth Rs. 11,500 on 30th January. On 30th January a mob burnt and looted the house of those coming from that area, of persons employed in Singareni Collieries at Godavari Kani causing damage of Rs. 90,000. The police had to resort to firing in which 5 persons were injured. Police officers also received injuries. Rs. 40,000 worth of properties have been recovered. 5: cases have been registered involving 70 persons of whom 46 have been arrested. 20 cases have been charge-sheeted out of 55 registered.

On 31st January a mob of 200 persons set fire to 8 tobacco barns at Gangapur, Manthani Taluq, causing damage worth Rs. 1 lakh. In all, 79 cases have been registered for arson, looting and other specific offences involving 156 persons of whom 95 have been arrested. Charge-sheets have been filed in 20 cases and the remaining are under investigation. The total loss has been estimated approximately at Rs. 3 lakhs in Karimnagar District of which Rs 40,000 worth have been recovered.

At Gajwel, Medak District, a mob attacked the house of the B.D.O. and trespassed into his house on 30th January. The police opened fire to disperse the mob and one student succumbed to the

injuries sustained. In this connection, 10 persons were arrested. 6 cases were riegistered under several sections involving 18 persons. 12 persons have been arrested. Cases were charged on 3-8-1969.

On 3rd February night, some miscreants poured kerosene oil over one Chandraiah, a clerk of the Industries Department and set fire to his clothes at Nalgonda. The police rushed immedeately to the spot and put out the fire. The victim was admitted to the hospital. Reports indicate that the injuries suffered by him are not serious. It has been reported that this incident had nothing to do with Telangana, and it is quite possible that he might have also attempted to commit suicide. In this connection, a case was registered under Sec. 307 IPC and is under investigation by the Nalgonda Town Police.

On 4th February at Ramakrishnapuram, Adilabad District, approximately 1,500 persons mostly labourers raided two hotels and shops belonging to the Andhra personnel and also damaged residential quarters of employees of the colony. Damage caused has been estimated at approximately Rs. 8,000. Ultimately the police had to open fire in which 2 persons were injured. Nobody died. In this connection, 22 persons were arrested. 7 cases were registered under several sections and investigation has been completed and charge-sheets are being filed.

On 26th January, a student mob stopped and set fire to a lorry of the Savani Transport Company at Nandigama causing damage of Rs. 4,000. In this connection, one case has been registered under Section. 147, 341 and 435 IPC.

On 27th January, a mob attacked Vijayapuri South Police Station on the right Bank of Nagarjunasagar demanding suspension of the Police Officer who resorted to lathi charge in the morning. As the mob was unruly, the Police had to open fire and 3 persons received injuries. One of them succumbed to the injuries on the way to hospital. A case has been registered under Sections. 147, 335 PIC and is under investigation by the Vijayapuri South Police Station.

On 29th Januaiy, a large number of persons went from Krishna District in 10 lorries armed with stricks etc. towards Kodad village in Nalgonda District with the ostensible intention of assaulting the intercepted them at Nallabondagudem, Village before the inhabitauts of the said Village. A Police party Convoy could reach Kodad, In the process the Police had to open fire injuring two persons. Both of them died later. A case has been registered under Sections 148, 382 and 324 read with 149 IPC in Kodad Police Station. 2 persons have been arrested and the case is under investigation.

On 31st January, the Students of Industrial Training Institute, Srisailam, and others destroyed the properties of Telangana people on the right bank on hearing that labourers belonging to Andhra area were expelled from the left bank. Loss suffered by the Telangana emp oyees is estimated to be Rs. 43,750. In this connection, 23 persons were arrested. 20 cases were registered under various ections of law. The same night 31st January, a large number of

Andhra Labourers went to the left bank of Srisailam project in 7 lorries armed with sticks etc. with the ostensible intention of attacking the Telangana employees of the left bank. Mahbubnagar police intercepted them at Egelepenta and were constrained to open fire due to which 2 persons died. In this connection, 7 persons were arrested. A Case has been registered under Sections 148, 151, 152 and 153 IPC involving 19 persons. The case is under investigation.

Sir, even after the major incidents described above, a few instances of intimidation of Andhra employees in some of the Telengana districts and so many stray incidents like pelting of stones especially in the city have been reported During the period under review, the Collectors of Telangana Districts and Andhra Districts were instructed to afford full protection to the Andhra and Telangana employees, respectively. 1,292 employees and others and their families migrated to Andhra area from Telangana Districts. The Collectors of Andhra District have, however, reported that during this period 2,510 Andhra families have arrived from Telangana area and some of the families of the employees who came from outside the State have left for their native places. According to the latest reports received. about 876 Andhra families have returned to the Telangana Districts and have resumed their avocations.

During the the same period, a few instances of intimidation of Telengana employees were reported especially in Krishna District. However, due to the firm measures taken by the Collectors, no serious incident took place except for the migration of 350 Government employees including labourers belonging to Telangana region working on the right bank of Srisailam project to the left bank of the project.

So far, 8 persons have been killed and 94 persons have received injuries due to the opening of fire by the police. Besides, one Rangacharyulu was burant alive by some miscreants. 128 policemen and officers have also been injured. The damage caused to property is as follows :

| | | |
|---|---|---|
| Central Government property | Rs. | 41,410 |
| State Government property | Rs. | 2,14,550 |
| Private property | Rs. | 15,13,537 |
| Total | Rs. | 17,69,497 |

As reported earlier, some loot properties have been recovered. As the agitation took a violent turn in both the regions. arm units were called in to aid the civil authorities on 29th January, 1969 night and the army units took position at Karimnagar (one comyany) Nalgonda-Kodad-Suryapet (one company), Warangal-Jangaon-Kazipet (one company) Palvancha-Kothagudem-Khammam (one Company), Vijayawada and Guntur (One Company) Vizag (One Company), Nagarjunasagar (One Company) and Hyderabad City (two Companies), from 30th January 1969. The army units were deployed at the above places only to assist the Civil authorities in maintaining law and order under the guidance of the Magistrates. No untoward incidents took place in the places where the army units have been deployed. These army units have been progressively

withdrawn between 11th and 23rd February. 1969. In consulatation with the Director of Public Instruction, a list of Schools and colleges have been drawn up and police protection in the premises has been arranged in the city. The Headmasters and Principals can indent on the service of the Police parties posted on the premises and also contact the Control Room in case of need. Cases of intimidation of students who want to atten educational institutions are being immediately looked into and necessary steps are being taken to ensure that those who wish to attend are given the opportunity to do so. Similar action has been taken in all other Telangana Districts. In almost every sizale town of Telangana District, there is a platoon of special armed police or Central Reserve Police in addition to the normal police and armed strength of the District concerned.

Sir, about 2, 300 persons have been arrested so far both under the preventive detention sections and under specific offences. 541 cases have been registered in connection with the various incidents under specific offences and charge sheets have been fild in 187 cases. 262 cases are still under investigation. The Government have no legal obligation to grant any compensation or even financial assistance for the damages suffered by the victims in the disturbances or to the families of the deceased or the injured persons in the police firings. However, the Government have requested the Collectors to examine each case of loss sustained by the private persons and submit proposals for sanction of relief by way of loans etc. if necessary. Similarly, Heads of Departments have been requested to examine the cases of loss sustained by Government employees sympathetically and submit proposals for sanction of relief by way of loans, etc. As regards the persons killed and injured in the police firings, the Collectors have also been requested to examine the financial conditions of the bereaved families of the deceased or the injlured persons and submit proposals for granting financial assistance. if necessary. The Collector, Medak, had already granted Rs. 500 each to the parents of the two deceased who were killed in the police firings at Sadasivapet. The parents of one deceased in the police firing at Gajwel has refused financial assistance but requested for allotment of land. The Collector has reported that he is examining the request to make the assignment under normal assignment rules. As already stated, the Collector, Nalgouda, has sanctioned Rs. 1,000 ex-gratia to the family of the late Sri Rangacharyulu, Deputy Surveyor, who was burnt alive at Nalgonda, on 27th January, 1969. He has also sanctioned an amount of Rs 250 ex-gratia to Sri Chandraiah, Clerk of the Industries Department, whom some miscreants have attempted to burn alive at Nalgonda on 3rd February.

There was partial observance of "Telangana Bundh" on 3rd March, 1969 in the city and some Telangana Districts like Karimnagar Adilabad, Nizamabad Nalgonda, Medak etc. etc. The Bundh did not have any impact in the Andhra area. The Telangana Convention organised by the students to attain Separate Telangana State was held on 8th and 9th March and they concluded their sessions.

Now, despite the unprecedented law and order problems created during this period, the Government had taken very firm measures to restore law and order and to instil confidence. Every incident

which resulted in the commission of an offence has been and is being investigated and the culprits brought to book.

Therefore, Sir, these are some of the major incidents which I thought I should report to the Assembly. ఒకటి విచారకరమైన విషయం. లేత మనసులు, చిన్నవారు అన్ని సంగతులూ తెలియనివారు, అవగాహన చేసుకోలేనివారు అయిన విద్యార్థులను ఉపయోగించుకోవడం మనం చూస్తున్నాము. రాజకీయాలు కావాలన్నా, ఉద్యోగాలు కావాలన్నా, ప్రమోషన్సు కావాలన్నా ఎవరు ఏ పర్పసెస్ సర్వ్ చేసుకోడానికి అయినా స్టూడెంట్సును ఉపయోగించుకోడానికి ప్రయత్నం చేయడం దేశానికి, మన రాష్ట్రానికీకూడా చాలా ప్రమాదకరమైన విషయమని మనవి చేస్తున్నాను. ఎవ్వరైనా యీ చిన్నవాళ్లను, ఏమీ తెలియనివాళ్లను, కొంతమంది తెలిసీ తెలియనివాళ్లను స్వప్రయోజనాలకు ఉపయోగించుకున్నట్లయితే తాత్కాలికంగా లాభాలు వస్తాయని వారు భ్రమపడవచ్చుగాని వారు రాష్ట్రానికి, దేశానికి ఎంత ప్రమాదమైన పరిస్థితులు తెస్తున్నారో పెద్దలైనవారంతా గమనించాలని మనవి చేస్తున్నాను. 'ఇది దేశం మొత్తంపైన ఆలోచించవలసిన విషయం. మన రాష్ట్రంలోకూడ ఆలోచించవలసిన విషయం. ఈ యాజిటేషను సందర్భంగా కాకపోయినా, మామూలు పరిస్థితులువున్న రోజులలో కూడ ఒక పంతులుకు ట్రాన్స్‌ఫరు అయితేనో, ప్రమోషను రాకపోతేనో, ఏ యిబ్బంది కలిగితేనో విద్యార్థులను ఉపయోగించుకోవడం సర్వసామాన్యంగా చూస్తున్న విషయమే. కాబట్టి నేనిప్పుడు సర్వీసెస్‌కు మనవిచేస్తున్నాను. వారు దయచేసి వారి ఉద్యోగ విషయాలుకాని, వారికి సంబంధించిన విషయాలుకాని — వాటిలో ఏదైనా అన్యాయం జరిగితే కరెక్టు చేయించుకోవడంకోసం. రెక్టిఫై చేయించుకోవడం కోసం శ్రద్ధ తీసుకోవలసిందేగాని అనవసరంగా రాజకీయాలలోకి చొచ్చుకొని రాజకీయాలలో వుండే నాయకుల మనస్సులనుకూడా విడదీయడానికి ప్రయత్నిస్తే వారికి తాత్కాలికంగా లాభం వస్తుందేమోకాని లాంగ్ రేంజ్‌లో సర్వీసెస్ చాలా కుంటుపడతాయని మనవిచేస్తున్నాను. ఇది చాలా ప్రమాదకరమైన విషయం. న్యాయంగా ఏ ప్రాంతానికి ఎవరు ఉన్నప్పటికీకూడ తప్పకుండా వారి విధులు నిర్వహించాలి. సంఘం అభివృద్ధిపట్ల శ్రద్ధ వహించి నిర్వహించాలి. అన్యాయం జరిగితే తప్పకుండా దృష్టికి తీసుకురావలసిందే. ప్రభుత్వంచేత రెక్టిఫై చేయించుకోవలసిందే. అందులో ఆతృతపడటంలో తప్పులేదు. అంతేకాని ఇంకొకవిధంగా యీ సర్వీసెస్ — ఆంధ్ర ఏరియా కావచ్చు, తెలంగాణా ఏరియా కావచ్చు — తాత్కాలిక లాభంకోసం భ్రమపడినట్లయితే ఆది భ్రమగానే నిలిచి పోతుంది, తరువాత వచ్చే ఇబ్బందులు చాలా వుంటాయి, ఇది వారు అవగాహన చేసుకోవాలని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధికి ఖర్చు చేయడంలో లోటు జరుగుతూవుంటే సర్వశక్తులూ వినియోగించి సక్రమంగా ఖర్చుపెట్టి సత్ఫలితాలు ప్రజానీకానికి ఏర్పడే ప్రయత్నం, శ్రద్ధ చేస్తే దేశానికి ఎంతైనా సేవ చేసినవారమవుతామని నేను గట్టిగా, వినయపూర్వకంగా చెబుతున్నాను. గత 12-13 సం. లలో ఏ సమస్య వచ్చినప్పటికీ ఎన్ని రాష్ట్రాలలో ఆందోళనలు వచ్చినప్పటికీ — ఇక్కడకూడ కొన్ని యాజిటేషను ఫారం తీసుకున్నప్పటికికూడ—

నేను గర్వంగా చెబుతున్నాను——ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులపట్ల కాని, స్థానిక సంస్థలలో వున్న ఉద్యోగులపట్లకాని శ్రద్ధవహించి, సానుభూతితో చూచి, అనేక సందర్భాలలో, అనేక రూపాలలో సహాయపడటంమాత్రం నిర్వివాదమైన విషయం, ఎవ్వరూ కాదనడానికి అవకాశం లేదు. గవర్నమెంటు ఎంప్లాయీలు, లోకల్ బాడీల ఎంప్లాయీలు, పబ్లిక్ రంగంలో పని చేసేవారు —వీరి మంచిచెడ్డలు, కష్టనిష్ఠురాలు యీ ప్రభుత్వం చూడాలి. యీ శాసనసభ చూడవలసిన అవసరం ఉన్నది. రెస్పాన్సిబిలిటీ లేదని నేను తప్పుకోడానికి ప్రయత్నం చేయలేదు. వారి కార్యక్రమాలు అంతవరకే పరిమితం చేసుకోవాలి తప్ప యింకొకవిధంగా ప్రయత్నం చేస్తే చాలా ద్రోహం చేసినట్లవుతుంది. నేను పేరెంట్సుకు ఒక స్పెషల్ అపీల్ చేస్తున్నాను. దేశంలో పేరెంట్స్ తమ వార్డ్స పట్ల, వారి చదువుసంధ్యలపట్ల, వారి చదువులపట్ల, వారు అవలంబించే పద్ధతుల పట్ల శ్రద్ధ వహించకపోతే రాష్ట్రానికి. దేశానికి నష్టమే కాకుండా వారి సొంత కుటుంబాలకుకూడా విపరీతమైన నష్టం వస్తుందని నేను గట్టిగా మనవిచేస్తున్నాను. నేను అనేకసార్లు యీ సమావేశంలో మనవిచేశాను. వచ్చే రోజులలో దేశంలో గాని, ప్రపంచంలోగాని సర్వైవల్ ఆఫ్ ది ఫిటెస్ట్ నిలబడుతుంది. అటువంటప్పుడు అర్హతలు సంపాదించుకోవాలి, నేర్పరితనం సంపాదించుకోవాలి, ప్రయివేట్ సెక్టారులో పని చేసినా, గవర్నమెంటు సెక్టారులో పని చేసినా అర్హతలు, శక్తి సంపాదించుకుంటేనే అతని అభివృద్ధికి, ప్రమోషనుకూ అవకాశం వుంటుంది. కాని బెదరించి తాత్కాలికంగా లాభాలు పొందాలంటే వారికి ముందు రోజులలో జీవితంలో విపరీతమైన నష్టం చేకూరుతుందనే మాటకూడా వారికి జ్ఞాపకం చేయాలి. చిన్న పిల్లలకు తెలియకపోవచ్చు, మనం చెప్పాలి. అప్పుడప్పుడు చిన్న పిల్లలను, విద్యార్థులను చాలమంది గౌరవసభ్యులకు కోపం వచ్చినప్పటికీకూడ, అదుపులో పెట్టుకోవాలి. మన పిల్లలు, చిన్నపిల్లలు అనే భావంతో, చాలా సింపథెటిక్‌గా చూడాలనే భావంతో ప్రభుత్వాలు వుంటున్నాయి. శాసనసభ్యులు కూడ అదే అభిప్రాయం చూపిస్తున్నారు. ఆ భావం విద్యార్థులు అర్థం చేసుకొని వారి భవిష్యత్తు సక్రమంగా ఏర్పాటు చేసుకోడానికి ప్రయత్నం చేయాలి తప్ప ఇందులో జోక్యం పుచ్చుకుంటే వారికీ, దేశానికికూడ నష్టం. గత కొద్ది సంవత్సరాలుగా ప్రపంచంలోని అనేక దేశాలలో, మన దేశంతో, అనేక రాష్ట్రాలలోకూడ కొన్ని సంఘటనలు జరగడం మనం చూస్తున్నాము. మనం పార్లమెంటరీ డెమొక్రసీలో వున్నాము. పార్లమెంటరీ డెమొక్రసీలో వున్నప్పుడు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడంగాని మరొకటిగాని కేవలం ప్రభుత్వ బాధ్యత అనుకుంటేమట్టుకు చాలా పొరపాటని గట్టిగా మనవి చేస్తున్నాను. న్యాయాన్ని కాపాడడానికి సంఘం ప్రయత్నం చేయనప్పుడు ఆ సంఘం బలహీనపడిపోతుందని మనవిచేస్తున్నాను. ఒక పార్లమెంటరీ డెమొక్రసీని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలకు ఎంతవున్నదో సంఘంలో వున్న పెద్దలందరికి, నాయకులందరికీ, సంఘంలోవున్న పార్టీలవారందరికికూడ అంత బాధ్యత వుంటుందని మనవిచేస్తున్నాను. దేశంలో ఒక పదిమందో, పదిహేనుమందో, 25 మందో, 30 మందో ఆర్గనైజ్‌గా ఒక యూతును తీసుకుంటే

వేలాది విద్యార్థులు అదేనమ్మితే ఇది చాలా ప్రమాదకరమైన సంగతి. ఇది దౌర్జన్యం అవుతుంది. దీనిని మనం గ్రహించాలి. దీనిని మనం ఏ విధంగా సరిదిద్దుకోవాలో ఆలోచించాలి తప్ప యీ పరిస్థితులలో యిదే ప్రజాభిప్రాయం అనుకుంటేమాత్రం ఏ రాష్ట్రంలో అయినా, ఏ దేశంలో అయినా ఒక హాండ్ ఫుల్ ఆఫ్ పీపుల్ దేశాన్ని అటూ, ఇటూ ఊపడానికి అవకాశం వుంటుంది. ఇది దేశానికి చాలా ప్రమాదకరం. The public must express themselves, as they must, if there is anything wrong with the Government. I, threfore, say, Sir, these are the things which ths Society should take care of. వరంగల్లు పట్టణంలో దుస్సంఘటనలు జరిగినదానిని గురించి అనేకమంది శాసనసభ్యులు ఇక్కడకూడా చెప్పడం జరిగింది. అక్కడ కలెక్టరు, డి.ఐ.జి. వున్నారు. అధికారులు వుండికూడా అక్కడివారి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించలేదు. నిర్వహించివుంటే యీ దుస్సంఘటనలు ఇంత తీవ్రపరిస్థితులలో జరిగేవిగాదని చాలమంది చెప్పారు. ఫిబ్రవరి 10 వ తేదీన హోం స్పెషల్ సెక్రటరీని వెళ్ళి విచారించి ఎంక్వైరీ చేసిగా న్యాయమెంతవుంది. అన్యాయమెంత అనేది కనుక్కోమన్నాను, వారుకూడా నాకు ఎంక్వైరీ చేసి రిపోర్టు యిచ్చారు. నిస్సందేహంగా నేను మనవి చేయగలను. అక్కడవారి ఇనెఫిషియన్సీ కొంత వరకు బయట పడిందనేసంగతి నేను గట్టిగా మనవి చేస్తున్నాను. ఏమి యింక్వయిరీ జరపాలో, ఏమి యాక్షను తీసుకోవాలో ప్రభుత్వం ఆలోచించి తగు చర్య తీసుకుంటుంది పెద్ద ఉన్నత అధికారులు పట్టణంలో వుండి-కలెక్టరు, డి.ఐ.జి వుండి అక్కడ కొంతమంది ప్రజలకు డెలైట్ లోనో, చీకటి పడేటప్పుడు రక్షణ యివ్వలేకపోతే మరి ప్రభుత్వంపైన విశ్వాసం సన్నగిల్లుతుందనే సంగతి మరచిపోయారా లేక పిరికి పడ్డారా అనేది కాకుండా వుంది. ఆ విషయమై ఎంత కఠినచర్య తీసుకోడానికైనా ప్రభుత్వం తయారుగా వుంది. ఆ అధికారులెవరైనా కావచ్చు అని మనవి చేస్తున్నాను. కామన్ గ్రేడేషను లిస్టు సంగతి ఇదివరకే మనవిచేశాను. ప్రభుత్వం నిందకు. నిందారోపణలకు అవకాశం లేకుండా ఒక సెంట్రల్ టీమును — యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషను చైర్మను గాని. రిటైర్ జడ్జి ఆఫ్ ది హైకోర్టు గాని, ఒక సీనియర్ మెంబరుగాని వేసి- 20 వ తేదీలోపున. రిప్రజెంటేషన్సు వస్తాయి, అవి సార్టవుటు చేసి పైకి పంపిస్తున్నారు. ఆ టీమువారంతా యిక్కడకు వచ్చి 5-6 రోజులు కూర్చుంటారు. ఇదివరకు యిచ్చినవాట విషయంలోకూడ ఇక్కడ అమలు జరగకపోతే అవికూడా ఇండియాగవర్నమెంటు సీనియరుఆఫీసరు చూచి ఆలోచించి తప్పులువుంటే దిద్దవలసిందని చెప్పినసంగతి యిదివరకేశాసనసభలో మనవిచేశాను. కామన్ గ్రేడేషను లిస్టులను గురించి ఇదివరకే మనవి చేశాను. చాలా డిపార్టుమెంటులలో అప్రూవ్డ్ లిస్టులను పబ్లిష్ చేయడం జరిగింది. ఇంకా కొన్ని డిపార్టుమెంట్సు పబ్లిష్ చేయవలసి ఉన్నది. డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దారులు, ఇంజనీరింగు సర్వీసెస్, ఎలక్ట్రిసిటీ, పి.డబ్ల్యు.డి. ఫారెస్టు సర్వీసెస్, ఎండోమెంటు ఉన్నాయని తెలుస్తోంది. మనకు మొత్తం 3663 గెజెటెడ్ ఆఫీసర్లు ఉన్నారు. ఇంటెగ్రేషను జరుగవలసిన వారన్న మాట. అందులో 2090 మందికి ఇదివరకే

ఇంటెగ్రేషన్ జరిగింది. 1965 లో హెచ్చు భాగం, 1967 లో కొన్ని జరిగాయి. మిగతావి 1465 కేసెస్ ఉన్నాయి. ఇందులో ఎక్కువగా—700, 800 వరకు పిడబ్ల్యు కు సంబంధించినవి కావచ్చును అవికూడా జరుగుతాయి. నాన్-గేజెటెట్ ఆఫీసర్లు 16081 మందికి ఇంటిగ్రేషను కావలసి ఉన్నది. Integration was completed in respect of 12,296 persons leaving a balance of 3,785. since 1-3-6" integration has been completed for a further number of 3,21 persons leaving a balance of 575. ఇప్పుడు మహారాష్ట్ర లో ఎట్లా ఉన్నదో, మైసూరు లో ఎట్లా ఉన్నదో చెప్పవలసిన అవసరం లేదు ఇంటిగ్రేషను కాలేదనే వాదన వచ్చింది కాబట్టి నేను మైసూరు కథ చెబితే మనంకు అధ్వాన్నంగా ఉందని అంటే సాటిస్ఫాక్షను కాదు. ఊరికే కన్సొలేషను అని చెబుతున్నాను; ఇది కూడా బహుశా మంత్ ఎండ్ లోపలనే రావచ్చు. అసోసియేషన్సు వారు, పర్సన్స్ ఎఫెక్టెడ్ రిప్రెజెంటేషన్సు పంపితే వాటిపై ఒక తేదీ నిర్ణయం ఇవ్వగలరనే ఆశ ఉన్నదని మనవిచేస్తున్నాను. ఎక్కువగా చెప్పకోడానికి సంకోచిస్తున్నాను ఫాల్స రూమర్సు, కంకాక్టెడ్ పట్రికులర్గా ఎందుకు చేస్తున్నారో అర్థంకాకుండా ఉంది. It may be to gain their private ends ఈ సర్వీసులో అట్లా ఉన్నది అంటూ. పెద్ద ఉద్యోగులను నియమించేటప్పుడు ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అని ఎవరూ చూడరు. చిన్న విషయం మనవి చేస్తాను. ఐ ఏ. ఎస్. ఆఫీసర్లు ఉన్నారు. ఆలిండియా సర్వీసెస్ సంగతి తమకు తెలుసును. ఓపెన్ కాంపిటీషన్లో వచ్చినవారు, from the Telangana region –I am compelled to say, otherwise I would'nt have said this –46 are from the Telangana Region, 61 officers are from the Andhra region, 77 officers are from other States Selection list of officers, 11 are from Telangana, 12 from Andhra Region, none from other S ates; Special Secretaries including Joint Secretaries in the Departments of Secretariat including Legislature 10 from Andhra, 6 from Telangana, 7 from other regions; Dy. Secretaries in the Departments of Secretariat—Telan ana 14, Andhra 13, other States 6. Statement showing the number of officers holding Heads of Departments—Officers of Telangana area 43, Officers from Andhra area 28, officers of other States 5 నేను మనవి చేసేది ఎందుకంటే ఊరికే రకరకాలుగా చెబుతూంటే చాలా బాధగా ఉంటుంది. మరొకచోట నాలుగు తక్కువ ఉండవచ్చు. అందుకే చెబుతున్నాను. సర్వీసెస్లో ఒకచోట నాలుగు ఎక్కువ ఉండవచ్చును. అది ఒక బాధగాను డిస్క్రిమినేషనుగాను చూచుకుంటే ఇబ్బందులకు దారి తీస్తుంది. ఏదైనా ఒక కార్యక్రమానికి నియమించవలసి వచ్చినప్పుడు అవైలబుల్గా ఉండే వారిని చూచుకుని నియమించుకోవడం ఉంటుంది ఒక రీజియన్ అని మరొక రీజియన్ అని పెట్టుకోడం అడ్మినిస్ట్రేషనులో చాలా బాధలకు. కష్టాలకు కారణం అవుతుంది సుప్రీం కోర్టులో ఉంది. దేవుని దయవల్ల ఎల్లుండినుంచి వింటారు. పది రోజులలో వారి తీర్పు కూడా రావచ్చు అనుకుంటాను. కామన్ గ్రేడేషను వ్యవహారం కానివ్వండి, ఇతర ఎంప్లాయీస్ విషయమై కానివ్వండి బహుశా రాబోయే రెండు వారాలలో ప్రశాంతంగా సర్దుకోడానికి అవకాశం దొరుకుతుందని గట్టిగా

మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఒక ఏజెన్సీ క్రియేట్ చేసే యోచన ఉంది. సర్వీసెస్ విషయంలో ఆ ఏజెన్సీ ఎప్పటికప్పుడు చూచుకుని ఎట్లా ఇంప్లిమెంట్ అవుతోంది, ఎట్లా కావడం లేదో, ఉల్లంఘిస్తే ఎట్లా కరెక్ట్ చేసుకోవాలో పరిశీలించాలి I am seriously thinking of it. After a few days after these things settle down I shall constitute machinery to implement and see how the difficulti s should be solved. ప్లాన్ డెవలప్ మెంటు విషయంలో కొంత వరకు చెప్పాలనే అనుకుంటున్నాను కాని వ్యవధి తక్కువగా ఉంది. ఈ సందర్భంలో కొంతమంది స్నేహితులు రాయలసీమ విషయం కూడా చర్చ తెచ్చారు. కాబట్టి కొంతవరకు మనవి చేస్తున్నాను. Gross value of agricultural production at constant prices, in 1960-61 Coastal Andhra it was Rs. 312 65 crores, in 1966-67 it was Rs. 360.44 crores, Rayalaseema in 60-61 it was Rs. 139.94 crores, in 66-67 it was Rs. 154.13 crores in Telangana area in 60 61 it was Rs. 183.96 crores and in 66-67 it was Rs. 166.36 crores కొన్ని మాత్రమే మనవి చేస్తున్నాను. మిగతావి ఉన్నాయి అనుకోండి. ఇవన్నీ గౌరవ సభ్యులకు ప్రింట్ చేసి అందించగలను. I do not want to disturb the House. Gross arer irrigated in regions: how much irrigated la d in all regions: ప్రొడక్షన్ ఆఫ్ రైస్ ఎంత పెరిగింది? Distribution of nitrogen fertilizers through Government Agencies by regions: Coastal Andhra 57-58 — 87,600, it has risen to 462,900; in 1966 it was 1.,400, it has risen to 131,500; in Telangana Region in 57-58 it was 13,500, it has risen to 2,22,300.

So far as oil pump sets are concerned, in Coastal Andhra in 56 it was 4,727, in 1966 it was 11,706; in Rayalaseema in 56 it was 5,)03, in 1966 it was 16,995 . .

శ్రీ జి. లచ్చన్న :—ఆ ఫిగర్సు బ్రేకప్ చేసి జిల్లా వైజ్‌గా ఇప్పించండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఎంతవరకు జిల్లా వైజ్‌గా ఉంటే అంతవరకు ఇప్పిస్తాం రీజియన్ వైజ్‌గా ఇప్పిస్తాం.

శ్రీ జి. లచ్చన్న :—జిల్లా వైజ్‌గా ఉంటే మంచిది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—శ్రీకాకుళం జిల్లాకు ఏమీ తక్కువరాదు.

శ్రీ జి. లచ్చన్న :—పుచ్చకాయల దొంగ అంటే బుజాలు తడుముకుంటారెందుకు? దానివల్ల మీరు చేసిన న్యాయం మరింత రుజువు అవుతుంది

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—తెలంగాణాలో 1956లో 7041, in 1966 it was 18,040. Pumpsets electrified: in 1957-58 in Andhra it was 2,911, in 69 by the end of March it was 44,068; in Rayalaseema it was 17,088 in 57, in 67 it was 43,010; in Telangana in 57 it was 231, today it is 43 301 ఇల్లా మనం లాంగ్ టెర్మ్ క్రెడిట్ చూసుకున్నప్పుడు Andhra area 1956. Rs. 69.35 lakhs; in 65-66 it is Rs. 8,24,01,000/-. In Telangana area in 1956 it was 5.32 lakhs; now in 65-66 it is 4,55,1 ,000/- Regarding short term credit, in Andhra area during 56-57, the number of societies is 6,600/-. Loans issued in lakhs in 56 57 are Rs. 8,03,69 000/-; in 65-66 it is Rs. 12,22,15,000/-. In Telangana, in 56-57 it was Rs. 61,48,000/- and now it is Rupees

6 20,58,000/-. I will submit all these figures of the Planning Department to all the members. ఇదివరకే నేను అనేకసార్లు మనవిచేసినట్లు తెలంగాణా ఏరియా అశ్రద్ధ చేయబడినదనిగాని డెవలప్మెంటు జరగలేదనిగాని మాట అనడానికి వీలులేదు. గౌరవసభ్యులు ఒప్పుకుంటున్న విషయమే, ఉన్నటువంటిమాట ఏదయితే తక్కువ ఉందో ఏది రెక్టిఫై చేయవలసి ఉందో ఏదయితే పెట్టుబడి పెట్టవలసినది పెట్టలేదో అంతవరకు గవర్నమెంటు ఒప్పుకొనవలసినదే అడ్మిటు చేయవలసినదే అడ్మిటుచేసినంత మాత్రాన పొరపాటు చేశామని నేను ఈ రోజు అనుకోవడంలేదు. రామనాథంగారు చెప్పినట్లు 12-13 సంవత్సరాలనుంచి యింప్రూవ్ మెంటు జరగలేదు అని యిన్వెస్ట్ మెంటు జరగలేదనే వాదానికికూడా తావు లేని విషయం. జరిగిన దానిలో జరిగిన సందర్భంగా ఏవయితే కొన్ని డిఫెక్ట్స్ ఉన్నాయో వాటిని రెక్టిఫై చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది, మన అందరికి ఉంది. రామనాథంగారు ఖచ్చితంగా చెప్పినట్లు ఉభయ పక్షాలలోగాని తెలంగాణా ప్రాంతంలో స్నేహితులుగాని శాసన సభ్యులుగాని ప్రజానీకంలో ఒక విశ్వాసం ఏదయితే అపనమ్మకం సస్పిషన్ ఉందో దానిని నిర్మూలన చేయవలసిన బాధ్యతా మన అందరికి ఉంది. అందరము కలిసికట్టుగా ప్రభుత్వమే కాదు, శాసనసభ్యులు కూడా చూడవలసిన అవసరం ఉంది. 19వ తేదీ అకార్డు ఒకటి పెట్టుకున్నాం. ప్రతి 6 నెలలు ఎంతవరకు ఈ ప్లానింగు యిప్లిమెంటేషను కావచ్చు, ఇంకొకటి కావచ్చు. ఎంతవరకు జరుగుతున్నది ఎంతవరకు జరగలేదు, జరగకపోతే అప్పటి కప్పుడు తక్షణమే చర్యలు తీసుకోవలసిన ఒక ఏజెన్సీ ఏర్పాటు చేసుకోవాలి అని 19వ తారీఖున తీర్మానం చేసుకోవడం జరిగింది. ఆ విధముగా ఏదయితే ప్రభుత్వం చెప్పిందో మనకు అనుభవం ఏదయితే వచ్చిందో ఒక నిర్లక్ష్యంవల్ల అనుకోండి, అనేక స్థాయిలలో ఉద్యోగస్థులు అనేక కారణాలవల్ల చేసి ఉండవచ్చు, మన దృష్టికి వచ్చినప్పుడు రెక్టిఫైచేసి అన్యాయం అనే భావానికి తావు లేకుండా చేసుకొనవలసిన ప్రధాన బాధ్యత గవర్నమెంటు పై విధిగా ఉంది. దానిని నిర్వహించే తీరుతుంది. శాసనసభ్యులు దానికి సహాయపడాలని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఇదివరలో మనవి చేసినట్లు టూ ఏజెన్సీస్ సర్వీసెస్ సంబంధించినంతవరకు ఒక ఏజెన్సీ పెట్టుకోవాలని అనుకుంటున్నాం. ప్లానింగు డెవలప్మెంటు గురించి రీజినల్ కమిటీ ఉంది. రీజినల్ కమిటీవారి సూచనలు, సలహాలు తీసుకోవచ్చు. ఇంకో ఏజెన్సీ పెట్టుకుంటే ఎప్పటికప్పుడు దానిని విచారణ చేసుకుంటూ అది క్షుణ్ణంగా పరిశీలించు కొనడానికి అవకాశం దొరుకుతుందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, నేను యిదివరకే మనవిచేశాను. ఆడిటర్ జనరల్ పంపిన అక్కౌంటెంట్ జనరల్ శ్రీ లలిత్ కుమార్ పంపించిన రిపోర్టు గౌరవ సభ్యులకు అందజేసినాము. రీజినల్ కమిటీ కన్సిడర్ చేయవలసినదని మొన్ననే చెప్పినాము. వారు చేస్తున్నారు. 19వ తేదీ అకార్డ్ లో ఏమనుకున్నామో ఆ మాదిరిగా ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఇదిగో యిన్నికోట్లు ఈ సంవత్సరం యింత వచ్చే సంవత్సరం యింత అని ప్లాన్ ఆఫ్ యాక్షన్ వేసుకొని దానిప్రకారం నిర్వహించవలసిన బాధ్యత ఉంటుంది. దానిలోనే యిదివరకు 65 కోట్లు స్పెషల్ తెలంగాణా డెవలప్మెంట్ వర్క్స

కోసం ఎనౌన్స్ చేయడం జరిగింది. బాగా ఉంటే ముందురోజులలో యింకా దానిని కొంతవరకు స్టెప్ అప్ చేయాలంటే చేసుకునే అవకాశం ఉంటుంది. కొంతమంది స్నేహితులు చెప్పినారు. పోచంపాడు ప్రాజెక్టుకి మరి 10 కోట్లు యివ్వమన్నారు. ఇవ్వాలనే కోరిక ఉంది. ఈ మార్చివరకు 3 కోట్ల పైచిల్లర ఖర్చుపెట్టినాము. వచ్చే సంవత్సరం 6 కోట్లు ఖర్చుపెట్టాలని అనుకున్నాం. అనుకున్నప్పుడు సిబ్బందికూడా ఏర్పరచినాము. అప్పుడే దానికి కావలసిన డివి జన్సు గాని సెక్షన్సు గాని కావలసిన .. ....

శ్రీ కె. రామనాథం :—నిన్న యిరిగేషను మంత్రిగారు సమాధానం చెప్పలేకపోయినారు పోచంపాడుకి 7.78 కోట్లని దీనిలో చూపించినారు. తమరు 6 కోట్లని అంటున్నారు. తేడా ఎందువల్లనో చెప్పగలరా ?

Sri K. Brahmananda Reddy :—The net expenditure that will be spent on Pochampad during 69-70 is Rs. 6 crores. కావలసిన డివి జన్సు ఏర్పాటు చేస్తున్నాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ప్లాను అని ఒక పుస్తకం యిచ్చారు. దానిలో 7.67 కోట్లు అని ఉంది. డిడక్షన్సు ఏమీలేవు. ఇంకొక దానిలో డిడక న్సు ఉన్నాయి. దానిలో ఏడున్నర కోట్లు అని యిచ్చారు. ఏమిటీ తేడా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అదేదో గ్రాస్ ఫిగరు నెట్ ఫిగరు అంటున్నారు. On Pochampad the amount to be spent in 69-70 is Rs. 6 crores as now determined.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—పోచంపాడు ప్రాజెక్టుకి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు 120 కోట్లు పెడితే 12 సంవత్సరాలు అయిపోయింది ఖర్చుపెట్టినది 11 కోట్లు. ఇకముందు 6 కోట్లు పెడతామంటున్నారు. ఎక్కడ పెడతారు ? ఎంతవరకు వస్తుంది ? అక్కడ ఏమయినా డెవలప్మెంటు జరిగిందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారు ఎప్పుడయినా పోయి చూశారా ? ఇంకా తెలిసిన పెద్దలు చాలమంది ఉన్నారు. అధ్యక్షా, అందుకని యిదివరకే చెప్పినటువంటి గోపాలకృష్ణయ్యగారు చెప్పినదిగాని దానిలో ప్రత్యేకంగా చెప్పవలసినది లేదు. It is a national project. ఆ మాదిరిగా తుంగభద్ర హైలెవెల్ చానల్‌కి లాస్టియర్ 120 లక్షలు మాత్రమే యిచ్చారు. దానిలో తుంగభద్ర బోర్డుకి ఖర్చు 80 లక్షలు, మామూలుగ మన రాష్ట్రంలో ఖర్చు 40 లక్షలో 50 లక్షలో యిచ్చినారు. తుంగభద్ర హైలెవెలుకి ఈ సంవత్సరం 2 కోట్లు యివ్వడం జరిగింది అని మనవిచేస్తున్నాను. ఇండస్ట్రియలైజేషను గురించి చాలమంది గౌరవసభ్యులు చెప్పినారు. ఇప్పుడు నేను అదంతా చదవడానికి అవకాశం లేదు. సాయంత్రంలోపు దానికి కాంప్రెహెన్సివ్‌గా ఒక నోటు యిస్తున్నాను. అది మీరు దయచేసి చూడవచ్చు. సప్లమెంటరీ ఎస్టిమేట్సులో గాని అప్రొప్రియేషన్ బిల్లుపైనగాని సూచన చేయదలచుకుంటే తప్పకుండా చేయవచ్చును అని మనవిచేస్తున్నాను. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ గురించి

డ్రింకింగ్ వాటరు గురించి తమరు 17 వ తారీఖున సాయంత్రం 3 గంటలకు చర్చ పెట్టినారు. దాని గురించి చెప్పవలసినదిలేదు. దాని గురించి సమాధానం చెప్పేటప్పుడు రెవిన్యూమంత్రిగారు చెబుతారు. డ్రాట్ రిలీఫ్ గురించి అనేక సందర్భాలలో వస్తున్నది. ఇప్పటికి 17 కోట్ల 5 లక్షలు అనుకుంటాను ప్రభుత్వం శాంక్షను చేయడం జరిగింది. ఈమధ్యకూడా డ్రింకింగు వాటర్ సప్లయ్ గురించి ప్రతి జిల్లాకు రెండున్నర లక్షలు యివ్వడం జరిగింది. జిల్లాపరిషత్ వర్క్సుకి కోటి రూపాయలు పంచడం కూడా జరిగింది. ఈ నెల 25 వ తారీఖున 26 వ తారీఖున దీనికి ప్లానింగ్ అడ్వయిజర్ సాథేగారు రాష్ట్రానికి వస్తారు. మరికొన్ని ప్రాంతాలకు పోతారేమో. ఈ డ్రాట్ రిలీఫ్ కార్యక్రమం మళ్లా పంటలు వచ్చేవరకు కొనసాగించవలసిన అవసరం రాష్ట్రంలో ఉందని వారికి గట్టిగా చెప్పడం జరిగింది వారు చూసిన తరువాత ఎంత అదనంగా కేంద్రప్రభుత్వం డ్రాట్ రిలీఫ్ కోసం సహాయం చేస్తారో అదికూడా తెలుస్తుంది. సైక్లోన్ రిలీఫ్‌కి ఖర్చుపెట్టిన సంగతి అందరికి తెలిసినదే. శ్రద్ధతీసుకుని ఖర్చుపెట్టినాము. అలాట్ చేసినాము. 1.7 కోట్లు అలాట్ చేయడం దాదాపు ఈ మంత్ ఎండ్ లోపల ఖర్చవుతుందనుకుంటాను.

శ్రీ జి లచ్చన్న :—ఈ సందర్భములో కేంద్రము ఇచ్చిన loan ఎంత ? Assistance ఎంత ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ వివరాలు వారు రేపు చెబుతారు. 3.65 lakhs acres have been assigned in these 2 years to the poor people. Splitting of pattas సంగతి వచ్చినది. By the end of January 1969 3 lakhs have been disposed of; 4,90,070 sub divisions have been created and the work is in quick progress and it is progressing satisfactorily. I should say. Electrification programme లో కూడ కొన్ని figures ఇచ్చాను. ఒక నెలరోజులు అటో, ఇటో కావచ్చు. 1968-69 లో రాష్ట్రములో 1200 పై చిల్లర గ్రామాలు electrification చేయాలని కార్యక్రమము. కొంతవరకు ఏప్రిల్ మాసములో spill over కావడానికి అవకాశము వుంది. In this year 1 lakh 18 thousand services have been given out of which 24,030 pumpsets have been energised U. G. C. Scales, D. A. ప్రశ్నల సందర్భములో మనవిచేశాను. Tenancy legislation విషయము చెప్పారు. ఈ act ఖమ్మం జిల్లాలో ములుగు ప్రాంతములో మాత్రమే వున్నది. కొన్ని మంత్రివర్గాలు గడిచిపోయినవి. 1967 లోనో 68 లోనో ఈ act ను తెలంగాణా జిల్లాలు అంతకూ extend చేయాలని ప్రభుత్వము చేసిన సంగతి అందరికి తెలుసు. నిజాము షుగర్ ఫ్యాక్టరీ, సింగరేణి కాలరీస్ విషయము చెప్పారు. I am glad to say that the Nizam sugar factory has made a profit of about Rs. 1,70,000 in 1967-68 and I hope that this year all the co-operative Sugar factories in the State may make a very good showing. జిల్లా డెవలప్‌మెంటు బోర్డు విషయము చెప్పడం జరిగింది. Evaluation report 2 మాసాలలో వస్తుంది. అది వచ్చినపుడు తనిఖీ చేయవచ్చును. ఏమి డెవలప్‌మెంటు జరిగినది, ఏమి జరగలేదు అనేది అర్థము

చేసుకోవచ్చు. ప్రజా ప్రతినిధులయినవారు పంచాయతీ సమితులలో వుండనివ్వండి శాసనసభలో వుండనివ్వండి వారి direction క్రింద, ఈ కార్యక్రమాలు నడవాలనే అభిప్రాయము సమర్థనీయము. ఆ report ను చర్చించేటప్పుడు గౌరవసభ్యులు వారి అభిప్రాయాలు తెలియపర్చవచ్చు దానికి అనుగుణ్యమైన కార్యక్రమాలు నిర్వహించేటట్లుగా చేసుకోవచ్చు. జహీరాబాదు షుగర్ ఫ్యాక్టరీ విషయం చెప్పారు 10 లక్షలు రూపాయలు రైతులు వసూలు చేశారు. 10 లక్షలు గవర్నమెంటు share capital గా పెట్టారు. ఈ 20 లక్షలతో అయ్యే విషయము కాదు. ఇప్పుడు 2 కోట్లు దాటినది. Financial institutions I. D. B. మొదలైనవి వున్నవో వాటినుంచి assistance lowest priority లో వున్నది. అందుకని నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ కొంతభాగము అక్కడ పెడదామా అని ఆలోచించాము. దానిని shift చేయడానికి 60 లక్షల పైన ఖర్చు అవుతుందని మాకు నివేదిక ఇవ్వడము జరిగింది. అందుచేత నిజామ్ షుగర్ ఫ్యాక్టరీయే అక్కడ షుగర్ ఫ్యాక్టరీ పెట్టుకోడానికి అవకాశము యివ్వవలసినదని కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నాము. Co-operative sugar factories కి licences విషయములో ఒక బాధ ఏర్పడినది Co-operative sugar factories కే licences ఇస్తామనేమాట వస్తున్నది. కో ఆపరేటివ్ సంస్థలు బలముగా వున్నప్పుడో రైతులు బలముగా వున్నప్పుడో ఈ రాష్ట్రములో సాధించే అవకాశము దొరుకుతుందితప్ప మనకు కావలసిన పద్ధతులలో పెట్టుకోడానికి అవకాశము లేకుండా వున్నది. అందుచేత ఈ question ని arise చేశాము ప్రధానమంత్రిగారికి ఉత్తరము వ్రాశాము. డెప్యూటీ ప్రధాన మంత్రిగారికి, జగజ్జీవన్ రామ్‌గారికి ఉత్తరము వ్రాశాము ఏ రాష్ట్రములో ఎంత sugarcane పండుతుందో దానికి సరిపోయే విధంగా preference ఇవ్వాలని వున్నది Co-operative factory కానివ్వండి, private factory కానివ్వండి, ఉన్న ఫ్యాక్టరీలు expansion కాని ఏవిధంగా అయినా సరే licences ఇవ్వాలి తప్ప sugar factories ముందుకురావాలి అంటే చాల కష్టమైనమాట దీనినిగట్టిగా కేంద్రప్రభుత్వానికి చెప్పడం జరిగింది గున్నయ్యగారుకాని, లచ్చన్నగారు గాని. శ్రీకాకుళం సభ్యులు ఎవరుమాట్లాడినా వంశధార విషయము చెప్పారు. వెనుకవున్న వంశధార కాకుండా ఒక stage లో 2.5 లక్షల ఎకరాలకు వచ్చే స్కీము, ఇంకొక stage లో 1.02 లక్షల ఎకరాలకు వచ్చే స్కీము K. L. రావుగారు, నరసింహారావుగారు చూశారు. అందుచేత శ్రద్ధవహించాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నది. ఈ modified scheme దాదాపు 4 లక్షలతో వచ్చే స్కీము ప్రయత్నము చేయాలని ప్రభుత్వానికి ఆలోచన వున్నది.

శ్రీ జి. లచ్చన్న :—క్రొత్త proposal detailed investigation చేయాలనేదానికి allot చేశారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—జరుగుతోంది. detailed investigation దానికేకాదు నిజామ్‌సాగర్‌కు కట్టలుపెంచి ఎక్కువనీరు వుంచే విషయమువుంది.

రైతులు advance betterment ఇస్తామని చెబుతున్నారు. Localisation of ayacut publish చేస్తున్నాము. సోమశిల అయితేనేమి, గోదావరి బరాజ్ అయితేనేమి వీటికి advanced betterment ఇస్తాము అంటున్నారు.

శ్రీ జి. లచ్చన్న :—వంశధారకూడ advanced betterment పద్ధతిలోనే జరుగుతుంది అంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది మాట్లాడుకోవలసిన విషయము. Advanced betterment సోమశిలకుగాని పురివెందలకుగాని గోదావరి బారేజ్‌కిగాని ఇస్తామని ముందుకు వచ్చేగో వాటిపైన శ్రద్ధవహించడం జరుగుతున్నది. గోదావరి బారాజ్‌కి ఇప్పటికి 40 లక్షలు వసూలుచేశారు. కొంచెము మందకోడిగా జరుగుతున్నది. కోట్లరూపాయలు వసూలుచేయవలసిఉంటుంది.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:—అసలు వసూలుకాలేదని ఒక ప్రశ్నకు సమాధానముగా ఇరిగేషన్ శాఖా మంత్రిగారు చెప్పారు అధ్యక్షా

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వసూలు చేస్తున్నారు. ఆ కాగితము సరిగా చూసిఉండరు వారికి ఇంకొకరకముగా రాదు.

శ్రీ కె. గోవిందరావు :—పోలవరందగ్గర investigation చేయిస్తామని అన్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దీని investigation కి గాని చోచంపాడుకు 6కోట్లు పెట్టినాగాని, మంజీరాకు dam కట్టేదానికిగాని, పట్టణానికి నీరు చేర్లయిలోగాని detailed investigation జరగడములో ఇంజనీర్లకు ఉద్యోగ సౌకర్యము బాగా కన్పిస్తున్నది. Retrenched employees ని బాగా absorb చేయడమే కాకుండా అదనంగా కొన్ని వందలమందికి ఉద్యోగాలు వచ్చేఅవకాశము జరుగుతుంది ఎప్పుడూచేసే కార్యక్రమాలు కావు. 4 వ ప్లానులో తలపెట్టి కార్యక్రమమని మనవిచేస్తున్నాను. The House will welcome providing 100 lakhs for Harijan and Girijan welfare in the Gandhian Centenary year. I think the House will applaud the decision. ఇంకా కొన్ని cycles అని rickshaws అని అదేదో చేసినామనుకోండి. అవి న్యాయమేననుకుంటున్నాము.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—100 కోట్లు ఎంతో allow చేశామంటున్నారు చాలా సంతోషం.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—వందలక్షలండోయ్—కొంపముంచారు.

డాక్టర్ టి వి. ఎస్. చలపతిరావు :—వందలక్షలాండి. వందలక్షలంటే ఒక కోటి. ఆ కోటిరూపాయలలోనైనా సర్కార్ వారికేమైనా due share వస్తుందా ? లేకపోతే Harijans యొక్క, Girijans యొక్క population ration మీద యిస్తారా లేక అక్కడ సర్కారులలోని వారి పరిస్థితులు, సర్కారులు బాగా మెరుగుపడ్డారు, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలు వెనుకపడ్డా

యని అక్కడకూడా వస్తుందాఅని ? కొంచెం దయచేసి clarification ఇవ్వాలండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏమిటండీ ఈ మాటలు. అర్థంలేని మాటలు ఎక్కడ హరిజనులున్నారో. ఎక్కడ అవసరాలున్నాయో అక్కడే ఖర్చు పెడతారు. దాంట్లో కూడా న్యాయంగానే ఖర్చుపెడతారు. ఒక్కమాట మాత్రం ఖచ్చితం. చలపతిరావుగారికీ రాదు. నాకూ రాదు.

శ్రీ జి. లచ్చన్న :—ఈ 100 లక్షలూ సర్కారుకు, రాయలసీమకు అని కాకుండా జిల్లా వైజ్‌గా ఆ figure ను distribute చేసేటట్లుగా చూడాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—దానిని న్యాయంగా ఖర్చు పెట్టాలని వారు అంటున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది చూస్తున్నామండి. జిల్లా వైజ్‌గా, region wise గా అవసరం వైజ్‌గా .... ....

శ్రీ జి. లచ్చన్న :—Region అని చెప్పలేదండి. District wise గా అని అన్నాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అదీ చూస్తాముగా. మనకు ఒక అనుభవం వచ్చిన తరువాత యివన్నీ చూడం అంటారా ?

శ్రీ టి. పాపారావు :—శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలకు అతి ముఖ్యమైన వంశధార ప్రాజెక్టును ఈ బడ్జెటులో వేయలేదు కదండి.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—Investigation కానివ్వండి.

శ్రీ జి. బి. అప్పారావు :—విశాఖపట్టణానికి గోదావరి నీరు తరలించే పద్ధతి విషయం ఏ stage లో వున్నదో దయచేసి కొంచెం చెప్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా ! విశాఖపట్టణంలో యిప్పుడు చాలా industries వున్నాయ్. ఇంకా వస్తాయనేటటువంటి భావంలో నీరు సరాఫరాకు argument చేయాలని మనం ప్రయత్నం చేస్తున్నాము. ఈ మధ్యనే నేను విశాఖపట్టణం వెళ్ళినప్పుడు కూడా ఈ విషయం discuss చేయడం జరిగింది. ఇప్పుడున్నటువంటి తాటిపూడి రిజర్వాయరు స్కీముతోని దాని gates ను పెంచడము కార్యక్రమం యింతకాలం జరగలేదు. ఈ పెంచే కార్యక్రమం బహుశః ఈ నెల లోపుగానే—యిదివరకే అయివుంటే యుండవచ్చుకూడా. దానివల్ల ....

( Sri G. B. Appa Rao rose in his seat )

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను మనవిచేసేది వినండి. తొందరపడవద్దు. మీరు అక్కడి రైతుల విషయం మాట్లాడారుకాబోలు. నిజమే అది వుండనే వుందనుకోండి. అదట్లా వుండనివ్వండి. ఇప్పుడది లేవదీయబోకండి. ఈ మధ్య కె. ఎల్. రావుగారు వచ్చి 'Millions of Millions of gallons water కావాలి" కాబట్టి గోదావరినుంచి నీరు పైపులద్వారా కనుక తీసుకువెళ్ళాలి అంటే 100

మైళ్లు పై చిల్లర తీసుకువెళ్ళాలి. వారెన్ని మాటలు చెప్పినా నా అభిప్రాయంలో కనీసం యిందుకు 20 కోట్ల రూపాయలకు తక్కువ కాదు ఏదైనా private ఫండ్స్, ఇంకో ఫండ్స్, ఇంకో ఫండ్స్, ఏవైనావస్తే మనం దీనిని గురించి ఆలోచించగలం కాని, లేకపోతే లేదు. అందువని మనకు 70 లక్షల gallon లు నీరు యిచ్చేటటువంటి మేహాద్రిగడ్డ స్కీమును ప్రభుత్వం ఇప్పుడు తీసుకొంటున్నది. అది 3 కోట్ల రూపాయలవుతుంది. అంతవరకే యిప్పుడు నేను మనవి చేయగలను. లేకపోతే యింకా కూలి ఫండ్స్ ఏ ఫండ్స్ వస్తే దాని సంగతి ఆలోచించవలసిందే కాని యిప్పుడు ఇదమిద్ధంగా దాని విషయం చెప్పడానికి అవకాశం లేదు.

శ్రీ జి. బి. అప్పారావు :—పోనీ, గోదావరి నీరు విశాఖపట్టణానికి వచ్చిన పిమ్మట తాటిపూడి రిజర్వాయరులోని నీటిని irrigation purposes కు వదలిపెట్టే ఆలోచన ప్రభుత్వానికేమైనా వున్నదా ? ప్రస్తుతం తాటిపూడి రిజర్వాయరును గురించి మీరు చెప్పినట్లు ప్రకారంగా ఆ shutters కు మాత్రం యింతవరకూ fix చేయలేదు ఆ విధంగా చేస్తే యింకా ఎక్కువ నీరు store చేసుకోడానికి అవకాశం వుంటుంది. అటు industries కు యిటు agriculture కు ఉపయోగంగా వుంటుంది. ఆలోచనేమైనా వుందాండి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది చాలా దీర్ఘమైనటువంటి ఆలోచనండి.

శ్రీ జి. బి. అప్పారావు :—విశాఖపట్టణానికి గోదావరి నీరువస్తే తరువాత యింక తాటిపూడి రిజర్వాయరుకు నీటి అవసరం వుండదు కనుక దానిని irrigation కు యిస్తారా అని .... .... ....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది అప్పారావుగారికి, బ్రహ్మానంద రెడ్డిగారికి కొడుకులు పుడితే ఏ చదువులు చెప్పిస్తామనేటటువంటి ప్రశ్నగా వుందండి. ఇప్పుడెందుకు అది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—విశాఖపట్టణానికి సీలేరునుంచి నీరు తెప్పించుకుండేటట్లయితే తక్కువ ఖరీదవుతుందని అనుకున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏదైనా, అవన్నీ ఊహాలలో వున్నటువంటి విషయాలే కానీవ్వండి, ఇప్పుడు చేసే పెద్ద proposal ఒకటున్నది గోదావరి పైన ఏదైనా project కట్టుకోవాలనుకోండి. అది మన timeలో అయ్యేటటువంటిది కాదు. కాని దానికి కూడాను ఒక detailed investigation చేస్తే మంచిదనే టటువంటి అభిప్రాయం వుంది. Detailed investigation చేయిస్తాము. అది 6వ Plan లో రానియ్ 7వ ప్లానులో రానియ్. అవి ముందు వచ్చేటటువంటి వాళ్లు చూసుకుంటారు. కాని ఒక detailed investigation చేస్తే మనకు దాని యొక్క సాధక బాధకాలు తెలుస్తాయనేటటువంటి అభిప్రాయం వుందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—ఇందాకా ముఖ్యమంత్రిగారు సెలవిస్తూ గొట్టాల ద్వారా నీరు సప్లయి చేస్తే 20 కోట్లు అవుతుందని చెప్పారు. వారనేది నేనిదివరకునుంచీ చెప్తున్నాను. 20 కోట్లు తక్కువ అవదని, నిరుడు

investigation చేయించారు. కాలవ ద్వారా 11 కోట్ల 67 లక్షలు రూ.ల ఖర్చుతో నీరు విశాఖ పట్టణానికి, steel factoryకి సప్లయి చేయడానికి ఇది వరకు investigation పూర్తయినది. అది ఎందుకు చేయించకూడదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇది 11 కోట్లే అని అనుకోబోకండి. ఇంజినీర్లు చెప్పినటువంటి లెక్కలు మనం వెంటనే నమ్మితే చాలా ప్రమాదం వుంది.

మిస్టర్ స్పీకర్ :—మళ్ళీ revised estimates వస్తాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అయ్యా శ్రీశైలం 37, 38 కోట్లు అవుతుందనుకున్నాం. 74 కోట్లకు వచ్చింది. పోచంపాడు 40 కోట్లు అనుకున్నాం. 57 కో 58 కో వచ్చింది. ఇంకా ఎంతవుతుందో, దేముడికే తెలియాలి. నాగార్జున సాగర్ సరే అది వేరే ఒక కథ. దానికి యిపుడు 150 కోట్లు ఖర్చయిపోయింది. ఇంకా కొంత ఖర్చు పెట్టాలి; అంటే నేను ఇంజినీర్లను ఏమీ అనడంలేదు, వున్నటువంటి విషయమేమిటంటే ఆలస్యమైనకొలదీ ఈ విధంగా అవుతుంది. ఈ దేశంలో వున్నటువంటి ఒక యిబ్బంది అది. నిజంగా మనకు, దేశానికి మొత్తానికి కావలసినటువంటి ద్రవ్యం వున్నట్లయితే, దేశంలో కావలసినటువంటి wealth generate చేసుకోడానికి అవకాశం దొరికేది మనకు లేనందువల్ల ఇబ్బందిగా వుంది. 100 రూపాయలుంటే దానికి 10 దీనికి 5, ఒకదానికి 3 ఇంకొకదానికి 2 అని పంచడంలోనే మన పని అయిపోతూ వుంది. సంవత్సరాల తరబడి ముందుకుపోతూ వుంది. rates ఎక్కువవుతున్నాయి ఖర్చులు ఎక్కువవుతున్నాయి, సామగ్రి ఎక్కువవుతున్నది. ఈ సాధక బాధకాలు అన్నీ వున్నటువంటి విషయం మీకు, ప్రత్యేకంగా, ఆంధ్రరాష్ట్రంలో వున్నటువంటి పరిస్థితిని నేను చెప్పవలసిన పనిలేదు.

(Some hon. Members rose in their Seats)

Mr. Speaker:—Do not distube Left him complete Afterwards if you have got any doubts you can ask.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : —ఇంకా చాలా విషయాలు చెప్పారనుకోండి. అవన్నీ సమగ్రంగా చెప్పడం చాలా కష్టం అధ్యక్షా! ఒక్క మాట మటుకు చివరకు మనవిచేస్తున్నాను. మనం ఒక నిర్మలమైనటువంటి మనస్సుతో, మంచి హృదయంతో ఆంధ్ర ప్రదేశ్‌ను సంపాదించుకున్నాము. కష్టపడి, భారత దేశంలో ఒక పెద్ద రాష్ట్రంగా వున్న రాష్ట్రానికి మంచి అభివృద్ధిని సాధించుకోడానికి మనమంతా ప్రయత్నం చేయాలని నేను మనవిచేస్తున్నాను. దానికి ఎన్నో ఒడుదుడుకులు వచ్చాయి, ఇబ్బందులు వచ్చాయి. తప్పులు జరిగాయని అనుకోవచ్చు, తప్పేమీ లేదు. దాని వల్ల వచ్చినటువంటి బాధలేదు. ఆ తప్పులను నివారణ చేసుకోవాలి, సరిదిద్దుకోవాలి. రాష్ట్ర పురోగమనానికి మనమందరం ప్రయత్నించాలి. దానికి నిష్కల్మషంగా నాకు చాలా సంతోషమైనటువంటి మాట, ప్రతి section of the House, ఈ House లో కానివ్వండి, అన్ని పార్టీల వారు ఏకాభిప్రాయం వెల్లడించినందుకు. ఈ ముఖ్యమైనటువంటి సమస్య పైన

వెల్లడించినందుకు మాకు చాలా సంతోషంగా వుంది మనకు భగవంతుడిలో నమ్మకం వుండాలి, విశ్వాసం వుండాలి. ఆ idealism తో కాని ఆ నమ్మకంతో కాని society progress కావలసినదే కాని defeatism పెట్టుకుంటే అది ప్రమాదానికి దారి తీస్తుంది. మనం ముందు ఎంత కృషిచేస్తామో, ఎంత opportunities create చేస్తామో అంతటి శక్తుల పైన ఆధారపడి వుంటుందే తప్ప యింకో విధంగా మాటలతో అయేటటువంటిది కాదు. Central నుంచి సంపాదించాలని, Central Sector projects ను సంపాదించాలని, లేకపోతే centre నుంచి అదనంగా, న్యాయమైనటువంటి వాటిని మన రాష్ట్రం, మన రాష్ట్ర ప్రజలు ఐక్యంగా నడచి ఒక మంచి నినాదంతో పే వుంటేనే, ప్రయత్నిస్తేనే తప్ప ఆ శక్తి సామర్థ్యాలన్నీ ఉపయోగిస్తేనే తప్ప మన రాష్ట్రానికి యివన్నీ దొరకవు అనేటటువంటి మాటను గట్టిగా మనవిచేస్తున్నాను. ఇందాకా రామనాథంగారు చెప్పినట్లు నేను details లోకి పోను. ఇంతమటుకే చెప్తున్నాను. ఇందాక రామనాథంగారు చెప్పినట్లు నేను డిటైల్సులోకి పోను. ఆంధ్ర ప్రాంతంలో కొన్ని కోట్ల రూపాయల మేరకు ప్రతి సంవత్సరము ఏట్లాగ ఆదాయం అభివృద్ధి చేయాలనేది తప్పకుండా విచారణచేసి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అందులో ఎవరికీ అనుమానం లేదనేది నేను మనవి చేస్తూ ఏవో చిన్నచిన్నవి వచ్చినప్పటికి సరళంగా సమగ్రంగా యీ చర్చను సాగించినందులకు అన్ని పక్షాలవారికి కృతజ్ఞతలు చెబుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు శలవిస్తూ ఆంధ్ర ప్రదేశ్‌లో ఐక్యత నిలబెట్టడానికి, శాంతిభద్రతలు కాపాడడానికి కృషి చేస్తామన్నారు. తమకు తెలుసు నిన్న పత్రికలలో అనుకుంటాను మరొక ప్రత్యేక తెలంగాణా, మరొక తెలంగాణా కన్వెన్షను మన కాంగ్రెసు పెద్దలతో రఘోత్తమరెడ్డిగారి వంటి పెద్దలతో ఒక కమిటీ ఏర్పాటు చేసినట్లుగా పత్రికలలో పడింది. మరి ప్రభుత్వం ఇటువంటి ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని సమన్వయపరచి ఆంధ్రప్రదేశ్ ఐక్యతకు అందరూ అంగీకరించేట్లుగా ప్రభుత్వం చేయదలచిన ఆలోచనగాని, వారి ఉపన్యాసంలో లేదు. దానిని గురించి తెలంగాణాలో ఉన్న ఆంధ్రులకుగాని, ఆంధ్రలో ఉన్న తెలంగాణావారికిగాని ఇకముందు శాంతి భద్రతలు కాపాడడానికి ఏమి చర్యలు తీసుకున్నారో వీలైతే సభాముఖమున తెలియచేయమని కోరుతున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి సమాధానం చాలా లోతుగా అర్థం చేసుకున్నప్పటికి అంకెల అభివృద్ధిని స్పష్టంగా చూపించారు. యీ అంకెల అభివృద్ధి చాల సందర్భములలో చాలా గందరగోళంగా ఉంది. యీనాడు తెలంగాణా ఆంధ్ర ఉభయ ప్రాంతాల అంకెల అభివృద్ధి స్పష్టంగా చూపించినప్పటికి అంకెల మోతాదులో ఆంధ్ర-తెలంగాణాల మధ్య భావసమైక్యతలో అన్ని అంకెలు లోతుకుపోయినాయనే విషయాన్ని ముఖ్యమంత్రిగారు మరచిపోలేదనుకుంటాను. అలాంటప్పుడు మనం కొంత

సాహసంతో కూడిన చర్య తీసుకొనడానికి ఏదో సర్వసామాన్యమయిన ఉపన్యాసంతో సరిపోకుండా నిర్దిష్టమయిన సుస్పష్టమయిన సమస్యలు తేల్చి ఒక డాబా ఏర్పాటుచేసి యీ కార్యక్రమాన్ని యీ పద్ధతిలో నిర్వహించడానికి మా ప్రభుత్వం పూనుకున్నదని ప్రకటిస్తారా? ప్రకటించి నైతికంగా రాజకీయంగా చర్య తీసుకుంటారారాలేదా అనే సవాలు ఉన్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె గోవిందరావు .—అనేక మంది సభ్యులుచేసి సూచనలలో ప్రధానమయినది ఫైనాన్షియల్ కమిటుమెంటు ఉన్న సందర్భంలో ప్రొహిబిషను గురించి అందరూ చెప్పారు. దానిని గురించి ...

మిస్టర్ స్పీకర్ :—దానిని గురించి ఇండైరక్టుగా ఆంధ్ర ఫైనాన్సుల గురించి తప్పకుండా కృషిచేస్తామని అన్నారు. అది ఇండైరక్టుగా చెప్పారు. మీకు తెలియదు.

శ్రీ ఎ. మాదవరావు :—అధ్యక్షా, నిన్న పాపిరెడ్డిగారు మాట్లాడుతూ మద్రాసు ముఖ్యమంత్రిగారు కరుణానిధిగారు కృష్ణా-పెన్నారు నీళ్ళు వారు త్రాగడానికి ఇచ్చె సందర్భంలో వారు డబ్బు ఇస్తామన్నారు. దాని విషయం గురించి చెబితే బాగుంటుంది.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రిగారు చాలలోతుగానే వెళ్లారు. అయితే ప్రధానమయిన అంశంమీద సమాధానం ఇవ్వలేదని నేను భావిస్తున్నాను. ముఖ్యమయిన నాయకుడుగా ఆ బాధ్యత ఆయనకున్నదని మనవి చేస్తున్నాను ఇదే ఆవేదన దేశమంతటా ఉన్నది. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి ముఖ్యంగా తెలంగాణాలో ఆంధ్రులకు ప్రాణనష్టము, ఆస్థినష్టము రాకుండా తాము ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలుపలేదు. అదికాకుండా తెలంగాణా పుట్టుపూర్వోత్తరాలు, చరిత్రలుకూడ ఆయన వివరించాలని లచ్చన్నగారు కూడా అడిగారు. ఆ విషయాలు తెలుపలేదుఅని మనవి చేస్తున్నాను.

శ్రీ పి ఓ. సత్యనారాయణరాజు :—అధ్యక్షా, నేను మా జిల్లాకు సంబంధించి ఓల్డు ఏజ్ పెన్షనులు సమస్య చాలతీవ్రమయినది. 60 వేలు ఇదివరకు ఇస్తున్నామని చెప్పారు. 6 వేలు కొత్త కేసులు. 10 లక్షలు కేటాయించామన్నారు. దానికి సంబంధించి మా జిల్లాలో 4 వేల కేసులున్నాయి 4 లక్షల రూపాయలు కావాలని కలెక్టరు వ్రాశారు. దానిని గురించి ఏమయినదో తెలుపమని కోరుతున్నాను.

శ్రీమతి టి. ఎన్. అనసూయమ్మ :—అధ్యక్షా, మొన్న జరిగిన అల్లరులలో ప్రయివేటు ప్రోపర్టీసు డేమేజ్ అయినందున కాంపెన్సేషనుఇచ్చే విషయం ఆలోచనలో ఉన్నదన్నారు. ఖమ్మంలో బస్సు తగులపెట్టారన్నారు. దాని నష్టం లోకల్ పీపుల్ దగ్గర నుంచి రికవర్ చేస్తే మన నెత్తిన డబ్బుపడుతుందనే భయంతో పబ్లిక్ ప్రాపర్టి డెమేజ్ చేయకుండా ఉంటారు. అదికాకుండా ప్రోపర్టీసుకు ఇన్నిన్ని కోట్లు అన్నారు. ప్రోపర్టీసు లేనివారికి ప్రభుత్వం ఏమి చేస్తుందని అడుగుతున్నాను.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యశెట్టి :—అధ్యక్షా, తుంగభద్ర ప్రాజక్టుకు మంత్రిగారు రెండు కోట్లరూపాయలిచ్చారు. ఇది బోర్డుకు ఇస్తున్నారా లేక స్పెసిఫిక్‌గా సెకండు స్టేజికి ఇంతా, బోర్డుకు ఇంతా అని ఇస్తున్నారా? ఒకొక విషయం రాయలసీమ ఇంప్రువుమెంటుగురించి చెప్పారు. సంతోషం. ట్రాన్స్‌పోర్టు విషయంమాస్తే 200 శాతం ఇంప్లిమెంట్ ఇన్ తెలంగాణా, 160 శాతం ఇన్ ఆంధ్ర. 15 శాతం మాత్రమే ఇన్ రాయలసీమ కాబట్టి ఇది కూడ కొంచెం మనవిచేయమని కోరుతున్నాను.

డాక్టర్ టి వి ఎస్. చలపతిరావు :—అధ్యక్షా, పేరెంట్సును ఉద్దేశించి ముఖ్యమంత్రిగారు చాల ఫోర్సుబులుగా విజ్ఞప్తి చేశారు. సంతోషం. ఆ ఫోర్సుబులు విజ్ఞప్తిని ఇంకా ప్రాక్టికలుగా ట్రాన్సులేటు చేయడానికి ఏమయినా చర్యలు తీసుకుంటూరా? అవి కూడ చెప్పమని కోరుతున్నాను ఓ డ్రైజ్ స్కీమను గురించి బెజవాడలో కూడ చాల గల్లంతుగా ఉండి. దానిని గురించి కూడ మనవిచేయుమని కోరుతున్నాను.

శ్రీ ఆర్. బుచ్చిరామశేషయ్యశ్రేష్టి :-అధ్యక్షా, కృష్ణాడెల్టాలో రెండవపంట పండించాలంటే 12 లక్షల ఎకరాలున్నది. చాల సంవత్సరములనుంచి పులిచింతల ప్రాజక్టు ఇస్తామని ఇన్‌వస్టు గేషను జరిగింది. పులిచింతల ప్రాజక్టుకడితే 12 లక్షల ఎకరాలు దాళవాయి పంటపండించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దానిని గురించి ఏమయినా సూచనలు చేస్తారా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒకటి రెండు మూడు ప్లానులలో లేకపోయినప్పటికి, ఈకరువు నివారణకు శాశ్వతంగా ఫండ్సు ఎలాటిమెంటు లేకపోయినప్పటికి నాలుగవ ప్రణాళికలో వచ్చేటట్లు చేశారు. అయితే నాలుగవ ప్రణాళికలో రాష్ట్రం మొత్తానికి 51 కోట్ల రూపాయలుంది. కాబట్టి కన్నీరుతుడిచినట్లుంది. ఇది నామినల్‌గా ఉంటుందికాబట్టి ఫోర్తుకమీషన్ ఫైనలు చేస్తుందికాబట్టి దీనినిగురించి చెప్పగలరని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—పోచంపాడుసంగతి అవార్డ్ డిస్‌ప్యూట్ తరువాతయినా రెండవదశ సంగతి, మాట్లాడలేదు. దానినిగురించి చెప్పమని అడుగుతున్నాను.

Mr. Speaker :—Now the Chief Minister will reply to the points raised.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, ఈప్రశ్నలలో ముఖ్యమయినవి రాజేశ్వరరావుగారు చెప్పినటువంటివి. సుప్రిమ్‌కోర్టు డిసిషను కొద్దిరోజులలో తెలుతుంది. డిసిషను క్లియర్ అయినాక ఒక డేటు పెట్టుకుని పనిచేయాలనే సంకల్పం ప్రభుత్వానికిఉంది. పోతే పెన్నారుప్రాజక్టు విషయంలో కరుణానిధి గారు చెప్పారని చెప్పి పాపిరెడ్డిగారన్నారు. అది ఇదివరకే చెప్పినవిషయం. ఇదివరకు అబీద్ అహమ్మద్ ఇబ్రహిం గారిచ్చినదానిలో మూడు రాష్ట్రాలకు మూడయిదులు పదునైదు సి. డబ్ల్యు. ఫీడ్ వాటర్ మద్రాసుకు ఇవ్వాలని

నిర్ణయించినమాట, ఇదివరకుకూడ నేను కార్పొరేషనులో స్వర్గీయ అన్నాదురై గారు నాకు సన్మానం చేసినపుడు అప్పుడుకూడ చెప్పడంజరిగింది. సోమశిల ప్రాజక్టు విషయంలో దాని నిర్వాహణలో వారికి మద్రాసు సప్లయికి సందర్భంపెట్టుకుని దక్షిణప్రాంతంకూడ సంపర్కంపెట్టుకుని డిటైల్సు డిస్కషన్ చేస్తే తరువాతచెప్పే విషయమేగాని ముందుగా చెప్పడానికి అవకాశంలేదని నేను మనవిచేశాను.

అధ్యక్షా, old age pensions 60 వేలమందికి రాష్ట్రంలోచేస్తున్నామంటే అర్థం దాదాపు ప్రతిసంవత్సరం 1 కోటి 10 లక్షల పైచిల్లరఖర్చు. అక్కడ జిల్లాలకు వెళ్ళినప్పుడు వారికి 60 సంవత్సరాలు లేకపోయినప్పటికి handcapped persons కానివ్వండి, లేకపోతే యింక వేరే అర్హతలప్రకారం కానివ్వండి, యింకా కొన్నైనాసరే పెంచవలసిన అవసరం ఉందని, రాష్ట్రంమొత్తంమీద 6 వేలు—జిల్లాకు 400, 500, వస్తాయని అటువంటివారికి యివ్వడానికి అవకాశంఉంటుందని మనవిచేస్తున్నాను. తరువాత అనసూయగారు చెప్పారు-- అది పొరపాటు అభిప్రాయం. సంఘంలోఉన్నప్పుడు సంఘంలో కష్టనిష్టురాలు ప్రతిసంఘసభ్యుడు భరించవలసినదే.

శ్రీమతి టి. ఎన్. అనసూయాదేవి. —స్టూడెంట్సు విచ్చలవిడిగా చేస్తున్నారన్నారే, వారిని పేరంట్సయినా అదుపులో పెట్టు కారు—తమ నెత్తిన ప్యూనిటివ్ టేక్సు పడుతుందంటే అందుకోసం అన్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: —వాళ్లేమైనా పేరెంట్సుకుచెప్పి బళ్ళోకి పోతున్నారా? చదువుకొంటామనిచెప్పి పోతున్నారు, కాబట్టి దానికి సమస్యకాదు. అటువంటిది ఏమీఉండదని చెబుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న: —శాంతిభద్రతలు విషయమైకాకుండా ఇంకొకటి మనవిచేస్తున్నాను—ఇప్పుడు మరొక సెమినార్ జరపడానికి, ప్రత్యేక తెలంగాణా సాధించేవిషయమై మరొక కన్వెషన్ జరిపే ప్రకటనవచ్చింది. ఇవి సమన్వయ పరచడానికి ప్రభుత్వం ఏవ్యక్పథం అవలంబిస్తుందో సెలవిస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి: —నాకు తెలియదు. అది ఎవరుచేస్తున్నారో ఏమో తెలియదు. కాని కన్వెషను జరపనివ్వండి, యింకొక స్థాయిలో జరపనివ్వండి. అన్నిపక్షాలవారు. సంఘంలో పెద్దలందరూ రాష్ట్రసమైక్యతకు, proper integration కు కృషిచేయవలసిన అవసరం ఉన్నదని నేను మొట్టమొదటనే మనవిచేశాను. ఆసమదర్భంలో అనేకపక్షాలవారు ఏసందర్భంగా కార్యక్రమం నిరూపిస్తే ఆవిధంగా నిర్ణయించుకొని చేయవచ్చునని చెబుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న: —నాప్రశ్నఅదికాదు. సమన్వయంగురించి విజ్ఞప్తి చేశారు, బాగానేఉన్నది. ప్రత్యేక తెలంగాణా కావలెనని ఉద్యమముసాగించడానికి కొంతమందిపెద్దలు సిద్ధపడి బాహాటంగా పనిచేస్తున్నప్పుడు వారిని ఏవిధంగా ప్రభుత్వం approach చేసివ్యవహారం చక్కబరచడానికి ఏదైనా ప్రయత్నం ఉన్నదాఅని నామనవి.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి: —అది తెలిసినతరువాత ఏమి ప్రయత్నము చేయాలో ఏమిటో అనేది ఆలోచించవచ్చును.

So far as law and order is concerned నేను మనవిచేశాను—ఎంత వరకు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదో అవి తప్పకుండా నూటికి నూరు పాళ్ళు తీసుకొంటుందని నేను మీఅందరికీ మళ్ళిఒకసారి చెబుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు: —మళ్ళి సమావేశముజరిగితే మిమ్మలనే జవాబు దారిగా అడుగుతామని చెబుతున్నాను.

Mr Speaker: —I am not allowing any more questions.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: —అధ్యక్షా, ఇప్పుడు ఏవైతే అల్లరులు జరుగు తున్నవో అవి చక్కచేయకుండ ఎంతమట్టుకు పోలీసును మిలిటరీని పెట్టుకొని ప్రభుత్వం నడిపిస్తారు? ఈఅల్లర్లకు సమాధానం ఏమిచెప్పలేదు. ఇప్పుడు కన్వెన్షన్సు అవుతున్నవి. యింకా అవుతూనేఉంటవి. మిలిటరీతో, పోలీసుతో, దండనచేస్తుంటారా?

మిస్టర్ స్పీకర్: —అదిచెప్పారు, రెండోసారికూడ చెప్పారు.

శ్రీ కె. మునిస్వామి :—బ్యాక్‌వర్డు క్లాసెసు కమిషన్ రిపోర్టు ఇంతవరకు వెలువడలేదు. జూన్ నెల వస్తున్నది. రేపు స్కూల్సుతెరిచినప్పుడు ఇలాంటి సమస్యలు వస్తాయి.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి: —నేను కనుక్కొన్నాను. నాగేశ్వరరావు గారుకూడ అందులో సభ్యులు, జూన్ ఆఖరుకు రిపోర్టు అందజేస్తామని చెప్పారు.

శ్రీ జి. లచ్చన్న: —Next academic year కు ఆ రి క మెం డే ష న్సు అమలులోకి వస్తాయా?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి: —వారిరిపోర్టు యిచ్చినదానిపైన ఆధారపడి ఉంటుంది,

DEMAND NO. I. LAND REVENUE FOR RS, 1,65,25,000

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 116

In as much as the Government failed to introduce a Bill, giving preference in future appointments to the heirs of the present incumbents of Village Officers provided they possessed the necessary qualification, equal to other applicants.

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

For not providing a list of villages where remission is granted this year by the Collectors in each District to the Legislators in pursuance of the instructions said to have been issued by the Government.

The cut motions were negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

For failure to scrap prohibition in the Andhra area even when resources position is very difficult and when additional financial commitments are to be made for implementing Telangana Safeguards.

The cut motion was declared negatived.

Sri K. Govinda Rao :—Pressed for division.

The Houses then divided.

Ayes : 47, Noes : 155, Neutrals : 1.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

గవర్నమెంటు రాష్ట్రములోని కరువుతో బాధపడే ప్రాంతాలను ప్రకటించి, శిస్తు రిమిషన్ ప్రకటించక, వసూళ్ళకు పూనుకొన్నందుకుగాను.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

రాష్ట్రములో చాల చోట్ల మంచి నీటి కరువు ప్రధానముగా ప్రజలను బట్టి బాధిస్తూ వున్నది. రాష్ట్రములో సిద్దిపేట, కర్నూలులోని మార్కాపురం, గిద్దలూరు తాలూకాలు, నెల్లూరు జిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాలు, అనంతపురం జిల్లాలోని మడకసిర, రాయదుర్గము, గుంటూరు జిల్లాలోని వినుకొండ వగైరాలు ఈ సమస్యపై సరిగా పరిష్కరించనందుకు గాను రిగ్గులను సప్లయి చేయనందుకు

The cut motion was declared negatived.

Sri Poola Subbaiah Pressed for division and the House then divided.

Ayes : 46, Noes : 155, Neutrals : Nil.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

రాష్ట్రములో కిరసనాయిలు ధర, సిగరెట్లు ధరలు, తిండి గింజలు ధరలు రోజు రోజుకు విపరీతముగా పెరిగి పోతున్నందుకు గాను నిరసనగా.

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

Government failed to assign waste lands to the landless poor and also allowed the big people to earn hundreds of acres with the help of settlement staff.

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs 100

Government failed to increase the salaries of the Village establishment of Village Officers, Talaries and other village servants

Government also failed to sanction land revenue emission even in drought effected areas

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

గుంటూరు జిల్లా చిలకలూరిపేట సబ్ ట్రెజరీ స్థాపించమని ఎన్ని పర్యాయములు కోరినా యింతవరకు స్థాపించనందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs 1,65,25,000 Land Revenue by Rs. 100

గుంటూరు జిల్లా, నర్సరావుపేట తాలూకా ప్రొద్దుటూరు—పసుమర్రు ల్యాండు ఎక్విజిషన్ ప్రపోజల్సు యింతవరకు పూర్తి చేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకు గాను

To reduce the allotment of Rs. 1,65,25,000 Land Revenue by Rs. 100

to criticise the Government for not assigning house sites and Banzar lands to Harijans and girijans in Tenali Revenue Division.

The cut motions were negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 1,65,25,000 for Land Revenue by Rs. 100

for criticising the Government for forcibly collecting land revenue without following the procedure laid down in the Land Revenue Enhancement Act and rules framed there under.

The cut motion was declard negatived.

Sri G. Latchanna pressed for division and the House then divided.

Ayes : 45, Noes : 157, Neutrals : Nil.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 1,65,25,000 for Land Revenue by Rs. 100

to criticise the Government for illegally affecting the books etc., in the collection of Land Revenue in Pedevadapudi Village, Guntur District.

The cut motion was negatived.

DEMAND No. II EXCISE DEPARTMENT Rs 83,92,000

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 83,92,000 Excise by Rs. 100

రాష్ట్ర నిధుల కొరతల దృష్ట్యా, మద్యపాన నిషేధము రద్దు చేయుటందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 83,92,0 0 Excise by Rs. 100

to criticis the Government for non-scrapping prohibition

To reduce the allotment of Rs. 83,92,(00 Excise by Rs. 100

Prohibition policy failed and hence Government did not scrap prohibition

The cut motions were negatived.

DEMAND No. VI STAMPS ADMINISTRATION FOR Rs. 13,72,500

Mr. Speaker :—The quetion is :

To reduce the allotment of Rs. 13,72,500 by Stamps Administration by Rs. 100

Government failed to supply Stamps according to needs and also introduced "Adhesive Stamps" which is creating unnecessary waste of time and money

The cut motion was negatived.

DEMAND No IX HEADS OF STATE, MINISTERS AND HEADQUARTERS STAFF Rs 2,04,85,100

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 2,04,85,100 Heads of State, Ministers and Headquarters Staff by Rs. 116

In as much as the Ministers failed to move about in the State to know the real difficulties of people and the hardships of Administration, since there is a total break down of intelligence Department of our State.

To reduce the allotment of Rs 2,04,85,1'0 Heads of State, Ministers and Headquarters Staff by Rs. 116

In view of the fact that Government have not raised the pay scales of Government employees as is done by the Central Government or atleast as is done in the case of Madras and Mysore.

To reduce the allotment of Rs. 2,04,85,100 Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

Government failed to maintain Law and orders in recent distrubances and also failed to direct the Ministers to tour the Districts intencively to creats confidence in the public, in the recent distrubances-

The cut motions were negatived.

DEMAND No. X DISTRICT ADMINISTRATION AND MISCELLANEOUS FOR Rs. 5,16,26,300

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 5,16,26,300 District Administration and Miscellaneous by Rs. 100

గుంటూరు జిల్లాలో గుంటూరు తాలూకా ఆఫీసులో పరిపాలనలో చాలా జాప్యం జరుగుచున్నందున జాప్యం నివారణకు సత్వర చర్యలు గైకొననందున ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

The cut motion was negatived.

DEMAND No. XIII POLICE FOR Rs. 5,69,20,800

Mr. Speaker: —The question is:

To reduce the allotemnt of Rs. 5 69,20,800 Police by Rs. 116

In view of Brutal Lathi charge conducted upon the innocent students at D. R. College, Nellore by the Police at the instance of the D S. P and S. P. round about 24th February 1969, by reason of which several students received injuries, which could have been avoided by the Police, if a little bit tact would have been applied.

To reduce the allotment of Rs. 5,69,20,800 Police by Rs. 116

The Governments incapacity and incapability not to detect the real offenders behind the unlawleness and failure to recover the looted property in Telengana and other region reflects very badly of the police administration.

To reduce the allotment of Rs, 5,69,20,800 Police by Rs. 100

By collosal inaction on the part of the Government and criminal neglect of maintenance of Law and order, the huge loss of property and life occured in the State.

To reduce the allotment of Rs. 5,69,20,800 Police by Rs. 100

Government failed to open more Fire Service Stations atleast at Divisional Head Quarters and also failed to properly guide and control the Fire Service Stations at Narsaraopet and Guntur.

To reduce the allotment of Rs. 5,69,20,800 Police by Rs. 100

Government failed to control the Police in regard of their cordial behaviour towards the public and also no proper check on the Police Officers, in booking the real culprits. Government also failed to increase the D. A. & T. A. of the low paid constables.

To reduce the allotment of Rs. 5,69,20,800 Police by Rs. 100

రాష్ట్రములో శాంతి భద్రతలను కాపాడుటలో పూర్తిగా విఫలమైనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs. 5,69.20,800 Police by Rs. 100

The failure of the Government for not having taken effective measures against the land-lord Harijan offensive throughout the State

To reduce the allotment of Rs. 5,69,20,800 Police by Rs. 100

To criticise the Government for failing to maintain law and order situation in Andhra Pradesh.

To reduce the allotment of Rs. 5,69,20,800 Police by Rs. 100

To criticise the Government for police excesses on students at Guntur on 29-1-1969.

To reduce the allotment of Rs. 5,69,20,800 Police by Rs. 100

గుంటూరు జిల్లా చిలకలూరి పేటలో ఫైర్ స్టేషన్ నిర్మాణం ఆవశ్యకత వున్నప్పటికి, యింతవరకు నిర్మించక పోవుటవల్ల ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను.

The cut motions were negatived.

DEMAND No XVII EDUCATION Rs. 28,80,44,500

Mr Speaker :—The question is :

To reduce the allotment of Rs. 23,80,44,500 by Rs 1'6

Inasmuch as the education policy now being pursued is leading only to unemployment both technically and otherwise also

To reduce the allotment of Rs. 28,80,44,500 by Rs. 100

Purpose : Government failed to sanction the grants to Zilla Parishads and Panchayat Samithis, to meet the arrears of salaries, I. A. etc , from the last one year.

To reduce the allotment of Rs. 28,80,44,500 by Rs. 100

Purpose : Government failed to provide jobs to thousands of Higher and Secondary grade teachers in Elementary Schools, by reducing the teachers-pupil attendance ratio and also converting the single teacher schools into plural ones.

To reduce the allotment of Rs. 28,80 44.500 by Rs. 100

To criticise the action of the Government in withholding the scholarships to students who abstained from classes owing to recent disturbances in January and February, 1969

The cut motions were negatived.

DEMAND No. XVIII MEDICAL Rs. 7,61,62 700

Mr Speaker :—The question is :

To reduce the allotment of Rs 7,61,62,700 by Rs 116

As a protest for re-appointing Dr Naik as Consulting Physician to Government although he has resigned and thus removed from services knowing fully well that this is nothing but reinstatement through back-door.

To reduce the allotment of Rs. 7.61.62,700 by Rs 100

for failure to take prompt action against the Nursing Superintendent and Nursing tutors at Visakhapatnam who created extremely difficult conditions for the students in the Hostel which led to attempts of suicide by a few students.

To reduce the allotment of Rs. 7,61,62,700 by Rs. 100

Government failed to improve the Darsi taluk head-quarters Hospital, with the beds and expansion and for not posting a suitable Doctor.

To reduce the allotment of Rs. 7,61 62,700 for Medical by Rs. 100

To criticise the Government for banning private practice of the Civil Surgeons and Assistant Civil Surgeons of the Government.

The cut motions were negatived.

DEMAND No XIX PUBLIC HEALTH Rs. 6,15 35,000

Mr Speaker :—The question is :

To reduce the allotment of Rs. 6,15,35,000 for Public Health by Rs. 100

గుంటూరు జిల్లా సూర్యారులో ప్రజలు 1964 లో సే 10 వేల రూ లు పిరాళం యిచ్చినప్పటికీ యింతవరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణము చేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకు గాను

The cut motion was negatived

DEMAND NO. XXIII CO OPERATION Rs. 1,30,99,000

Mr Speaker.—The question is :

To reduce the allotment of Rs. 1,30,99,000 for Co-operation by Rs. 100

To criticise the Government for failure to collect the outstandings of shares of the Co-operative Central Banks in Andhra Pradesh.

The cut motion was negatived.

DEMAND NO. XXIV – INDUSTRIES Rs 96,73,700

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 96,73,700 for Industries by Rs. 100

For seeking to acquire fertile lands belonging to very poor ryots of Thummapala village, Anakapalli Taluk, Visakhapatnam for the use by the Anakapalli Co operative Agricultural and Industrial Society Ltd, Thummapala.

To reduce the allotment of Rs. 96,73.700 for Industries by Rs. 100

For failure to take steps to ensure sufficient priority for Andhra in Public Sector undertakings situated in our State.

To reduce the allotment of Rs. 96,73.700 for Industries by Rs. 100

Government failed to impress upon the Central Government to start more Public Sector Industries in the State and also failed to earn more jobs to the people of the State in these Industries.

The cut motions were negatived.

DEMAND NO. XXV COMMUNITY DEVELOPMENT PROJECT, NATIONAL EXTENSION SERVICE AND LOCAL DEVELOPMENT WORKS Rs. 3,15,96,500

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3 15,96,500 for Community Development Projects, National Extension Service and Local Devolopment Works by Rs. 100

For failure to undertake projected Water Supply Scheme at Tedepalligudem, West Godavary Dist.

To reduce the allotment of Rs. 3,15.96.500 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

గుంటూరు జిల్లా చిలకలూరిపేట మంచినీటి పథకం ప్రారంభించనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs 3,15,96,500 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

గుంటూరు జిల్లా నర్సరావుపేట తాలూకా గొట్టిపాడు, యద్దనపూడి, పోలూరు గ్రామములకు 1964 వ సంవత్సరములో మంచినీటి పథకము ప్రారంభించి యిప్పటివరకు పూర్తిజేయనందుకు ప్రభుత్వము వారిని విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 3,15,96,5 0 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100

గుంటూరు జిల్లా, నర్సరావుపేట తాలూకా పసుమర్రు గ్రామ మంచినీటి పథకము ప్రారంభించి పూర్తిజేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

The cut motions were negatived.

DEMAND No. XXX IRRIGATION Rs. 10,31,63,700

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 10,31,63,700 for Irrigation by Rs. 100

to criticise the Government for not completing the execution of Guntur Channel in Guntur District.

To reduce the allotment of Rs. 10,31,63,700 for Irrigation by Rs. 100

to criticise the Government for failure to send copious supply of water for Dalva crop in time in Krishna Western division in Guntur Dt.

To reduce the allotment of Rs. 10,31.63,700 for Irrigation by Rs. 100

కర్నూలు జిల్లాలోని కొత్తిమైనరు యిర్రిగేషను పనులను నిలుపుదల చేస్తూ జి. ఓ. ను జారీ చేసిన విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 10,31,63,700 for Irrigation by Rs. 100

కర్నూలు జిల్లాలోని మార్కాపూరు తాలూకాలోని మురారిపల్లె ప్రాజెక్టు బొమ్మలాపురం ప్రాజెక్టుల పనిని టెండర్లు పిలవక, కరువుప్రాంతాన్ని నిర్లక్ష్యము చేస్తూవున్నందుకు గాను—

To reduce the allotment of Rs. 10,31,63,700 for Irrigation by Rs. 100

గుంటూరు తాలూకాలో అప్పాపురంఛానల్ మరమ్మత్తులకు, మైంటెనెన్సుకు తగిన నిధులు కేటాయింపు చేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకు గాను—

To reduce the allotment of Rs. 10,31,63,700 for Irrigation by Rs. 100

గుంటూరు తాలూకాలో గుంటూరు ఛానల్ త్వరలో పూర్తి చేయుటకు తగినన్ని నిధులు సరఫరా చేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs. 10 31,63,700 for Irrigation by Rs. 100

గుంటూరు తాలూకాలోని మల్లాయపాలెం, అబ్బినేనిగుంటపాలెం, రాపిపాడు, పత్తిపాడు, గోరిజవోలు, గుంటపాలెం గ్రామాదులు నాగార్జునసాగరు కాలువల నీటి పారుదల ఆయకట్టులో చేర్చనందులకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs 10,31,63,700 for Irrigation by Rs. 10

గుంటూరుజిల్లా గుంటూరు తాలూకాలో జల్లివాగు డ్రెయిన్ త్రవ్వకం జరగనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs 10,31,63,700 for Irrigation by Rs. 100

నాగార్జునసాగరు ప్రాజెక్టు క్రింద వరకొండవ బ్లాకులో, నాగరాజుపల్లె, కొణితెన, రాజుపాలెం, కలరికపూడి, తాతపూడి, రాజుపేట, చౌపూడి గ్రామములను ఆయకట్టుక్రింద చేర్చనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

The cut motions ware negatived.

DEMAND NO. XXXI. ELECTRICITY Rs. 3,21,55,700

Mr. Speaker :—The question is .

To reduce the allotment of Rs. 3,21,55,700 for Electricity by Rs. 100

for imposing exorbitant conditions for enersiging new villages even in backward areas in our State.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,21,55,700 for Electricity by Rs. 100

For failure to reduce the minimum charges for electricity for agricultural services even in drought affected areas and where there is insufficient water in the wells.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,21,55,700 for Electricity by Rs. 100

వ్యవసాయ అవసరాలపై గూడా వాడే విద్యుచ్ఛక్తిపై విపరీతమైన మినిమమ్ రేట్లు పెంచినందుకు నిరసనగా.

The cut motion was declared negatived.

Sri N. Raghava Reddy pressed for division and the House then divided.

Ayes—45, Noes—157, Neutrals—Nil

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,21,55,700 for Electricity by Rs. 100

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయునప్పుడు శ్రామిక శ్రమ మాత్రమే కంట్రిబ్యూషన్‌గా యివ్వవలెనని చెప్పి వస్తుపుగుగూడా రైతులచే తెప్పించుటచే కాకుండా అంచనాలు స్తేనవ్వ ఇన్స్ దొరకని స్థితి వున్నా విచారించ లేని ప్రభుత్వ విధానానికి.

To reduce the allotment of Rs. 3,21,55,700 for Electricity by Rs. 100

Government failed to electrify the backward and undeveloped villages in Nellore Dt, by imposing the uniformal shramadan contribution of 17% which resulted slackness in the backward areas.

To reduce the allotment of Rs. 3,21,55,700 for Electricity by Rs. 100

గుంటూరు తాలూకాలోని పరగాని, తాళిపాడు, మల్లయపాలెం, వంగిపురం గ్రామాలకున్నూ, నర్సరావుపేట తాలూకాలోని ఎంగుంటపాలెం, బుక్కాపురం, అప్పాపురం, కనుపర్రు గ్రామాలకు విద్యుచ్ఛక్తి యింతవరకు సరఫరా చేయనందుకుగాను ప్రభుత్వాన్ని విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 3,21,55,700 for Electricity by Rs. 100

గుంటూరుజిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నాదెళ్ళ, నల్లచెరుకూరు, ఎడ్లపాడు గ్రామాదుల హరిజనవాడలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs 3.21,55,700 for Electricity by Rs. 100

గుంటూరు జిల్లా నర్సరావుపేట తాలూకా, కోనంకి గ్రామమువద్ద విద్యుచ్ఛక్తి సబ్‌స్టేషను యేర్పాటుచేయు ప్రతిపాదన ప్రభుత్వమువారివద్ద చాల రోజులనుండి యుండికూడ యిప్పటివరకు నిర్ణయించనందుకు ప్రభుత్వమువారిని విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs. 3,21,55,700 for Electricity by Rs. 100

గుంటూరు జిల్లా నర్సరావుపేట తాలూకాలో కొనిదెన, రాజుపాలెం, సమదల, ఉప్పుమాగులూరు, జాలాది, యేలూరు గ్రామములకు టెక్నికల్ సక్షన్ అయినప్పటికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను.

The cut motions were negatived.

DEMAND NO. XXXII-PUBLIC WORKS Rs. 10,83,98,700

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 10,83,98,700 for Public Works by Rs. 100

గుంటూరు జిల్లాలో పురుషోత్‌పట్నం నుండి కోటప్పకొండ రోడ్డును జిల్లా పరిషత్తునుండి ప్రభుత్వమువారు యింతవరకు తీసుకోనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs. 10,83,98,700 for Public Works by Rs. 100

గుంటూరు జిల్లా నరసరావుపేట తాలూకా పూనూరు—పసుమర్రు రోడ్డు యింతవరకు పూర్తి చేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs. 10,83,98,700 for Public Works by Rs. 100

గుంటూరుజిల్లా చిలకలూరిపేట సెంటర్ అయినప్పటికి రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వారి బస్సు డిపో యింతవరకు స్థాపించుటకు ప్రభుత్వం ప్రయత్నం చేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs. 10,83,98,700 for Public Works by Rs. 100

గుంటూరు జిల్లా గుంటూరు తాలూకాలో 6 ఓల్డ్ మద్రాసు రోడ్డునుండి వట్టిచెరుకూరు రోడ్డుకు యింతవరకు గ్రాంట్సు యివ్వనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

The cut motions were negatived.

DEMAND NO. XLI MUNICIPAL ADMINISTRATION Rs.56,78,200

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 56,78,200 for Municipal Administration by Rs. 100

In view of the Govt's inaction in not putting an end to the irregularities and Rank favouritism alleged in the allotment of houses by the Housing Board inspite of the dissent note given by all the Top officials on January, 11th 1969.

To reduce the allotment of Rs. 56,78,200 for Municipal Administration by Rs. 110

Inasmuch as the Government have not uniformally passed abolition of cycle tax in all municipalities of the State.

To reduce the allotment of Rs. 56,78,200 for Municipal Administration by Rs. 100

గుంటూరు తాలూకా ఉప్పలపాడు గ్రామస్థులు గుంటూరు పట్నం నీటి సరఫరా పథకంక్రింద నీటిసరఫరా కొరకు లోగడనే షుమారు ఒక లక్ష రూ. ల విరాళము యిచ్చినప్పటికి యింతవరకు నీరు సక్రమముగా సరఫరా చేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs. 56,78,200 for Municipal Administration by Rs. 100

To criticise the Government for not completing the Drainage scheme started for Tenali town about six years ago.

The cut motions were negatived.

Mr. Speaker : — I will now put the following motion to vote.

The question is :

That the respective sums not exceeding the amount shown in Col. 3 of the Notice paper dated 1-3-1969 be granted in advance in respect of the essential expenditure for a part of the financial year 1969-70 (six months) in resp ct of the Heads of Demands entered in the second column thereof.

| Demand Number | Service and purpose | Sums not exceeding Rs. |
|---|---|---|
| I. | Land Revenue | 1,65,25,000 |
| II. | Excise Department | 83,92,000 |
| III. | Taxes on Vehicles | 12,63,000 |
| IV | Sales Tax Administration | 68,11,000 |
| V | Other Taxes and Duties Administration | 3,21,200 |
| VI | Stamps Administration | 13,72,500 |
| VII | Registration Department | 24 86,800 |
| VIII | State Legislature | 23,01,200 |
| IX | Heads of State, Ministers and Head-quarters Staff | 2,04,85,100 |
| X | District Administration and Miscellaneous | 5,16,26,300 |
| XI | Administration of Justice | 97,34,400 |
| XII | Jails | 55,61,000 |
| XIII | Police | 5,69,20,800 |
| XIV | Commerce and Export Promotion Department, Weights and Measures, etc. | 57 17,600 |
| XV | Miscellaneous Departments | 89,43,300 |
| XVI | Mines and Archaeology. etc. | 17,50,000 |
| XVII | Education | 28,80,44,500 |
| XVIII | Medical | 7,61,62,700 |
| XIX | Public Health | 6,15,35,000 |
| XX | Agriculture | 4,06,04.000 |
| XXI | Fisheries | 40,90,500 |
| XXII | Animal Husbandry | 1,76,39,000 |
| XXIII | Co-operation | 1,50,99,000 |
| XXIV | Industries | 96,78,700 |
| XXV | Community Deve'opment Projects, National Extension Service and Local Development Works | 8,15,96,500 |
| XXVI | Labour and Employment | 72,33,000 |

| | | |
|---|---|---|
| XXVII | Other Miscellaneous Social and Developmental Organisations | 89,79,200 |
| XXVIII | Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes | 3,60,82,800 |
| XXIX | Interest on Capital outlay on Multipurpose River Schemes | 5,40,64,000 |
| XXX | Irrigation | 10,31,63,700 |
| XXXI | Electricity | 3,21,55,700 |
| XXXII | Public Works | 10,83,98,700 |
| XXXIII | Ports and Pilotage | 15,16,500 |
| HXXIV | Famine Relief | 3,21,00,000 |
| XXXV | Pensions | 2,79,74,200 |
| XXXVI | Territorial and Political Pension | 2,82,600 |
| XXXVII | Privy Purses and Allowances of Indian Rulers | 15,500 |
| XXXVIII | Stationery and Printing | 87,24,500 |
| XXXIX | Forest Department | 1,45,92,000 |
| XL | Miscellaneous | 8,68,17,800 |
| XLI | Municipal Administration | 56,78,200 |
| XLII | Other Miscellaneous Compensations and Assignments | 2,65,68,700 |
| XLIII | Compensation to Zamindars | 12,24,000 |
| XLIV | Capital Outlay on Improvement of Public Health | 17,87,500 |
| XLV | Capital Outlay on Schemes of Agricultural Improvement and Research | 16,26,000 |
| XLVI | Capital Outlay on Industrial and Economic Development | 3,08,52,500 |
| XLVII | Capital Outlay on Multipurpose River Schemes | 7,62,06,100 |
| XLVIII | Capital Outlay on Irrigation | 7,92,10,600 |
| XLIX | Capital outlay on Electricity Schemes | 4,42,53,000 |
| L | Capital Outlay on Public Works | 2,12,36,400 |
| LI | Other Works | 5,55,500 |
| LII | Capital Outlay on Forests | 3,20,000 |
| LIII | Commuted Value of Pensions | 16,90,000 |
| LIV | Capital Outlay on Schemes of Government Trading | 22,28,96,000 |
| LV | Loans and Advances by the State Government | 9,05,63,400 |
| | Total | 1,87,09,28,200 |

The motion was adopted.

## ANNOUNCEMENTS

### *re*: Business of the House

Mr. Speaker :— I am to announce to the House that the Assembly will also meet from 4 P. M. to 7 P. M. as decided in the Business Advisory Committee on 17th March, 1969 to discuss the following:

| | | |
|---|---|---|
| 4-00 P. M. to 6-00 P. M. | — | Discussion on the Drinking Water Scarcity in the State. |
| 6-00 P. M. to 7-00 P. M. | — | Discussion on the Agro-Industries Corporation. |

### *re*: Nominations to the House Committee

Mr. Speaker :— I am also to announce to the House that the following, candidates have been notinated to the House Committee for the financial year 1969-70 :

1. Sri J. V. Nararasing Rao, Minister for Communication
2. Sri G. V. Chandrasekhara Reddy.
3. Smt. M. Kasturi Devi
4. Sri Kona Prabhakar Rao.
5. Sri G. Latchanna.
6. Sri Bheemireddy Narasimha Reddy.
7. Sri Ch. Rajeshwara Rao

Under sub-rule (1) of Rule 202 of the Andhra Prades Legislative Assembly Rules, I hereby nominate Sri J. V. Narasing Rao, Minister for Communications to be the Chairman of the Committee.

Now the House stands adjourned till 8-30 a.m. on Monday, the 17th March, 1969.

The House then adjourned till Half-past Eight of the clock on Monday, the 17th March, 1969.